నేటి దినపత్రిక
# సూర్య
www.suryaa.com
ఉమ్మడి వరంగల్
హన్మకొండ, వరంగల్, జనగామ, మహబూబాబాద్, జయశంకర్ భూపాలపల్లి, ములుగు
సోమవారం । 21 । అక్టోబర్ । 2024 । పేజీలు : 20



## గణనాధుడికి లక్ష గరిక పూజ

గణనాధుడికి పంచామృతాలతో అభిషేకాలు... వైదిక పండితులుతో గణపతి హోమం నిర్వహించారు



2 లో

# సెల్యూట్... పోలీస్ !



- మీ త్యాగం.... అజరామరం
- నేడు పోలీసు అమర వీరుల సంస్మరణ దినం
- 31 వరకు వివిధ కార్యక్రమాలు
- పోలీస్ అమర వీరుల త్యాగాలను స్మరించుకుందాం
- వరంగల్ పోలీస్ కమిషనర్ అంబర్ కిషోర్ ఝా





సూర్య బ్యూరో ఉమ్మడి వరంగల్, అక్టోబర్ 20, పోలీసుల త్యాగం అజరామరం... వారు చేస్తున్న ప్రజా సేవ ఎనలేనిది. వారి ధైర్యసాహసాలు స్ఫూర్తిదాయకం. సమాజంలో పోలీసులు కీలకం. ప్రజల మాన, ప్రాణాలకు రక్షణగా, సమాజ హితులుగా పోలీసుల పాత్ర కీలకమైనది. ఎన్నో కష్టాలు అధిగమించి పోలీస్ కొలువు చేయడం ఓ యజ్ఞం . శాంతి భద్రతల పరి రక్షణ కోసం ప్రాణాలను పణంగా పెట్టాల్సి ఉంటుంది. సంఘ విద్రోహ శక్తుల నుంచి ప్రజలను రక్షించే క్రమంలో తమ

మిగతా 2లో..

---

రైతుల జీవితాలతో ఆడుకుంటున్న

## కాంగ్రెస్ ప్రభుత్వం

వర్షకాలం రైతు భరోసా ఇవ్వకుండా మోసం

మాజి ఎమ్మెల్యే నన్నపునేని నరేందర్

3 లో



## పిల్లల వ్యక్తిత్వ వికాస దిక్సూచి ఉపాధ్యాయులే

- భాషోపాధ్యాయులకు పదోన్నతులు కల్పించిన ఘనత కాంగ్రెస్ ప్రభుత్వానిదే
- రాష్ట్ర పంచాయతీరాజ్, గ్రామీణాభివృద్ధి, స్త్రీ, శిశు సంక్షేమ శాఖ మంత్రి డాక్టర్ సీతక్క
- పోలోజు శ్రీహరి రచించిన రాష్ట్ర భక్తి గీతాన్ని ఆవిష్కరించిన మంత్రి సీతక్క

2 లో






## ఎమ్మెల్యే సారు.....

## గ్రామాల పై ప్రత్యేక దృష్టి పెట్టండి

### పదవులు వరించక ముందే గ్రామాలలో పరేషాన్ చేస్తున్న కాంగ్రెస్ నేతలు

### స్పెషల్ ఆఫీసర్ల పాలనలో పెత్తనాలు చేస్తూఅత్యుత్సాహాన్ని ప్రదర్శిస్తున్న లీడర్లు

పరకాల రూరల్ అక్టోబర్ 20 మేజర్ న్యూస్: తెలంగాణ రాష్ట్రంలో కాంగ్రెస్ ప్రభుత్వం గద్దెనెక్కిన కొద్ది రోజుల్లోనే తెలంగాణ రాష్ట్రంలోని గ్రామాలలో గ్రామ ప్రథమ పౌరుల పదవీకాలం ముగిసింది .పదవీకాలం ముగిగానే స్పెషల్ ఆఫీసర్ల పాలన కొనసాగిస్తూ రాష్ట్ర ప్రభుత్వం జిల్లా అధికారులకు ఆదేశాలు జారీ చేయడం జరిగింది. వారి ఆదేశాల మేరకు గ్రామాలలో స్పెషల్ ఆఫీసర్లను నియమించి స్పెషల్ ఆఫీసర్స్ గ్రామపంచాయతీ అధికారుల నేతృత్యంలో గ్రామ పరిపాలన కొనసాగిస్తున్న తరుణంలో పరకాల నియోజకవర్గంలోని కొన్ని గ్రామాలలో కాంగ్రెస్ పార్టీ నాయకులు అత్యుత్సాహాన్ని ప్రదర్శిస్తూ పదవులు వరించక ముందే ప్రథమ పౌరుల బాధ్యతలు చేపడుతూ అత్యుత్సాహాన్ని ప్రదర్శిస్తూ ఇష్టారాజ్యంగా వ్యవహరిస్తున్నారని పలు గ్రామాల సొంతగూటి కాంగ్రెస్ నాయకులే వాపోతున్నారు. ఇదిలా ఉండగా గ్రామ స్పెషల్ ఆఫీసర్ల పై మరియు గ్రామ పంచాయతీ అధికారులపై పెత్తనాలు చేస్తూ చెయ్యని పనులకు సైతం బిల్లులు చెల్లించాలని ఇబ్బందులకు గురి చేస్తున్నట్లు సమాచారం. గ్రామంలో గ్రామ ప్రజల సమస్యలను పరిష్కరించకుండా వారికి నచ్చిన పనులు చేస్తూ వారికి ఆదాయం వచ్చేలా పనులు చేపడుతూ కాంగ్రెస్ పార్టీ నాయకులు గ్రామ ప్రజలను తీవ్ర ఇబ్బందులకు గురి చేస్తున్నారని ప్రజల సమస్యలు పరిష్కరించడంలో నాయకులు విఫలమయ్యారని స్థానిక సంస్థలు ఎన్నికలు కాకముందే గ్రామపంచాయతీలో కాంగ్రెస్ నేతల పెత్తనం ఏందీ అంటూ పలు గ్రామాల ప్రజలు ఆగ్రహం వ్యక్తం చేస్తున్నారు. 'ఎమ్మెల్యే సారు'.. గ్రామాలలో పెత్తనాలు చేస్తూ పరేషాన్ చేస్తున్న కాంగ్రెస్ నేతలపై ప్రత్యేక దృష్టి పెట్టండి అంటూ పలు గ్రామాల ప్రజలు వేడుకుంటున్నారు. గ్రామాలలో వీరు చేసే అత్యుత్సాహం వల్ల స్థానిక సంస్థల ఎన్నికలలో కాంగ్రెస్ పార్టీకి తీవ్ర చేదు అనుభవం ఎదురవుతుందని తెలియజేశారు.

### ఆర్టీసీ మెకానిక్ కుటుంబానికి

## ఆర్థిక సాయం అందజేత




పర్వతగిరి (అక్టోబర్ 20 )సూర్యా న్యూస్ : పర్వతగిరి మండలం వడ్లకొండకు చెందిన ఆర్టీసీ మెకానిక్ మల్యాల రవి ఇటీవల రోడ్డు ప్రమాదంలో గాయపడి చికిత్స పొందుతూ మృతి చెందారు .వారి కుటుంబానికి తోరూరు ఆర్టిసి డిపో వారు ఆదివారం వడ్లకొండలో మృతి దేహానికి నివాళులర్పించి కుటుంబ సభ్యులను ఓదార్చారు .అనంతరం కుటుంబ సభ్యులకు దాన సంస్కారాల కింద్ర 20,000 ఆర్థిక సహాయాన్ని డిపో ఎం ఎఫ్ విజయకుమార్ ఏ ఎమ్ ఎఫ్ సమద్ ఎల్.హెచ్ గోపాల్ రెడ్డి మెకానికులు రత్నాకర చారి భరత్ బిఆర్ కుమార్ శీను మంగీలాలతోపాటు శ్రామికులు తదితరులు అందించారు.

# సెల్యూట్.... పోలీస్



మొదటి పేజీ తరువాయి..

ప్రాణాలను సైతం లెక్కచేయని నిర్భయులు... ఎక్కడ బాంబు పెట్టినా.. తుపాకులు ఎక్కు పెట్టినా వెనకా ముందు చూడకుండా దూసుకుపోతారు. శత్రువులతో జరిగే పోరాటంలో తుది శ్వాస వరకు ఎదురొడ్డుతారు. జాతీయ చిహ్నంలో మూడు సింహాలు చట్టానికి, న్యాయానికి, ధర్మానికి ప్రతీకలైతే కనిపించని నాలుగో సింహమే పోలీస్... అని ఓ సినిమాలో హీరో చెప్పిన డైలాగ్ చాలా మందికి గుర్తుంటుంది. ప్రజలంతా నిద్రలో ఉంటే వారు మాత్రం మేల్కొని శాంతి భద్రతలు పరిరక్షిస్తారు. పండుగల సమయం లో అందరు ఇంట్లో అనందం గా గడిపితే పోలీసులు మాత్రం విధుల్లో ఉండి ప్రజలను కాపాడతారు. ఎండ, వాన, పగలు, రాత్రి లెక్క చేయకుండా నిత్యం విధుల్లో ఉంటారు. ఇలా విధులు నిర్వహిస్తు ఎందరో పోలీసులు అమరులయ్యారు. విధి నిర్వహణలో చనిపో యిన పోలీసులను స్మరించుకోవడానికి ఏటా అక్టోబర్ 21 న పోలీస్ అమరుల సంస్మరణ దినం నిర్వహిస్తున్నారు. అయితే ఎంతో మంది పోలీసులు విధి నిర్వహణలో అమరుల య్యారు. నక్సలైట్ల దాడుల్లో పలువురు మృతి చెందారు. వారి సేవలను స్మరించుకుం టూ ఆయా కుటుంబాల కు అండగా ఉంటామని పోలీస్ అధికారులు భరోసా కల్పిస్తున్నారు. ప్రతి ఏడు పోలీస్ శాఖ పోలీస్ అమర వీరుల సంస్మరణ దినోత్సవం నిర్వహి స్తుంది. ఇదే క్రమంలో సోమవారం నుంచి అమర పోలీసులను స్మరించుకునేం దుకు పోలీస్ శాఖ సర్వసన్నద్ధమైంది. ఇందుకు జిల్లా కేంద్రాలోని సా యుధ పోలీస్ ప్రాంగణం వేదికైంది. అమరుల కుటుంబ సభ్యులు... పోలీసులు పెద్ద సంఖ్యలో కార్యక్రమానికి హాజరవుతారు.

**అమరుల స్మరణలో..** కానిస్టేబుల్ స్థాయి నుంచి డిఎస్పీ వరకు మొత్తం 54 మంది , హోంగార్డులు ఐదుగురు మొత్తం ఉమ్మడి జిల్లాలో జరిగిన వివిధ ఎన్కౌంటర్లు, మందుపాతరలలో 59 మంది అసువులు బాశారు. ఇందులోవరంగల్ కమిషనరేట్ పరిధిలో సుమారు 28 మంది ఉన్నారని అధికారులు తెలిపారు. 1996 లో ప్రస్తుత ములుగు జిల్లా జాకారం వద్ద జరిగిన మందుపాతరలో ఏడు పోలీసు కుటుంబాల్లో చీకటి కమ్మింది .ఇంకా చెల్పాక, ఏటూరునాగారం, మంగపేట ఇతరత్రా ప్రాంతాల్లో జరిగిన దుర్ఘటనలో పోలీసులు ప్రాణాల్పరించారు.

**31 వరకు కార్యక్రమాలు ...** పోలీస్ అమరుల సంస్మరణ దినం సందర్భంగా ఈనెల 21 నుంచి 31 వరకు ఉమ్మడి జిల్లా వ్యాప్తంగాఆయా పోలీస్



స్టేషన్ పరిధిలో పలు కార్యక్రమాలు నిర్వహించనున్నారు. అనంతరం క్యాండిల్ ర్యాలీలు, ద్విచక్ర వాహనాలతో ర్యాలీలు తీయనున్నారు. విద్యార్థులకు వ్యాసరచన పోటీలు, ఫోటోగ్రఫీ, షార్ట్ ఫిలిం పోటీలు, ఉచిత రక్తదాన శిబిరం, జాతీయ ఐక్యతా దినోత్సవం నిర్వహించనున్నారు. పోలీస్ కళా బృందంతో పాటు పోలీస్ బ్యాండ్ ద్వారా రద్దీ ప్రాంతాల్లో కార్య క్రమాల నిర్వహణ, సినిమా థియేటర్స్ లో స్లైడ్స్ ద్వారా ప్రచారం చేయడానికి పోలీస్ శాఖ ఏర్పాట్లు చేస్తోంది. పోలీస్ అమర వీరుల త్యాగాలను స్మరించుకుందాం: సిపి అంబర్ కిషోర్ ఝా శాంతి భద్రతల పరి రక్షణ కోసం ప్రాణ త్యాగాలు చేసిన పోలీస్ అమర వీరుల త్యాగాలను స్మరించుకుందామని వరంగల్ పోలీస్ కమిషనర్ అంబర్ కిషోర్ ఝా ప్రజలకు పిలుపు ని చ్చారు. ఈనెల 21 అనగా నేటి నుండి అక్టోబర్ 31 వరకు పోలీస్ అమర వీరుల ను స్మరించుకుంటూ పోలీస్ ఫ్లాగ్ డే ను నిర్వహిస్తున్నట్లుగా సిపి ప్రకటించారు. పోలీస్ ఫ్లాగ్ డే ను పురస్కరించుకొని తొలి రోజైన నేడు సోమవారం పోలీస్ అమర వీరుల సంస్మరణ దినం నిర్వహించబడుతుందని చెప్పారు. ఈ సందర్భంగా పోలీస్ కమిషనరేట్ కార్యాలయ ములోని పోలీస్ అమర వీరుల స్థూపం వద్ద వివిధ సంఘటనల్లో నక్సలైట్ల చేతుల్లో అమరులైన పోలీస్ అమర వీరులకు శ్రద్ధాంజలి ఘటించడంతో పాటు శోక్ శ్రస్త్ పరేడ్ నిర్వహించబడు తుందని తెలిపారు. కార్యక్రమంలో కమిషనరేట్ పరిధిలోని ప్రభుత్వ అధికారులు , పోలీస్ అమర వీరుల కుటుంబ సభ్యులు హాజరై అమర వీరులకు నివాళులు అర్పించడం జరుగుతుందని తెలిపారు. అనంతరం పోలీస్ కమిషనరేట్ కార్యాలయము నుండి అశోక్ జంక్షన్ వరకు పోలీస్ కవాతు నిర్వహిస్తున్నట్లు సిపి వెల్లడించారు. కవాతు లో వివిధ విభాగాలకు చెందిన పోలీస్ అధికారులు , సిబ్బంది , అమర వీరుల కుటుంబ సభ్యులు పాల్గొంటారని వరంగల్ పోలీస్ కమిషనర్ అంబర్ కిషోర్ ఝా తెలిపారు.

# పిల్లల వ్యక్తిత్వ వికాస దిక్సూచి ఉపాధ్యాయులే

హన్మకొండ, అక్టోబర్ 20, మేజర్ న్యూస్ సూర్య:పిల్లల వ్యక్తిత్వ వికాస దిక్సూచి ఉపాధ్యాయులేనని రాష్ట్ర పంచాయతీరాజ్, గ్రామీణాభివృద్ధి శాఖ మంత్రి డాక్టర్ సీతక్క అన్నారు. ఆదివారంహన్మకొండలోని టిటిడి కళ్యాణ మంటపంలో రాష్ట్ర ప్రభుత్వం భాషోపాధ్యాయులకు పదోన్నతి కల్పించిన సందర్భంగా ప్రభుత్వానికి కృతజ్ఞత భాషాంజలి ఆత్మ గౌరవ సభ కు ముఖ్య అతిథిగా రాష్ట్ర పంచాయితీ రాజ్ గ్రామీణాభివృద్ధి, స్త్రీ శిశు సంక్షేమ శాఖ మంత్రి డాక్టర్ దనసరి అనసూయ (సీతక్క) హాజరైయ్యారు.ఈ సందర్భంగా సీతక్క మాట్లాడుతూ పిల్లలకు విద్యాబుద్ధులు నేర్పించి వారిని సన్మార్గంలో నడిపించే మార్గదర్శి ఉపాధ్యాయులే అన్నారు. తల్లిదండ్రుల తర్వాత అంతటి బాధ్యత చూపే ఆదర్శమూర్తి ఉపాధ్యాయుడు అని తల్లీ తండ్రులు కనిపెంచితే గురువులు పిల్లలకు విద్యాబుద్ధులు నేర్పించి వారిని సన్మార్గం నడిపించే భాధ్యత గురువులు తీసుకుంటారని అన్నారు . తెలంగాణ లో కాంగ్రెస్ ప్రభుత్వం ఏర్పాటు జరిగిన వెంటనే ప్రజా భవన్ కంచెలు తొలిగించామని తెలియజేశారు.పేపర్ లీకులు కాకుండా పకడ్బందీగా పరీక్షలు నిర్వహించడం కోసం తెలంగాణ పబ్లిక్ సర్వీస్ కమిషన్ను ప్రక్షాళన చేశామన్నారు. పదేళ్లుగా వాయిదాలు పడుతున్న అన్ని ఉద్యోగాలను భర్తీ చేశామన్నారు. 15 వేల మంది పోలీస్ సిబ్బందిని కొత్తగా నియమించామని అదేవిధంగా 1,637 ఇంజినీరింగ్ పోస్టులు, 65 రోజుల్లోనే 11,067 ఉపాధ్యాయ ఉద్యోగాలు భర్తీ చేశామని నియామక పత్రాలు కూడా అందించామన్నారు. గత 10 ఏండ్ల బిఆర్ఎస్ పాలనలో ఒక్క డీఎస్సీ నోటిఫికేషన్ కూడా ఇవ్వలేదని పైగా నిర్వహించిన పరీక్షల్లో పేపర్ లీకేజిలు చేసి విద్యార్థులతో ఆటలు అడుకున్నారని బీఆర్ఎస్ పై మండిపడ్డారు . బీఆర్ఎస్ ప్రభుత్వం యువత పట్ల కపట ప్రేమ ఒలకపోయడం నీచంమైన బుద్ధి అని నిరుద్యోగుల భావోద్వేగాలను రెచ్చగొట్టి రాజకీయంగా



లబ్ధి పొందాలని చూస్తున్నారని అన్నారు. బీఆర్ఎస్ నాయకుల మాయమాటలు నమ్మొద్దని తెలియజేశారు. పదోన్నతులు పొందిన ఉపాధ్యాయులకు శుభా కాంక్షలు తెలుపుతూ విద్యావేత్తలు ఈ రాష్ట్ర అభివృద్ధిలో భాగస్వాములు కావాలని ప్రజా పాలన అందిస్తున్న ఈ ప్రభుత్వానికి అండగా ఉండాలని సీతక్క కోరారు. అనంతరం పోలోజు శ్రీహరి రచించిన రాష్ట్ర భక్తి గీతాన్ని ఆవిష్కరించారు. ఈ కార్యక్రమంలో పశ్చిమ ఎంఎల్ఏ నాయిని రాజేందర్ రెడ్డి, ఉపాధ్యాయ సంఘ నాయకులు, ఉపాధ్యాయులు,పోలోజు శ్రీహరి కుటుంబీకులు తదితరులు పాల్గొన్నారు.

# రైతుల జీవితాలతో ఆడుకుంటున్న కాంగ్రెస్ ప్రభుత్వం

## వర్షకాలం రైతు భరోసా ఇవ్వకుండా మోసం

## మాజీ ఎమ్మెల్యే నన్నపునేని నరేందర్

వరంగల్ ప్రతినిధి అక్టోబర్20 మేజర్ న్యూస్(సూర్య): తెలంగాణ రైతుల కు ఖరీఫ్ పంటకు సంబంధించిన రైతు భరోసా పైసలు ఇవ్వకుండా కాంగ్రెస్ ప్రభుత్వం ఎఘకొట్టిందని వరంగల్ తూర్పు నియోజకవర్గ మాజీ ఎమ్మెల్యే నన్నపునేని నరేందర్ అన్నారు. అధివారం ఖిలా వరంగల్ మండలం అమరవీరుల స్థూపం వద్ద మాజీ ఎమ్మెల్యే నరేందర్ రైతు లతో కలిసి నిరసన కార్యక్రమం చేపట్టారు.ఈ సందర్భంగా మాట్లాడుతూ రైతు భరోసా పై కాంగ్రెస్ ప్రభుత్వం చేసిన మోసనికి బిఆర్ ఎస్ పార్టీ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్ పిలుపు మేరకు తూర్పు నియోజకవర్గం లో రైతుల పక్షాన నిరసన చేపట్టామన్నారు. రైతులకు ఇవ్వాలిసిన వర్షాకాల రైతు భరోసా15000 ఇవ్వకుండ ఎగగొట్టిన కాంగ్రెస్ ప్రభుత్వ తీరు సిగ్గుచేటు అన్నారు.అలాగే కాంగ్రెస్ ప్రభుత్వం రైతులకు ఇస్తామన్న రైతు రుణమాఫీ ఇవ్వకుండా





తప్పుదోవ పట్టిస్తుందని అన్నారు. రైతు పండించిన పంటలకు మద్దతు ధర,రైతు బీమా అదే విధంగా రైతులకు ఎరువులు సకాలంలో ఇవ్వకుండా రైతులను ఇబ్బందులకు గురి చేస్తుంది అన్నారు.కేసీఆర్ ప్రభుత్వంలో ఖరీఫ్ రబీ పంటకాలం మొదలైన వెంటనే రైతుల ఖాతా లో రైతు భరోసా డబ్బులు జమ చేసే వారు అన్నారు.రైతుల ఓట్లతో గెలిచి రైతులను మోసం చేసే పని లో పడ్డారు తప్ప వారి ఆదుకునే పని మాత్రం మరిచారని నరేందర్ అన్నారు.వరంగల్ తూర్పు నియోజకవర్గం లో దాదాపు సుమారు1500 మంది రైతులు గోస పడుతున్న పట్టించుకోకుండా ఈ నియోజకవర్గ ఎమ్మెల్యే జిల్లా మంత్రి కొండ సురేఖ కు రైతుల గోస కనిపించడం లేదు కాని ఫిలిమ్ ఇండస్ట్రీ వారి గురించి మాట్లాడ్తుతుంది అన్నారు. ఇప్పటికైనా ఈ నియోజకవర్గం కు చెందిన ఖిలా వరంగల్, రంగశాయి పెట, ఉర్సు, దేశాయిపేట రైతుల గురించి కొండ సురేఖ ఆలోచించాలన్నారు.అంతే కాకుండ ఈ ప్రభుత్వం రైతుల బాధలు ఇప్పటికైనా పట్టించుకోకపోతే రానున్న రోజుల్లో తగిన బుద్ధి చెప్పుతామని అని నరేందర్ పేర్కొన్నారు.ఈ కార్యక్రమం లో కార్పొరేటర్ దిడ్డి కుమారస్వామి, మాజీ మార్కెట్ చైర్మన్ టి. రమేష్ బాబు, బిఆర్ఎస్ పార్టీ రాష్ట్ర నాయకురాలు హరిరమాదేవి, మాజీ కార్పొరేటర్ కుందారపు రాజేందర్,రైతులు,ముఖ్య నాయకులు,డివిజన్ అధ్యక్షులు, కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

## రైతు భరోసా వెంటనే చెల్లించాలని బిఆర్ఎస్ ధర్నా



జఫర్ గడ్, అక్టోబర్ 20 మేజర్ న్యూస్ సూర్య: వ్యవసాయ శాఖ మంత్రి తుమ్మల నాగేశ్వరరావు వచ్చే ఎండాకాలం పంటల నుండి రైతు భరోసా అందిస్తామని ప్రకటించడంతో బిఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్ ఆదేశాలతో వర్షాకాలం పంటకు వెంటనే రైతు భరోసా చెల్లించకుండా కాంగ్రెస్ ప్రభుత్వం ఎగ్గొట్టే ప్రయత్నాన్ని నిరసిస్తూ మండల కేంద్రంలో భారీ ధర్నా మండల పార్టీ అధ్యక్షుడు పల్లెపాటి జయపాల్ రెడ్డి, మండల ఇన్చార్జ్ మహేందర్ రెడ్డి ఆధ్వర్యంలో చేపట్టారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ కాంగ్రెస్ ప్రభుత్వం రైతు భరోసా ఎగవేత పై రైతులకు ఇవ్వాల్సిన వర్షాకాల రైతు భరోసా ఎగగొట్టిన కాంగ్రెస్ ప్రభుత్వం, రైతు భరోసా రెండు లక్షల రుణమాఫీ చేయకపోవడం వలన రైతు భరోసా ఇస్తామని మోసం చేసిన కాంగ్రెస్ పార్టీ తీరు ను ప్రజలలో ఎండగట్టి పెద్ద ఎత్తున నిజమా నిరసన కార్యక్రమాలు చేపడతామని అన్నారు. వెంటనే రైతు భరోసా, రుణమాఫీ డబ్బులు విడుదల చేయాలని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో స్టేషన్ఘన్పూర్ నియోజకవర్గం బీసీ సెల్ కోఆర్డినేటర్ కుత్వాల కుమారస్వామి, మాజీ కోఆప్షన్ నెంబర్ ఎండి నజీర్, మాజీ ఏఎంసి డైరెక్టర్ పెంతల రాజకుమార్ అన్ని గ్రామాల శాఖ అధ్యక్షులు సింగారపు శ్రీధర్, యాదగిరి ధనుంజయ్ నరేష్ గౌడ్ కర్ణాకర్ నాగేష్ రియాజ్ అనిల్ నరేష్ మరియు సీనియర్ నాయకులు మండల నాయకులు అన్ని గ్రామాల నాయకులు, సోషల్ మీడియా కాట కృష్ణ పాల్గొన్నారు

## ప్రతీ కార్యకర్తకు ఆర్థిక భరోసా కల్పిస్తున్న పార్టీ బిఆర్ఎస్

### మాజీ పరకాల శాసనసభ్యుడు చల్లా ధర్మారెడ్డి

### ప్రతీ కార్యకర్త కుటుంబానికి అండగా ఉంటా

### అకాల మరణం చెందిన కార్యకర్త కుటుంబానికి

### రూ.2 లక్షల భీమా చెక్కు అందుచేత

దామెర సూర్య (మేజర్ న్యూస్): ప్రతీ కార్యకర్త కుటుంబానికి ఆర్థిక భరోసా కల్పిస్తున్న ఏకైక పార్టీ బిఆర్ఎస్ అని, పార్టీ కార్యకర్తల కోసం ఎల్లప్పుడూ అండగా ఉంటామని పరకాల మాజీ ఎమ్మెల్యే చల్లా ధర్మారెడ్డి అన్నారు.దామెర మండలం దుర్గంపేట గ్రామానికి చెందిన బిఆర్ఎస్ నాయకులు చిల్ల తిరుపతి గత జూన్ నెలలో ప్రమాదవశాత్తు అకాల మరణం చెందడం జరిగింది.వారి కుటుంబానికి బిఆర్ఎస్ పార్టీ సభ్యత్వం ద్వారా మంజూరు చేయించిన రెండు లక్షల రూపాయల ప్రమాద భీమా చెక్కును ఆదివారం ఉదయం పరకాల మాజీ శాసనసభ్యులు చల్లా ధర్మారెడ్డి హనుమకొండలోని తన నివాసంలో తిరుపతి కుటుంబసభ్యులకు అందచేశారు.ఈ సందర్భంగా చల్లా ధర్మారెడ్డి మాట్లాడుతూ పార్టీ కోసం అహర్నిశలు కృషిచేస్తున్న కార్యకర్తలు అకాల మరణం చెందితే ఆ కార్యకర్త కుటుంబానికి ఆర్థిక భరోసా కల్పించేందుకే మాజీ ముఖ్యమంత్రి



కేసీఆర్ ప్రతి కార్యకర్తకు ప్రమాదభీమా చేయించ డం జరిగిందని అన్నారు.పార్టీ కోసం పనిచేస్తున్న కార్యకర్తలకు బిఆర్ఎస్ పార్టీ ఎల్లప్పుడూ అండగా ఉంటుందని పేర్కొన్నారు.ఈ కార్యక్రమంలో మండల బిఆర్ఎస్ నాయకులు, మీ అందరూ కూడా మాజీ సర్పంచ్ లు, మాజీ ఎంపీటీసీ లు, కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

## రైతులను విస్మరిస్తున్న కాంగ్రెస్ ప్రభుత్వం

### రైతు భరోసా అమలు చేయాలని బిఆర్ఎస్ ధర్నా

చిట్యాల, అక్టోబర్ 20 మేజర్ న్యూస్: అధికారంలోకి వచ్చిన కాంగ్రెస్ ప్రభుత్వం రైతు సమస్యలను విస్మరిస్తూ తీరని అన్యాయం చేస్తుందని మాజీ జెడ్పిటిసి సభ్యులు గొర్రె సాగర్, అన్నారు. ఆదివారం మండల కేంద్రంలో రైతు భరోసా పోయినట్లేనని వ్యవసాయ శాఖ మంత్రి చేసిన వ్యాఖ్యలను నిరసనగా బిఆర్ఎస్ మండల పార్టీ అధ్యక్షులు అల్లం రవీందర్ ఆధ్వర్యంలో ధర్నా కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా గొర్రె సాగర్ అల్లం రవీందర్ లు మాట్లాడుతూ వానా కాలం పంట సీజన్కు రైతు బంధును పూర్తిగా కాంగ్రెస్ ప్రభుత్వం ఎగ్గొట్టేసిందని లక్షలాది మంది రైతుల నోట్లో మట్టి కొట్టి రేపు, మాపు అంటూ నెట్టుకొస్తున్నప్పుడే ఈ ప్రభుత్వం మీద అనుమానం కలిగిందని అన్నారు. వ్యవసాయ శాఖ మంత్రి తుమ్మల నాగేశ్వర్ రావు రైతు భరోసా లేనట్లే అని చేతులేస్తున్నట్లు ప్రకటించడం, ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి అసమర్ధ పాలనకు నిదర్శనం అన్నారు .వెంటనే రైతుల ఖాతాలో రైతు భరోసా ఎకరానికి పదిహేను వేల రూపాయలు ఇచ్చే వరకు బిఆర్ఎస్ పార్టీ తరపున పోరాటం చేస్తామని తెలిపారు. ఈ కార్యక్రమంలో పిఎసిఎస్ చైర్మెన్ కుంభం క్రాంతి



కుమార్ రెడ్డి, నాయకులు తౌటం నవీన్, కాత్రేవుల కుమార్, ఎరుకొండ రాజేందర్ గౌడ్, మడికొండ రవీందర్ రావు, ఈర్ల మల్లక్క, ఏరుకొండ రఘు, కర్రె అశోక్ రెడ్డి, పిట్ట సురేష్, నిమ్మగడ్డ రాంబాబు, పుట్టపాక మహేందర్, పులి వెంకటేష్, నారాయణ రావు, జంబుల తిరుపతి, దొడ్డే శంకర్, చాడ ఆనంద్ రెడ్డి, కోడారి రవి, పాండ్రాల వీరాస్వామి, బుర్ర శ్రీధర్, పెరుమాండ్ల రవీందర్, చిలుముల రమణా చారి, చింతల రమేష్, ధామెర రాజు, బుర్ర రఘు, కోడెల రాయమల్లు, ఆనందం, వేణువంక శ్రీదేవి తదితరులు పాల్గొన్నారు.

# రైతులను గోసపెట్టే కాంగ్రెస్ ప్రభుత్వాన్ని తరిమికొట్టే పరిస్థితి తెచ్చుకోవద్దు

### మాజీ ఎమ్మెల్యే శంకర్ నాయక్

### రైతులపక్షాన ధర్నాచేసిన బిఆర్ఎస్ నాయకులు

### ఎన్నికలలో ఇచ్చిన ఆరు వాగ్దానాలను అమలు చేసే వరకు ఊరుకునేది లేదు

నెల్లికుదురు అక్టోబర్ 20మేజర్ న్యూస్(సూర్య): రైతులకుఅందించే రైతు భరోసా ఇప్పటివరకు అందించ కుండా రైతులను ఇబ్బందికి గురి చేస్తున్న కాంగ్రెస్ ప్రభుత్వంవెంటనేరైతు భరోసా ఇవ్వాలని మాజీ ఎమ్మెల్యే బానోత్ శంకర్ నాయక్ ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు.టిఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్ ఆదేశాల మేరకుఆదివారం మండల కేంద్రంలోనిఅంబేద్కర్ సెంటర్లో మండలశాఖ ఆధ్వర్యంలో రైతులకు అండగా నిరసన వ్యక్తం చేస్తూ,కాంగ్రెస్ ప్రభుత్వాన్ని ప్రశ్నిస్తూ మాజీ ఎమ్మెల్యే శంకర్ నాయక్ బిఆర్ఎస్ మండల





నాయకులు అంబేద్కర్ సెంటర్లో రోడ్డుపై బైఠాయించి ధర్నా నిర్వహించారు. అనంతరం శంకర్ నాయక్ మాట్లాడుతూముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి ఎన్నికల సమయంలోమోసపూరిత వాగ్దానాలు చేసిపదవి గెలుచుకున్నాడని వర్షాకాలం మొదలయ్యే సమయంలోఇచ్చేరైతు భరోసా ఇప్పటివరకు ఇవ్వకుండా రైతులను కోసపుచ్చుకుంటున్నారని అన్నారు.కాంగ్రెస్ చేసిన ఆరు గ్యారెంటీలను వెంటనే అమలు పరచాలని డిమాండ్ చేశారు.మా ప్రభుత్వంలో ప్రజలు 10 సంవత్సరాల పాటు ఏ ఇబ్బంది పడకుండాఅన్ని రకాల పెన్షన్లు రైతుబంధు కళ్యాణ లక్ష్మి అన్ని పథకాలు అమలుపరిచామని అన్నారు.కాంగ్రెస్ ప్రభుత్వానికి చిత్తశుద్ధి ఉంటే రైతులను గోసపుచ్చుకోకుండా6 గ్యారంటీలతో పాటు రైతు భరోసా వెంటనే అమలు చేయాలని అన్నారు.ఈ కార్యక్రమంలోమండల పార్టీ అధ్యక్షులు పరిపాటి వెంకటరెడ్డి,మాజీ ఎంపీపీ ఎర్రబెల్లి మాధవి,మాజీ జెడ్పిటిసి మేకపోతుల శ్రీనివాస్ రెడ్డి,మాజీ ఎంపీటీసీల పురం మండల అధ్యక్షుడు బత్తిని అనిల్ గౌడ్,మాజీ సర్పంచ్ల ఫోరం మండల అధ్యక్షుడు భీముడు నాయక్,పిఎసిఎస్ చైర్మన్ గుండా వెంకన్న,మాజీ రైతు మండల కోఆర్డినేటర్ కాసంవెంకటేశ్వర్ రెడ్డి,సినియర్ నాయకులు పులిరామచంద్రు ,ఎర్రబెల్లినవీన్ రావ్,బొజ్యనాయక్,పులివెంకన్న,చిర్ర శ్రీనివాస్,హెచ్ అశ్విన్, రాపాక వీరభద్రం,కొమ్ము అనిల్,వివిధ గ్రామాలమాజీసర్పంచులు గ్రామ శాఖ అధ్యక్షులుతదితరులు ఉన్నారు.

## చిన్నారిని ఆశీర్వదించిన కాంగ్రెస్ నాయకులు



గీసుగొండ అక్టోబర్ 20 మేజర్ న్యూస్ (సూర్య)మచ్చాపురం గ్రామంలో ఏరుకొండ అరుణ్ మౌనిక కుమారుని మొదటి పుట్టిన రోజు సందర్భంగా కాంగ్రెస్ నాయకులు అల్లం బాలకిషోర్ రెడ్డి పంపిన కానుకను కాంగ్రెస్ నాయకులు అల్లం మర్రెడ్డి, వీరగోని రాజకుమార్ చిన్నారి కుటుంబానికి అందచేసి, ఆశీర్వదించారు.ఈ కార్యక్రమంలో మాదాసి రాంబాబు,మంద రమేష్ , తోట కమలాకర్, రవికుమార్, మర్రి రాజలింగం, వీరభద్రం, తదితరులు పాల్గొన్నారు.

## ఇల్లందులో విలేఖరిపై దాడి అమానుషం

### టీయూడబ్ల్యూజె జిల్లా కోశాధికారి కుమార్ యాదవ్



మల్హార్, అక్టోబర్ 20 మేజర్ న్యూస్ సూర్య: భద్రాద్రి కొత్తగూడెం జిల్లా ఇల్లందులో గురువారం రాత్రి విలేఖరి నిట్టా సుదర్శన్ పై దుండగులు మారణా యుధాలతో దాడి చేయడం అమానుషమని,అట్టి దాడిని తీవ్రంగా ఖండిస్తున్నట్లుగా టియుడబ్ల్యూజె (ఐజేయు) జయశంకర్ భూపాలపల్లి జిల్లా కోశాధికారి చింతల కుమార్ యాదవ్ ఆదివారం ఒక ప్రకటనలో పేర్కొన్నారు.ఈ సందర్భంగా ఆయన మాట్లాడారు సుదర్శన్ పై దాడిని నిరసిస్తూ, దాడి చేసిన వారిని కఠినంగా శిక్షించాలని, ఇటువంటి సంఘటనలు పునరావృతం కాకుండా చర్యలు తీసుకోవాలని ప్రభుత్వాన్ని, ఉన్నతాధికారులకు విజ్ఞప్తి చేశారు.జర్నలిస్టుల రక్షణ కోసం కేంద్ర,రాష్ట్ర ప్రభుత్వాలు ఇటీవల తీసుకోచ్చిన పలు చట్టాలను ఇలాంటి ఘటనలు చోటుచేసుకున్నప్పుడు అమలు చేయాలని కోరారు.

# బీజేపీ సభ్యత్వ నమోదుకు విశేష స్పందన



### హైడ్రా విషయంలో కాంగ్రెస్ విఫలం

### హిందూ ధర్మంపై దాడులు చేస్తే సహించం

### కేంద్రమంత్రి బండి సంజయ్ ను అరెస్టు చేయడం అప్రజాస్వామికం

### మాటల గారడితో నెట్టుకొస్తున్న కాంగ్రెస్ ప్రభుత్వం

### బీజేపీ రాష్ట్ర కార్యవర్గ సభ్యులు - డాక్టర్ పెసరు విజయచందర్ రెడ్డి

గీసుగొండ అక్టోబరు20 మేజర్ న్యూస్ (సూర్య): బీజేపీ సభ్యత్వ నమోదులో ప్రజల నుండి విశేష స్పందన లభిస్తుందని రాష్ట్ర కార్యవర్గ సభ్యులు పెసరు విజయ చందర్ రెడ్డి అన్నారు.మోదీ పాలనలోనే దేశం అన్ని రంగాల్లో అభివృద్ధి సాధిస్తుందని,రానున్న స్థానిక ఎన్నికల్లో బీజేపీ సత్తా చాటుతుందని ఆయన అన్నారు. ఆదివారం నిర్వహించిన పార్టీ సభ్యత్వ నమోదు కార్యక్రమంలో ఆయన ఇంటింటికీ తిరిగి పలువురికి సభ్యత్వాలను అందజేశారు.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ సభ్యత్వాల నమోదుకు ప్రజల నుంచి విశేష స్పందన వస్తుందని, సభ్యత్వ నమోదులో నిర్దేశించుకున్న లక్ష్యానికి చేరువలో ఉన్నామన్నారు. కాంగ్రెస్ ప్రభుత్వం తీసుకొచ్చిన జీవో నెంబర్ 29 తో చాలామంది బీసీ,ఎస్సీ,ఎస్టీ అభ్యర్థులు నష్టపోతారని దానిని సవరించి వెంటనే న్యాయం చేయాలని డిమాండ్ చేశారు.గ్రూప్ వన్ రాసే అభ్యర్థుల పై లాఠీచార్జ్ చేసి అరెస్ట్ చేయడం దారుణమని,వారికి సంఘీభావం తెలిపడానికి వచ్చిన కేంద్రమంత్రి బండి సంజయ్ ను అరెస్ట్ చేయడం అప్రజస్వామికమని అన్నారు.కాంగ్రెస్ పార్టీ ఎన్నికల హామీలను అమలుచేయడం లేదని,రైతు భరోసా ఇప్పటివరకు ఇవ్వలేదని అన్నారు.హైడ్రా విషయంలో కాంగ్రెస్ పార్టీ



పూర్తిగా విఫలమైందని,హైడ్రాతో పేదలకు నష్టం వాటిల్లిందని ఆయన తెలిపారు.మూసీ నది ప్రక్షాళన,సుందరీకరణకు బీజేపీ వ్యతిరేకం కాదని, పేదల ఇండ్లు కూల్చేముందు వారికి న్యాయం చేశాకే ప్రక్షాళన చేయాలని అన్నారు.కాంగ్రెస్ పార్టీ అధికారంలోకి వచ్చాక హిందూ దేవాలయల పై దాడులు ఎక్కువయ్యాయని,ముత్యాలమ్మ విగ్రహాన్ని ధ్వంసం చేయడం బాధాకరమని ఆయన పేర్కొన్నారు .హిందూ ధర్మంపై దాడులు చేస్తే సహించబోమని హెచ్చరించారు.ఇప్పటికిప్పుడు హైదరాబాదులో కార్పొరేషన్ ఎన్నికలు నిర్వహిస్తే కాంగ్రెస్ కు ఒక్క సీటు కూడా రాదని ఆయన అన్నారు.గీసుగొండలో కొందరు నాయకులు అవకాశవాద రాజకీయాలు చేస్తున్నారని,వారు అభివృద్ధిపై దృష్టి పెట్టడం లేదని ఆరోపించారు. కార్యక్రమంలో మండల అధ్యక్షులు నిమ్మగడ్డ జాన్ విక్రమ్, నియోజక వర్గ కన్వీనర్ ముల్క ప్రసాద్, మొలుగూరి శ్రీనివాస్ ఛౌకీధార్,కత్తి వేంకన్న,రజిత, ప్రదీప్,శ్రీకాంత్, అనిల్, పాకనాటి శ్రీకాంత్,సత్యం తదితరులు పాల్గొన్నారు.

# ఆరు గ్యారెంటీలు అమలు చేస్తాం



పర్వతగిరి (అక్టోబర్ 20 )సూర్య న్యూస్: పర్వతగిరి మండల కేంద్రంలో కాంగ్రెస్ పార్టీ కార్యాలయంలో ఏర్పాటు చేసిన సమావేశంలో మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు జాటోతు శ్రీనివాస్ నాయక్ మాట్లాడుతూ మా ప్రజా ప్రభుత్వంలో ఆరు గ్యారెంటీ అమలు చేస్తాం అర్హులైన వారికి సంక్షేమ పథకాలు అందిస్తామని శ్రీనివాస్ నాయక్ అన్నారు. టిఆర్ఎస్ సన్నాసులు మా ప్రభుత్వపై బురదజల్లే కార్యక్రమం మొదలుపెట్టారు నేను సవాల్ చేస్తా ఉన్న పది సంవత్సరాల మీ కాలంలో ఏ ఒక్క రైతుకు లక్ష రూపాయలు రుణమాఫీ గాని, రైతుకు ఏమన్నా చేశారా అని శ్రీనివాస్ నాయక్ అన్నారు. ఈ భారత దేశంలో ప్రజా ప్రభుత్వంలో రైతులను ఆదుకున్న ప్రభుత్వం ఉన్నదంటే అది కాంగ్రెస్ పార్టీ మాత్రమేనని శ్రీనివాస్ నాయక్ అన్నారు. ఈ టీఆర్ఎస్,బిఆర్ఎస్ నాయకులకు పని పాట లేక మళ్ళీ అమాయక ప్రజలను ఏదో మోసం చేయడానికి ధర్నాలు చేపడుతున్నారు గత పది సంవత్సరాలు పేద రైతుల గాని, పేద దళిత,హరిజన, గిరిజన, ఎస్సీ,ఎస్టీ,బీసీ, మైనార్టీ, వర్గాలకు మీరు మీ ప్రభుత్వం లో సంక్షేమ పథకాలు ఏమైనా అందాయా అని అన్నారు. ప్రజా ప్రభుత్వంలో ప్రజలకు అవసరాలు తీర్చడానికి మా కాంగ్రెస్ పార్టీ ప్రభుత్వం ఇచ్చిన ఆరు గ్యారెంటీలకు కట్టుబడి ఉందని శ్రీనివాస్ నాయక్ అన్నారు. మా నాయకుడు కేఆర్ నాగరాజు గారు అహర్నిశలు పేద వర్గాల కోసం పేద విద్యార్థుల కోసం అనేక రకాలుగా సంక్షేమ పథకాలు అందిస్తున్నారని శ్రీనివాస్ నాయక్ అన్నారు.మా ప్రభుత్వంలో ఆరు గ్యారెంటీ పథకాలు మేనిఫెస్టో లో పెట్టినమో ప్రజలు ఆరు గ్యారెంటీ ఇచ్చి తీరుతాం.రాబోయే రోజుల్లో కూడా మా రైతన్నలకు రెండు లక్షల లోపు రుణమాఫీ కూడా చేస్తాం,సన్న ఒడ్లకు మద్దతుగా 500 రూపాయలు బోనస్ గా మా ముఖ్యమంత్రివర్యులు పెద్దలు రేవంత్ రెడ్డి గారు ప్రకటించారు.ఇచ్చిన మాట తప్పకుండా పేదలకు ఇచ్చిన హామీలను నెరవేర్చే ఏకైక పార్టీ కాంగ్రెస్ పార్టీ అని శ్రీనివాస్ నాయక్ అన్నారు. ఈ కార్యక్రమంలో సీనియర్ నాయకులు సునీల్ రావు,సొసైటీ డైరెక్టర్ గంగాధర్ రావు, ఎస్టీ సెల్ అధ్యక్షులు భాస్కర్ నాయక్,టౌన్ అధ్యక్షులు కుసం రామచందర్, మూడెత్తుల తండ గ్రామ పార్టీ అధ్యక్షుడు యాకూబ్ నాయక్,మైనార్టీ సెల్ నాయకులు,పర్వతగిరి బూత్ కన్వీనర్ పోకల శంకర్, జంగ సాంబయ్య, దారం పూర్ణచందర్, ఎస్సీ సెల్ నాయకులు బోట్ల వీరస్వామి,వెంకటేశ్వర్లు, కుమారస్వామి, కాంగ్రెస్ పార్టీ అనుబంధ సంఘాల అధ్యక్షులు, కార్యకర్తలు పాల్గొన్నారు.




# సీనియర్ జర్నలిస్ట్ నాయకపు సుభాష్ సంతాప సభ

హసన్పర్తి, అక్టోబర్ 20, మేజర్ న్యూస్ (సూర్య): సీనియర్ జర్నలిస్ట్, ఆంధ్రజ్యోతి క్రైమ్ రిపోర్టర్ నాయకపు సుభాష్ గారు గుండె పోటుతో అకాల మరణం చెందడం అత్యంత బాధాకరమని మాజీ ఉప ముఖ్యమంత్రి, స్టేషన్ ఘనపూర్ ఎమ్మెల్యే కడియం శ్రీహరి గారు అన్నారు. బీమారంలో ఇటీవల అనారోగ్యంతో మృతి చెందిన సీనియర్ పాత్రికేయులు నాయకపు సుభాష్ గారి సంతాప సభలో స్టేషన్ ఘనపూర్ శాసనసభ్యులు కడియం శ్రీహరి పాల్గొన్నారు. ఆయన చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళులర్పించి వారి కుటుంబ సభ్యులను పరామర్శించి, సానుభూతి తెలిపారు. అనంతరం ఎమ్మెల్యే కడియం శ్రీహరి గారు మాట్లాడుతూ.... జర్నలిస్టు వృత్తికి న్యాయం చేస్తూ ప్రజల సమస్యల పట్ల అంకితభవంతో పనిచేసే గొప్ప వ్యక్తి సుభాష్ అని అన్నారు. 20 సంవత్సరాలుగా తనతో వ్యక్తిగతంగా కూడా ఎంతో సన్నిహితంగా సుభాష్ ఉండేవారని గుర్తు చేసుకున్నారు. భీమారం అభివృద్ధి, ప్రజల సమస్యలను పలుమార్లు తన దృష్టికి తీసుకువచ్చారని పేర్కొన్నారు. తన గురించి కాకుండా అందరి కోసం ఆలోచించే గొప్ప వ్యక్తి ఈ రోజు మన మధ్య లేకపోవడం బాధాకరమని ఎమ్మెల్యే కడియం శ్రీహరి గారు అన్నారు. సుభాష్ గారి కుటుంబానికి అండగా ఉంటామని తెలిపారు. సుభాష్ పెరు పై కమీటీ హాల్ నిర్మానికి ఎంపీ కడియం కావ్య గారి ఫండ్స్ నుండి 20 లక్షల లు మంజూరు ఇస్తానని హామీ ఇచ్చారు. ఈ కార్యక్రమంలో మాజీ ప్రెస్ అకాడమీ చైర్మన్ అల్లం నారాయణ గారు, స్థానిక కార్పొరేటర్ జక్కుల రజిత వెంకటేశ్వర్లు, జర్నలిస్ట్ యూనియన్ నాయకులు , సీనియర్ జర్నలిస్టులు, తదితరులు పాల్గొన్నారు.

# తాడిచర్ల మానేరు నుండి అక్రమంగా ఇసుక రవాణా

**జిల్లాలు దాటి నేరుగా భాగ్యనగరంలోకి**

**రాత్రి పగలు తేడా లేకుండా దందా**

**లక్షల్లో సంపాదిస్తున్న అక్రమార్కులు**

**అధికారుల కనుసందంలోనే ఆరోపణల వెల్లువ**



మల్హర్, అక్టోబర్ 19 మేజర్ న్యూస్ సూర్య:ఇసుక మాఫియా రోజురోజు పెట్రేగిపోతుంది రాత్రి పగలు తేడా లేకుండా అక్రమార్కులు అధికారుల కనుసంధానంలో ఈ అక్రమ దంధా ని కొనసాగిస్తున్నట్లు తాడిచర్ల గ్రామ ప్రజలు గుసగుసలాడుతున్నారు. తాడిచర్లలోని మానేరు పరివాహక ప్రాంతంలో పెద్దపల్లి జిల్లా జయశంకర్ భూపాలపల్లి రెండు జిల్లాల కలయికలో మానేరులోని ఇసుకను దొంగ దారులలో తరలిస్తూ లక్షల్లో గడిస్తున్నారు మానేరు నుండి ఓసి రోడ్ మార్గం గుండా ఇసుకను తరలిస్తున్నట్లు సమాచారం. జిల్లాలు దాటి నేరుగా భాగ్యనగరంలోకి ఇసుకను తరలిస్తున్న అక్రమార్కులు సంబంధిత అధికారుల వద్ద ఎలాంటి రుసుము లేకుండా ఇసుకను జిల్లాలు దాటిస్తూ భూపాలపల్లి హనుమకొండ హైదరాబాద్ కి ఇసుకను తరలిస్తూ లక్షల్లో దండుకుంటున్నారుఇంత జరుగుతున్న సంబంధిత అధికారులు పట్టించుకోకపోవడం పలు విమర్శలకు తావిస్తోంది. ఈ అక్రమ దందాకు పాల్పడుతున్న వారిని వాహనాలు సీజ్ చేసి కఠినంగా శిక్షించాలని తాడిచర్ల గ్రామ ప్రజలు కోరుచున్నారు.

# రైతులను మోసం చేస్తే ఊరుకోం



పర్వతగిరి (అక్టోబర్ 20 )సూర్యా న్యూస్: ఆదివారం వరంగల్ జిల్లా పర్వతగిరి మండలంలో రాష్ట్ర బిఆర్ఎస్ పార్టీ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీర్ పిలుపు మేరకు రాష్ట్ర మాజీ మంత్రివర్యులు, పాలకుర్తి బిఆర్ఎస్ పార్టీ నియోజకవర్గ ఇంచార్జి ఎర్రబెల్లి దయాకర్ రావు ఆదేశాల మేరకు.పర్వతగిరి మండల బిఆర్ఎస్ పార్టీ కన్వీనర్ ఎర్రబెల్లి రాజేశ్వర్ రావు ఆధ్వర్యంలో మండల అంబేద్కర్ చౌరస్తాలో జిల్లా,మండల, బిఆర్ఎస్ నాయకులు ధర్నా నిర్వహించారు. ఎర్రబెల్లి రాజేశ్వర్ రావు మాట్లాడుతూ వానకాలం ఖరీఫ్ సీజన్ లో రైతులకు ఇవ్వాల్సిన రైతుభరోసా ఇవ్వమని ఎగవేసిన కాంగ్రెస్ ప్రభుత్వ తీరును నిరసిస్తూ నేడు మండల కేంద్రంలో నిరసన ధర్నా చేశారు.ఎకరానికి 15 వేల రైతు భరోసా ఇస్తామని చెప్పి అసెంబ్లీ ఎన్నికల్లో రైతులను మోసం చేసిందని పచ్చి అబద్దాలు, మోసాలతో రైతులను కాంగ్రెస్ ప్రభుత్వం రైతులను దగా చేసిందని మండిపడ్డారు. రుణమాఫీ మోసం చాలదన్నట్లు ఇప్పుడు రైతు భరోసాలోనూ దగా చేస్తున్నారని ఎర్రబెల్లి రాజేశ్వర్ రావు ఆగ్రహం వ్యక్తం చేశారు. ఎట్టి పరిస్థితుల్లో రైతులకు పెట్టుబడి సాయం ఇవ్వాల్సిందేనని డిమాండ్ చేశారు. లేదంటే ఎక్కడికక్కడ మీ ప్రజాప్రతినిధులను ప్రజలే నిలదీస్తారని హెచ్చరించారు. రైతులకు బీఆర్ఎస్ అండగా ఉంటుందని.. రైతు భరోసా ఇచ్చే వరకు కాంగ్రెస్ వదిలేది లేదని స్పష్టం చేశారు.

ఈ కార్యక్రమంలో పిఎసిఎస్ చైర్మన్ ఏం మనోజ్ గౌడ్, మాజీ మార్కెట్ డైరెక్టర్ బోయినపల్లి యుగంధర్ రావు, రైతుబంధు జిల్లా సభ్యులు చింతపట్ల సోమేశ్వరరావు, మాజీ రైతుబంధు అధ్యక్షులు చిన్నపాక శ్రీనివాస్, మాజీ ఎంపీటీసీలు మాడుగుల రాజు, కర్మిలో మోహన్ రావు, మాజీ సర్పంచులు ఆమడగాని రాజు, ఏర్పుల శ్రీనివాస్, బానోత్ వెంకన్న, సంతోష్,ఈర్య నాయక్ వెంకటేశ్వర్లు, రాజు, మాజీ సొసైటీ చైర్మన్ గంధం బాలరాజు, మాధవరావు,తక్కళ్లపెల్లి సంపత్ రావు,వంశీ, గడ్డి యాకయ్య, లక్ష్మీనారాయణ,మాజీ ఉప సర్పంచులు ధర్మోజు దేవేందర్, సుర అశోక్ రైతు విభాగం అధ్యక్షుడు వెంకట్రాజం, మహిళా అధ్యక్షురాలు బరిగల విజయ, భూక్య వీరన్న,మెరుగు వెంకన్న,చిరుత విజయ్,రామలింగం, దొమ్మటి రాజు,అశోక్,రాపాక ప్రభాకర్, రాజశేఖర్, శ్రీకాంత్, అజయ్, రైతులు అధిక సంఖ్యలో పాల్గొన్నారు.

## జీవో 29తో ఎస్సీ, ఎస్టీ, బీసీలకు అన్యాయం

**సేవాలాల్ విద్యార్థి సేన రాష్ట్ర అధ్యక్షుడు సంతోష్ నాయక్**

భూపాలపల్లి రూరల్ అక్టోబర్ 20 మేజర్ న్యూస్ సూర్య:రాష్ట్ర ప్రభుత్వం తీసుకువచ్చిన జీవో 29 వల్ల ఎస్సీ, ఎస్టీ, బీసీ, మైనార్టీలు, ఈబీసీలకు తీవ్ర అన్యాయం జరుగుతుందని సంతోష్ నాయక్ మండిపడ్డారు. ఎస్సీ, ఎస్టీ, బీసీ అభ్యర్థులకు టాప్ మార్కులు వచ్చినా జనరల్గా కాకుండా, రిజర్వేషన్గా పరిగణించడం వల్ల మరో రిజర్వ్ అభ్యర్థికి అవకాశం లేకుండా పోతోందని స్పష్టం చేశారు. యూపీఎస్సీ అమలు చేస్తున్నా ఆ విధానాన్ని టీజీపీఎస్సీ



ఎందుకు అమ లు చేయడం లేదని ప్రశ్నిం చారు. గత ప్రభుత్వం ఉన్నప్పుడు జీవో 55 ప్రకారం అన్ని వర్గాల నిరుద్యోగులు, విద్యార్థులకు న్యాయం చేశారని పేర్కొన్నారు. నాయకులు రాజకీయాలు పక్కనబెట్టి విద్యార్థుల సమస్య పరిష్కారంపై దృష్టి పెట్టాలని సేవాలాల్ విద్యార్థి సేన రాష్ట్ర అధ్యక్షుడు గుగులోత్ సంతోష్ నాయక్ రాష్ట్ర ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు.

# అనవసరమైన మాటలతో ఎమ్మెల్యేని పక్కదారి పట్టిస్తున్న నాయకులు

## ఎల్ హెచ్ పి ఎస్ మండల నాయకులు

## గిరిజనులకు అండగా ఉన్నది యాదవరెడ్డి

## ఎమ్మెల్యే గారు ఇప్పటికైనా అందరినీ ఒకేలా చూడండి

## బ్లాక్ కాంగ్రెస్ అధ్యక్షులు యాదవరెడ్డి



నెల్లికుదురు అక్టోబర్ 20 మేజర్ న్యూస్(సూర్య): అనవసరమైన మాటలతో ఎమ్మెల్యే ని పక్కదారి పట్టిస్తున్నారని మేం గెలిపించుకున్న ఎమ్మెల్యేని మధ్యవర్తులు మాకు దూరం చేస్తున్నారనిఎల్ హెచ్ పి ఎస్ మండలఅధ్యక్షులుజాటోత్ వీరన్న నాయక్ ఆవేదన వ్యక్తం చేశారు.ఆదివారం మండల కేంద్రంలోని గెస్ట్ హౌస్ లో లంబాడి హక్కుల పోరాట సమితి మండల అధ్యక్షులువీరన్న నాయక్ ఏర్పాటు చేసినసమావేశానికి ముఖ్యఅతిథిగా బ్లాక్ కాంగ్రెస్ అధ్యక్షులు యాదవరెడ్డి,మండల అధ్యక్షులు గొల్లపల్లి ప్రభాకర్ హాజరై విలేకరులతో మాట్లాడుతూనేను ప్రోటోకాల్ గురించి మాత్రమే ఎమ్మెల్యేని హెచ్చరించాను కానీ ప్రత్యేకంగా ఎమ్మెల్యేనుదూషించలేదని,నేను మాట్లాడినది వక్రీకరిస్తున్నారని అన్నారు.

30ఏళ్ల సీనియారిటీ ఉన్నసత్యపాల్ రెడ్డికి ప్రోటోకాల్ గురించి తెలియదాఎమ్మెల్యే తో బ్లాక్ కాంగ్రెస్ అధ్యక్షులు అయినటువంటి నాకుసమాచారం అందివ్వాలని వివరించకూడదా అనిప్రశ్నించారు.కర్రు కాల్చి వాత పెడతాం రాళ్లతో కొడతాం అనికాసం లక్ష్మారెడ్డి అన్న మాటను నేను అంగీకరిస్తున్నాననిఎప్పటికీ ఇదే మాట మీదనిలబడాలని,నేను ఎవరి దగ్గరైన ఒక్క రూపాయి లంచం తీసుకున్న,కాంట్రాక్టర్ల పేరుతో దోచుకున్న నాప్రాణం పోయినట్టే అనిఅన్నారు.ఇక దేవుళ్ళ పేరుతో ఉన్నబాలాజీ నాయక్ 80 వేల ఖర్చుతో 30 కార్లలో వెళ్లాననిఅంటున్నాడుకానీ అక్కడికి వెళ్లాక రేవంత్ రెడ్డికినేను ఫోన్ చేసిపరిచయం చేయించి కండువా కప్పించింది నేను కాదా, మాజీ వైస్ ఎంపీపీ నాసహాయంతో గెలవలేదా నాహాయంతో గెలిచినాకు వ్యతిరేకంగా మాట్లాడడంఎంతవరకు కరెక్టోదేవుళ్ళ మీద ప్రమాణం చేయాలని అన్నారు.మేము ఎమ్మెల్యే కి వ్యతిరేకం కాదని అందరినీ ఒకేలాచూడాలని అన్నారు. అనంతరం ఎల్ హెచ్ పి ఎస్ మండలఅధ్యక్షులు వీరన్న నాయక్ మాట్లాడుతూ మేము గెలిపించుకున్న ఎమ్మెల్యే దగ్గరికిమమ్మల్ని రానివ్వడం లేదని, మధ్యవర్తులు ఎమ్మెల్యేకి మమ్మల్ని దూరం చేస్తున్నారనిఅన్నారు. గిరిజనులకు అండగాఉండేది ఎదల్లయాదవ రెడ్డెనని అన్నారు.గిరిజన బిడ్డ అయినబాలాజీ నాయక్ రెడ్డిలకు తొత్తుగా మాట్లాడుతున్నాడనిఇకనైనా ఎమ్మెల్యే వద్ద అందరం సమానమనిపనిచేయాలని, ఎవరిని వక్రీకరించకూడదని హెచ్చరించారు.ఈ కార్యక్రమంలోమాజీ జెడ్పీటిసి హెచ్ వెంకటేశ్వర్లు, ఎల్ హెచ్ పిఎస్నాయకులుఇస్లావత్ సుందర్ నాయక్, గుగులోతులక్ష్మణ్ ,జాదు నాయక్,కిషన్,లకుపతి,కాంగ్రెస్ నాయకులు తూల్లప్రణయ్, జెల్ల సోమయ్య, నలమాస శ్రీనివాస్, తదితరులు ఉన్నారు.

## రైతుల జీవితాలలో వెలుగు నింపింది కాంగ్రెస్ ప్రభుత్వ మే

### ఏకాలంలో రైతు రుణ మాఫీ చేసింది కాంగ్రెస్ ప్రభుత్వం మాత్రమే

### మార్కెట్ కమిటీ చైర్మన్ చందుపట్ల రాజిరెడ్డి



పరకాల రూరల్ అక్టోబర్ 20 మేజర్ న్యూస్:తెలంగాణ రాష్ట్ర ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి నాయకత్వంలోని కాంగ్రెస్ ప్రజా ప్రభుత్వం ఎన్నో ఏళ్లుగా పేరుకుపోయి ఉన్న రైతుల రుణాలను మాఫీ చేసి వారి జీవితాల్లో వెలుగులు నింపిందని పరకాల వ్యవసాయ మార్కెట్ కమిటీ చైర్మన్ చందుపట్ల రాజిరెడ్డి అన్నారు. పరకాల శాసనసభ్యుడు రేవూరి ప్రకాశ్ రెడ్డి ఆదేశానుసారం ఆయన మాట్లాడుతూ కొట్లాడి తెచ్చుకున్న తెలంగాణలో గత పది సంవత్సరాలుగా బిఆర్ఎస్ ప్రభుత్వం బడా బాబులకు, తమ నాయకుల స్వార్థం కోసం రైతుల దగ్గర నుండి భూమిని లాక్కొని వారిని కష్టాల పాలు చేసిందని విమర్శించారు. రైతుబంధు పేరిట గత ప్రభుత్వం రాష్ట్ర ఖజానాను తమ నేతలకు ,రియల్ ఎస్టేట్ వ్యాపారులకు, బడా వ్యాపారవేత్తలకు దోచిపెట్టిందని ఆరోపించారు. కాంగ్రెస్ ప్రజా ప్రభుత్వం ఏర్పడి పది నెలల కాలంలోనే రైతులకు రెండు లక్షల రుణమాఫీ చేసిందని వారి జీవితాల్లో వెలుగులు నింపింది అని తెలిపారు. రైతులను కష్టాలపాలు చేసిన బిఆర్ఎస్ నాయకుల ఆరోపణల్లో వాస్తవం లేదని తెలిపారు.నిజమైన రైతులకు లబ్ధి చేకూరాలని ధ్యేయంతో ప్రభుత్వం పని చేస్తుందని తెలిపారు.రైతులు పండించిన ధాన్యానా కొనుగోలు కోసం కేంద్రాలను ఏర్పాటు చేసిందని ,ఈ సీజన్లో రైతులకు గిట్టుబాటు ధర కోసం సన్నవడ్లకు 500 రూపాయల బోనస్ ప్రకటించిందని గుర్తు చేశారు. నిరంతరం రైతు సంక్షేమం కోసం పాటుపడేది కాంగ్రెస్ ప్రభుత్వం మాత్రమేనని తెలిపారు.



## మున్సిపల్ లో విలీనం వద్దు

## గ్రామమే ముద్దు

### ముగ్దుంపురంలో గ్రామస్తుల నిరసన

నర్సంపేట అక్టోబర్ 20 మేజర్ న్యూస్ (సూర్య): నర్సంపేట మున్సిపాలిటీలో మా గ్రామాలను విలీనం చేయవద్దంటూ ఆదివారం మండలంలోని ముగ్దుంపురం లో బిజెపి పార్టీ జిల్లా నాయకుడు మండ కార్తీక్ ఆధ్వర్యంలో స్థానిక ప్రజలు ,వివిధ పార్టీల నాయకులు నిరసన కార్యక్రమం నిర్వహించారు.అనంతరం నర్సంపేట – నెక్కొండ మార్గం లో రోడ్డుపై ధర్నాను నిర్వహించారు. ఈ సందర్భంగా వివిధ పార్టీల నాయకులు మాట్లాడుతూ మండలంలోని మగ్దంపురం, రాజ పల్లె, మహేశ్వరం, ముత్తోజి పేట, రాజుపేట, మాదన్నపేట, నాగుర్లపల్లి,రాములు నాయక్ తండ, పర్శ నాయక్ తండ గ్రామ పంచాయతీలను పురపాలికల లో విలీనం చేసేందుకు అధికారులకు ప్రతిపాదనలు పంపించినట్లు తెలిసిందన్నారు. ఆయా గ్రామాలో అధికంగా వ్యవసాయ ఆధారిత పనిని చేసుకుంటూ జీవనం కొనసాగిస్తున్నారనీ, మహాత్మా గాంధీ జాతీయ గ్రామీణ ఉపాధి హామీ పథకాన్ని వినియోగించుకుంటూ జీవనం కొనసాగిస్తున్నారని అన్నారు. మున్సిపల్ విలీనం అయితే మా గ్రామాల్లో గృహ, తదితర అవసరాల నిమిత్తం అనుమతులు తీసుకోవాలంటే పురపాలక సంఘం లో చాలా ఇబ్బందులు వస్తాయని,అధిక పన్నులను చెల్లించే స్తోమత తమకు లేదనిఅన్నారు.కావున శాసనసభ్యులు దొంతి మాధవరెడ్డి, ఎంపీడీఓ,మున్సిపల్ కమీషనర్ ,సంబంధిత అధికారులు స్పందించి, ప్రత్యేక చొరవ తీసుకొని స్థానిక పురపాలకలో ఈ తొమ్మిది గ్రామాలను చేర్చవద్దని వివిధ పార్టీలకు అతీతంగా వారు కోరారు.ఈ కార్యక్రమంలో 9 గ్రామాలకు చెందిన వివిధ పార్టీల నాయకులు చాపర్తి బిక్షపతి, పెండ్యాల ప్రభాకర్ , ఇస్లావత్ గోపి,పోతురాజు కార్తీక్, కృష్ణ ,చేరాల ప్రదీప్ , వెంకన్న , మేకల రాజేందర్,శ్యామ్ , కొత్తకొండ రాజు, కోల విక్రమ్, పైడిపల్లి అఖిల్ , కోల తరుణ్, రైతులు చందవత్ లక్ష్మణ్, ఇస్లావత్ రమేష్ , రవీందర్, అమ్మ వీరస్వామి యువకులు,రైతులు, ఉపాధి హామీ కూలీలు,తదితరులు పాల్గొన్నారు.

## రాష్ట్రట్రేడ్ ప్రమోషన్ చైర్మన్ పరామర్శ



మల్హార్, అక్టోబర్ 20 మేజర్ న్యూస్ సూర్య:దసరా రోజున జమ్మి దగ్గర తాడిచర్ల మాజీ ఉప సర్పంచ్ ఇందారపు చంద్రయ్య కు అనుకోకుండా తలకు గాయం అవగా అది తెలుసుకున్న రాష్ట్ర ట్రేడ్ ప్రమోషన్ చైర్మన్ ప్రకాష్ రెడ్డి ఆదివారం రోజున పరామర్శించారు వారి వెంట పిఎసిఎస్ చైర్మన్ ఇప్పముండయ్య, మాజీ జెడ్పీటిసి కోమల రాజి రెడ్డి, పిఎసిఎస్ డైరెక్టర్ తిరుపతిరావు, బండి స్వామి మల్క ప్రకాష్, పార్టీ నాయకులు కార్యకర్తలు పాల్గొన్నారు.

## డిబీఎఫ్ రాష్ట్ర ఉపాధ్యక్షుడు చుంచు రాజేందర్ కు పిత్రు వియోగం



హసన్పర్తి, అక్టోబర్ 20, మేజర్ న్యూస్ (సూర్య): హసన్పర్తి మండలం దేవన్నపేట గ్రామానికి చెందిన దళిత బహుజన ఫ్రంట్ డిబీఫ్ రాష్ట్ర ఉపాధ్యక్షుడు చుంచు రాజేందర్ తండ్రి చుంచు వెంకటయ్య (70)అనా రోగ్యంతో మరణించారు.గత కొంత కాలంగా అనారోగ్యంతో బాధపడుతున్న ఆయన శనివారం మరణించగా ఆదివారం ఆయన స్వగ్రామమైన దేవన్న పేటలో సామాజిక,ప్రజాసంఘాల నాయకులు,వివిధ రాజకీయ పార్టీల నాయకులు, బంధుమిత్రులు, అభిమానుల మధ్య అంత్యక్రియలు ముగిశాయి. నిరుపేద దళిత సామాజిక వర్గానికి చెందిన చుంచు వెంకటయ్యకు భార్య, కుమారుడు రాజేందర్ లు ఉన్నారు. ఆయన కుమారుడు చుంచు రాజేందర్ దళిత బహుజన ఫ్రంట్( డిబీఫ్) లో వివిధ హోదాల్లో పనిచేసి రాష్ట్ర ఉపాధ్యక్షుడుగా వ్యవహరిస్తూ.. దళిత, గిరిజన, మహిళల సమస్యలపై పోరాడుతున్నాడు. ఈ సమయంలో తండ్రి మరణంతో రాజేందర్ కుటుంబంలో విషాదం నెలకొంది. వెంకటయ్య అంత్యక్రియలకు ప్రముఖ న్యాయవాది అసైన్డ్ భూమి సమితి రాష్ట్ర అధ్యక్షుడు కలకోటి మహేందర్, సిపిఐ జిల్లా కార్యదర్శి మేకల రవి, ఎమ్మార్పీఎస్ నాయకులు మంద కుమార్ మాదిగ, పుట్ట రవి మాదిగ, మాల మహానాడు జాతీయ ఉపాధ్యక్షుడు మన్నె బాబురావు, జిల్లా అధ్యక్షుడు అంకేశ్వరపు రామచందర్ రావు, డిబిఎఫ్ జిల్లా అధ్యక్షుడు మాదాసి సురేష్, బిజెపి జిల్లా మాదారపు సోమశేఖర్, కెవిపిఎస్ జిల్లా కార్యదర్శి మంద సంపత్, డిహెచ్పిఎస్ జిల్లా అధ్యక్షుడు సంగీలేందర్, అంబేద్కర్ సంఘం రాష్ట్ర ఉపాధ్యక్షుడు సింగారపు రవి ప్రసాద్, బిఎల్ఎఫ్ జిల్లా అధ్యక్షుడు ఐతం నగేష్, బీసీ సంఘం అధ్యక్షుడు ధర్మపురి రామారావు, డీఎస్పీ జిల్లా అధ్యక్షుడు కేడల ప్రసాద్, డిబీఎఫ్ నాయకులు బొర్ర సంపూర్ణ, మేకల అనిత, కొమ్ముల కరుణాకర్, మాదాసి శ్రీనివాస్, మాదాసి సుదర్శన్, పోలెపాక మల్లేశం,హాజరై నివాళులు అర్పించారు. సానుభూతిని తెలిపారు.

## వర్షాకాలం పంటకు రైతు భరోసా ఎగ్గొట్టిన కాంగ్రెస్ ప్రభుత్వంపై

# బీఆర్ఎస్ పార్టీ ఆధ్వర్యంలో నిరసన

ఏటూరు నాగారం అక్టోబర్ 20 మేజర్ న్యూస్ సూర్య: ఏటూరునాగారం మండల కేంద్రంలోని తెలంగాణ తల్లి విగ్రహం ముందు వర్షాకాలం పంటకు రైతు భరోసా ఎగ్గొట్టిన కాంగ్రెస్ ప్రభుత్వం పై రైతుల పక్షాన బీఆర్ఎస్ పార్టీ. ఆదివారం రోజున నిరసన కార్యక్రమం మండల కమిటీ అధ్యక్షులు గడదాసు సునీల్ కుమార్ ఆధ్వర్యంలో ! బి.ఆర్.ఎస్ రాష్ట్ర పార్టీ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటి రామారావు మరియు జిల్లా పార్టీ అధ్యక్షులు కాకులమార్రి. లక్ష్మీ నరసింహ రావు మరియు ములుగు నియోజకవర్గ ఇన్చార్జి శ్రీమతి,బడే.నాగజ్యోతి ఆదేశాల మేరకు రైతు భరోసా నిరసన కార్యక్రమం నిర్వహించడం జరిగింది. ఈ నిరసన కార్యక్రమానికి వచ్చేసిన వారిని ఉద్దేశించి మండల కమిటీ






అధ్యక్షులు గడదాసు సునీల్ కుమార్ మరియు సీనియర్ నాయకులు తుమ్మ మల్లారెడ్డి మాట్లాడుతూ ఎలక్షన్ హామీలలో కాంగ్రెస్ పార్టీ 6 ఆరు గ్యారెంటీలను (420 )హామీలను డిసెంబర్ 9 2023 సంవత్సరం అధికారంలోకి రాగానే అమలు చేస్తామని రాష్ట్రంలో ఉన్న అన్ని దేవాలయాల దేవుళ్ళు-దేవతల మీద ప్రమాణం చేసి అధికారానికి వచ్చి గద్దెనెక్కి ఈరోజు ప్రజల నడ్డి విరిచేలా కాంగ్రెస్ పార్టీ పరిపాలన చేస్తుంది వర్షాకాలం పంట కింద రైతులకు ఇస్తానన్నరైతు భరోసా పంట చేతికి వచ్చేవరకు కూడా ఇవ్వక పోగా! వ్యవసాయ శాఖ మంత్రి తుమ్మల నాగేశ్వరరావు స్వయంగా ఇవ్వలేమని మాట్లాడడం చూస్తుంటే రైతులపై ఈ ప్రభుత్వం తీరు తేట తెల్లం అవుతుంది.ఎన్నో ఆశలతో కాంగ్రెస్ పార్టీని గెలిపించిన రైతుల గొంతులో పచ్చి ఎలక్కాయ పడ్డట్టు అయింది. ఎలక్షన్ లో అప్పుడు ఇచ్చిన వాగ్దానాలు ఒకటి కూడా అమలు చేయకుండా రేపు మాపు అంటూ కాలయాపన చేస్తున్న కాంగ్రెస్ ప్రభుత్వంకు ఎలక్షన్లో వాగ్దానం చేయని మూసీ నది ప్రక్షాళనకు 1.50 కోట్లు ఎక్కడనుండి వస్తున్నాయి ?మూటలు దాచుకోవడానికి మూసి నది ప్రక్షాళన తప్ప-ప్రజలపై ప్రేమ లేదని గ్రూప్ (1 )ఉద్యోగాలలో కూడా జీవో నెంబర్ 55 అమలు చేయాలని నిరుద్యోగులు నిరసన తెలియజేస్తుంటే మొండిగా కాంగ్రెస్ ప్రభుత్వం జీవో నెంబర్ 29 ద్వారా గ్రూప్ వన్ పరీక్షలు నిర్వహించాలని చూస్తూ బీసీ,ఎస్సీ,ఎస్టీ మైనార్టీ వర్గాలకు రావలసిన రిజర్వేషన్ దెబ్బతీసి బీసీ,ఎస్సీ,ఎస్టీ మైనార్టీలకు అన్యాయం చేస్తుందని చంద్రబాబు కోవర్టుగా కాంగ్రెస్ పార్టీ సీఎం రేవంత్ రెడ్డి పని చేస్తున్నాడని ప్రజలకు ఇచ్చిన వాగ్దానాలు అమలు చేయకుంటే కాంగ్రెస్ పార్టీ మట్టి కొట్టుకొని పోవడం ఖాయమని వారు పిలుపునిచ్చారు.

ఈ కార్యక్రమంలో సీనియర్ నాయకుడు తుమ్మ మల్లారెడ్డి ,సప్పిడి రామ్ నరసయ్య,పిఎసిఎస్ చైర్మన్ కూనూర్ అశోక్ గౌడ్ ,ధనపునని కిరణ్ ,మాజీ సర్పంచ్ ఈసం రామ్మూర్తి,తాడూరి రఘు,దొడ్డ కృష్ణ,కుమ్మరి చంద్రబాబు,అల్లి శ్రీనివాస్,దేవులపల్లి సమ్మయ్య,జాడి బోజా రావు ,కొండాయి చిన్ని,ఎస్సీ సెల్ అధ్యక్షులు వావిలాల రాంబాబు,బీసీ సెల్ అధ్యక్షులు.బట్టు రమేష్,ఏనుగుల మహేష్,కాళ్ల రామకృష్ణ,మాదరి రాంబాబు, పెంచికల లక్ష్మీనారాయణ, యానాల మల్లారెడ్డి,గండేపల్లి నరసయ్య,కొండ గొర్ల తిరుపతి,మంద పెల్లి చంద్రయ్య,దేపాక శ్రీరాములు,వావిలాల రామ్ నర్సయ్య,కన్నెబోయిన.రాజుయాదవ్,రామకృష్ణ, ఆలం సురేష్,చామర్తి మనోజ్,బూర వెంకన్న,చేల నర్సింగారావు,వావిలాల కిషోర్,తదితరులు పాల్గొనడం జరిగింది.

---

# తెలంగాణ ఉద్యమకారులకు ఉద్యమ బంధు ప్రకటించాలి

### కాంగ్రెస్ ప్రభుత్వం ఉద్యమకారులను ఆదుకోవాలి

### తెలంగాణ ఉద్యమకారుల ఫోరమ్ రాష్ట్ర మహిళా విభాగం అధ్యక్షురాలు పోతు జ్యోతిరెడ్డి

వర్ధన్నపేట, అక్టోబర్ 20(మేజర్ న్యూస్ సూర్య): తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం తెలంగాణ ఉద్యమకారులకు ఉద్యమ బంధును ప్రకటించాలని తెలంగాణ ఉద్యమకారుల ఫోరమ్ రాష్ట్ర మహిళా విభాగం అధ్యక్షురాలు పోతు జ్యోతిరెడ్డి డిమాండ్ చేశారు. ఆదివారం వర్ధన్నపేట మండల కేంద్రంలో ఏర్పాటు చేసిన తెలంగాణ ఉద్యమకారుల ఫోరమ్ సమావేశానికి ముఖ్య అతిథిగా తెలంగాణ ఉద్యమకారుల ఫోరమ్ రాష్ట్ర మహిళా విభాగం అధ్యక్షురాలు పోతు జ్యోతిరెడ్డి ముఖ్య అతిథిగా హాజరయ్యారు. ఈ సందర్భంగా ఉద్యమకారులు ఎదుర్కొన్న సమస్యలు అడిగి తెలుసుకొని అనంతరం మాట్లాడారు. తెలంగాణ ఉద్యమకారులను రాష్ట్ర ప్రభుత్వం ఆదుకోవాలని కోరారు. ఎన్నికల ముందు కాంగ్రెస్ పార్టీ ఎన్నికల మేనిఫెస్టోలో పొందుపరిచిన ప్రతి ఒక్క హామీని నెరవేర్చాలని ప్రభుత్వానికి విజ్ఞప్తి చేశారు.ప్రతి ఉద్యమకారుడికి 250 గజాల ఇంటి స్థలం కేటాయించి జార్ఖండ్ ప్రభుత్వం తరహాలో ప్రతి నెల ఉద్యమకారుడుకి 25 వేల రూపాయలు పెన్షన్ అందజేయాలని కోరారు.అదేవిదంగా తెలంగాణ ఉద్యమకారులను గుర్తించడానికి ప్రత్యేక కమిటీలు ఏర్పాటు చేయాలని అన్నారు. ఉద్యమకారులకు గుర్తింపు కార్డులు ఇచ్చి ఉచిత రైలు, బస్సు సౌకర్యాలు కల్పించాలని కోరారు. తెలంగాణ ఉద్యమకారుల ఆత్మ గౌరవం, సంక్షేమం కోసం తెలంగాణ ఉద్యమకారుల ఫోరమ్ పాటుపడుతుందని తెలిపారు.ఈ సమావేశంలో తెలంగాణ ఉద్యమకారుల ఫోరమ్ రాష్ట్ర ఉపాధ్యక్షులు ఆకుల



సాంబరావు, జిల్లా అధ్యక్షులు నందగిరి రజనీకాంత్, వరంగల్ జిల్లా మహిళా విభాగం అధ్యక్షురాలు నల్ల వంటలక్క, నియోజకవర్గ కన్వీనర్ చిలువేరు రమేష్, జిల్లా ప్రధాన కార్యదర్శి కొడగాని రజిరు,జిల్లా కార్యదర్శి అల్లి యాదగిరి, వరంగల్ జిల్లా ఉపాధ్యక్షులు మహేశ్వరం వేణు,మండల అధ్యక్షులు ఎండీ అన్వర్, పట్టణ అధ్యక్షులు పులి శ్రీనివాస్, వేలేరు మండల అధ్యక్షులు శ్రీపతి సారంగపాణి, నాయకులు ఐత ప్రవీణ్ కుమార్,మాశెట్టి లక్ష్మణ్, తోటకూరి శ్రీధర్,బుర్ర వెంకటరమణ,చిదురాల కేదారి, దాసరి బిక్షపతి, బక్కతట్ల రాజు,మామిండ్ల చెన్నయ్య,పసునూరి రాజశేఖర్,గోధుమల మధుసూదన్,దుబ్బ సాగర్,గడ్డం సంతోష్,రామగిరి యాకంబ్రం,అంబటి ఎల్లస్వామి,గడ్డల బాలరాజు, బచ్చల సాయన్న,బొజ్జ ప్రభాకర్,వన్నాల శ్రీను, తదితరులు పాల్గొన్నారు.

---



## కబ్జాకు గురైన ఆర్టీసీ స్థలం పై ఎమ్మెల్యే కడియం శ్రీహరి స్పందించాలి

### సిపిఎం జిల్లా కార్యదర్శి వర్గ సభ్యులు రాపర్తి సోమయ్య, బిఆర్ఎస్ మండల అధ్యక్షుడు పల్లెపాటి జయపాల్ రెడ్డి

జఫర్ గడ్, అక్టోబర్ 20 మేజర్ న్యూస్ సూర్య: మండల కేంద్రంలోని ఆర్టీసీ స్థలాన్ని కబ్జా చేస్తున్న వ్యక్తులపై వెంటనే చర్యలు తీసుకొని, కబ్జామ్ కు గురైన ఆర్టిసి స్థలంపై ఎమ్మెల్యే కడియం శ్రీహరి వెంటనే స్పందించాలని సిపిఎం జిల్లా కార్యదర్శి వర్గ సభ్యులు రాపర్తి సోమయ్య, బిఆర్ఎస్ మండల అధ్యక్షుడు పల్లెపాటి జయపాల్ రెడ్డి పేర్కొన్నారు. ఆదివారం మండల కేంద్రంలోని ఆర్టీసీ స్థలాన్ని ప్రైవేటు వ్యక్తులు కబ్జా చేయడం జరిగింది. అట్టి స్థలాన్ని గ్రామ ప్రజలు, వివిధ పార్టీల నాయకులు సందర్శించి పరిశీలించడం జరిగింది. వారు మాట్లాడుత ఆర్టీసీ స్థలాన్ని కబ్జాకోర్లు స్వాధీనం చేసుకోవడానికి ప్రైవేటు వ్యక్తులు కన్నీళ్లు నాటడం జరిగిందని ఆవేదన వ్యక్తం చేశారు. వెంటనే అట్టి వ్యక్తులపై ఆర్టీసీ అధికారులు చర్యలు తీసుకోవాలని డిమాండ్ చేశారు. గత పాలకులు బస్టాండ్ దురుద్దేశంతోనే కూల్చివేయడం జరిగిందన్నారు. దానిని అదునుగా చేసుకొని సంబంధిత ప్రైవేట్ వ్యక్తులు ఆర్టీసీ స్థలాన్ని కబ్జా చేయడం జరుగుతుందని వాపోయారు. సంబంధిత అధికారులు వెంటనే పట్టించుకోని ఆర్టీసీ స్థలాన్ని కాపాడాలని కోరారు. ప్రైవేటు వ్యక్తులు పట్టపగలే ఆర్టీసీ స్థలాన్ని కనీలు నాటి ఫినిషింగ్ చేస్తుంటే చూస్తూ ఉండిపోవడం జరుగుతుందని అన్నారు. స్థానిక ఎమ్మెల్యే పట్టించుకోని ఆర్టీసీ స్థలాన్ని కాపాడాలని కోరారు. లేనిపక్షంలో వారం రోజులు చూసి ఆర్టీసీ స్థలాన్ని పేద ప్రజలకు పరుస్తామని హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో కాట సుధాకర్ ,పెంతల రాజకుమార్, సింగారపు శ్రీధరు, కొత్వాల కుమారు, సింగారపు శీను ,కాట కృష్ణ, అన్నెబోయిన మనోజ్ ,నీలం శేఖర్ ,కుల్ల చెన్ తదితరులు పాల్గొన్నారు.

---

## మృతుల కుటుంబాలకు చల్లా పరామర్శ

పరకాల రూరల్ అక్టోబర్ 20 మేజర్ న్యూస్:నడికూడ మండలం వరికోల్ మరియు చర్లపల్లి గ్రామాలలో ఇటీవలే వివిధ కారణాలతో మృతి చెందిన మృతుల కుటుంబాలను పరకాల మాజీ శాసనసభ్యులు చల్లా ధర్మారెడ్డి పరామర్శించారు.ఈ సందర్భంగా మృతుల చిత్రపటాలకు పూలమాలవేసి నివాళులర్పించారు అనంతరం వారి మృతికి గల కారణాలను కుటుంబ సభ్యులను అడిగి తెలుసుకున్నారు. బాధిత కుటుంబాలకు అన్ని విధాలుగా అండగా ఉంటామని మాజీ ఎమ్మెల్యే భరోసా కల్పించారు. మృతుల వివరాలు మండలంలోని వరికోలు గ్రామంలో. పిట్ట రాజయ్య, బొల్ల నరసమ్మ,అల్లె బాలరాజ్, రాసమల్ల లక్ష్మి, పరిష కొమురయ్య.చర్లపల్లి గ్రామంలో. గట్టు రాజయ్య, దావు రాజమ్మ, శీలం సమ్మక్క, హౌతంగి రాములు, ఏదులాపురం శేఖరయ్య. మృతుల కుటుంబ సభ్యులను పరామర్శించారు. మాజీ ఎమ్మెల్యే వెంట టిఆర్ఎస్ మండల నాయకులు తదితరులు పాల్గొన్నారు.



# గ్రామాల అభివృద్దే లక్ష్యంగా నిరంతరం పనిచేస్తాం

### అభివృద్ధి పనులకు శంకు స్థాపన చేసిన ఎమ్మెల్యే జి ఎస్ ఆర్

చిట్యాల, అక్టోబర్ 20 మేజర్ న్యూస్: రాష్ట్ర ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి పంచాయతీ రాజ్ శాఖ మంత్రి సీతక్క సహకారంతో నియోజకవర్గంలో అన్ని గ్రామాల అభివృద్దే లక్ష్యంగా నిరంతరం పని చేస్తానని భూపాలపల్లి ఎమ్మెల్యే గండ్ర సత్యనారాయణ రావు అన్నారు. ఆదివారం ఆర్ అండ్ బి రోడ్డు నుండి బావుసింగ్ పల్లి వరకు  రూ.106.00 లక్షలతో బీటీ రోడ్డు నిర్మాణ పనులకు శంకుస్థాపన చేశారు. బావుసింగ్ పల్లి గ్రామం నుండి ముచినిపర్తి వరకు బీటి రోడ్డు నిర్మాణ పనులకు రూ. 150.00 లక్షలతో శంకుస్థాపన చేశారు. ఆర్ అండ్ బీ రోడ్డు నుండి జూకల్ గ్రామము వరకు బీటీ రోడ్డు నిర్మాణ పనులకు రూ. 125.00 లక్షలతో శంకుస్థాపన చేశారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే గండ్ర సత్యనారాయణ రావు మాట్లాడుతూ భూపాల్ పల్లి నియోజకవర్గం లోని లింక్ రోడ్ల నిర్మాణాలకు పంచాయతీ శాఖ నుండి నిధులు మంజూరు చేసిన సీతక్కకు రుణ పడి ఉంటామన్నారు. ముఖ్య మంత్రి రేవంత్ రెడ్డి సారథ్యంలోని ప్రభుత్వం ప్రజా పాలన సాగిస్తూ అభివృద్ధి పనులతో ముందుకు సాగుతుందన్నారు. త్వర లో రైతు భరోసా నిధులను మంజూరు చేసి రైతుల అకౌంట్లో జమ చేస్తామన్నారు. భూపాల పల్లి నియోజకవర్గం లో 4 వేల ఇందిరమ్మ ఇండ్లను అర్హులైన వారిని ఎంపిక చేసి ఇల్లు కట్టిస్తామన్నారు. రోడ్ల నిర్మాణంలో గుత్తేదారు నాణ్యత పనులను త్వరితగతిన పూర్తి చేయాలని, నాణ్యతలో రాజీ పడే ప్రసక్తే లేదన్నారు. ఈ సందర్భంగా బావుసింగ్ పల్లి గ్రామంలో పంచాయితీ కార్యదర్శిగా విధులు నిర్వహిస్తున్న గుంటుకు స్వప్న డీఎస్సీ - 2024 ఎస్జీటీ టీచర్ గా ఎంపిక అయ్యారు. ఎమ్మెల్యే స్వప్న కు శాలువా కప్పి, అభినందించారు. అనంతరం ఎమ్మెల్యే కు



టీచర్ స్వప్న శాలువాతో సన్మానించారు. సమాజ నిర్మాణంలో ఉపాధ్యాయుల పాత్ర చాలా కీలకమని, పిల్లలకు విలువలతో కూడిన విద్య అందించి మంచి పేరు తెచ్చుకోవాలని టీచర్ స్వప్న కు ఎమ్మెల్యే సూచించారు. ఈ కార్యక్రమం లో పంచాయతీ రాజ్ డి ఈ వెంకటేశ్వర్లు, ఏఈఈ అరుణ, తహశీల్దార్ నల్లబెల్లి హేమ, మార్కెట్ కమిటీ చైర్మన్ గుమ్మడి శ్రీదేవి, కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షులు గూట్ల తిరుపతి, జిల్లా మండల నాయకులు ముకిరాల మధు వంశీకృష్ణ, కామిడి రత్నాకర్ రెడ్డి, మూల శంకర్ గౌడ్, గడ్డం కొము రయ్య, దొడ్డి కిష్టయ్య, నక్క భాస్కర్, సూర నరేందర్, దొంతి రామ్ రెడ్డి, అలువాల సాంబయ్య, పస్నుల సురేందర్, నందరాజు, అజ్మీర శ్రీని వాస్, గుజ్జుల తిరుపతి రావు, రాయకొమురు, బేతి ఐలయ్య, తదితరులు పాల్గొన్నారు







## బాల పురస్కార్ అవార్డు గ్రహీతను అభినందించిన సిపి

వరంగల్ క్రైమ్ అక్టోబర్ 20  సూర్య న్యూస్ : ఇటీవల రాష్ట్రపతి చేతుల మీదుగా బాల పురస్కార్ అవార్డును అందుకున్న కూచిపూడి నాట్య కళాకారుణి చిరంజీవి పెండ్యాల లక్ష్మీ ప్రియను వరంగల్ పోలీస్ కమిషనర్ అంబర్ కిషోర్ ఝా పుష్పాగుచ్చాలను అందజేసి అభినందలు తెలియజేసారు. రాకేష్ కుమార్, సాయి లత దంపతుల కుమార్తె లక్ష్మీ ప్రియ ప్రముఖ కూచిపూడి నాట్య గురువు వద్ద సుధీర్ కూచిపూడి డాన్స్ లో శిక్షణ పొంది  గత సంవత్సరం జాతీయ స్థాయిలో నిర్వహించిన కళోత్సవ్ పోటీల్లో లక్ష్మీ ప్రియ అన్ని విభాగాల్లో ప్రధమంగా నిలవడంతో బాల పురస్కార్ అవార్డుకు ఎంపికైయింది. ఈ అవార్డును లక్ష్మీ ప్రియ ఇటీవల భారత రాష్ట్రపతి ద్రౌపది ముర్ము చేతుల అవార్డును అందుకోవడమే కాకుండా  లక్ష్మీ ప్రియను భారత ప్రధాని నరేంద్ర మోడీ రెండు పర్యాయలు అభినందించారు. బాల పురస్కార్ అవార్డును అందుకున్న లక్ష్మీ ప్రియ విశ్రాంతి పోలీస్ అధికారి ఏసీపీ గంధం మనోహర్ మనుమరాలు కావడం విశేషం.

# గణనాధుడికి లక్ష గరిక పూజ

మహబూబాబాద్ రూరల్, అక్టోబర్ 20, మేజర్ న్యూస్(సూర్య):గణేష్ ఉత్సవాల తర్వాత అంగరంగ వైభవంగా ప్రతి సంవత్సరం లక్ష గరిక పూజ అర్చన చేయడం సాంప్రదాయకంగా వస్తుంది గత కొన్ని సంవత్సరాల నుండి మానుకోట జిల్లా కేంద్రంలోని శ్రీ మహాలక్ష్మి గణపతి సేవా ట్రస్ట్ ఆధ్వర్యంలో గణనాధుడికి లక్ష గరిక పూజ మరియు హోమం వైదిక పండితులు తాటిపాముల నరసింహమూర్తి ఆధ్వర్యంలో మరియు కొడకండ్ల పూజారి పాలకుర్తి గౌతమ్ మరియు తన బృందం పర్యవేక్షణలో మహబూబాబాద్ జిల్లా కేంద్రంలోని స్థానిక రామాలయంలోని ఉదయం 10 గంటలకు లక్ష గరిక అర్చన మరియు హోమం భక్తిశ్రద్ధలతో మంత్రోచ్ఛరణ మధ్య అంగరంగ వైభవంగా నిర్వహించడం జరిగింది గణనాధుడికి అత్యంత ప్రీతికరమైన అర్చనలు లక్ష గరిక పూజార్చన విశిష్టమైనదని పండితులు అన్నారు శ్రీ మహాలక్ష్మి గణపతి సేవా ట్రస్టు ఆధ్వర్యంలో ముందుగా శ్రీ మహాలక్ష్మి గణపతి మూల విరాట్ కు





వివిధ పంచామృతాలతో అభిషేకాలు నిర్వహించి అనంతరం భక్తులచే లక్ష గరిక పూజా అర్చన ఘనంగా నిర్వహించడం జరిగింది అనంతరం భక్తిశ్రద్ధలతో పూర్ణాహుతి కార్యక్రమం నిర్వహించి అన్న ప్రసాద వితరణ చేయించడం జరిగింది ఈ ఆధ్యాత్మిక కార్యక్రమాన్ని ఉద్దేశించి పండితులు మాట్లాడుతూ స్వామివారికి లక్ష గరిక పూజా అర్చన మరియు హోమం చేయించడం ద్వారా నవరాత్రి ఉత్సవాలలో తెలిసి తెలియక ఏమైనా తప్పులు చేస్తే క్షమాపనార్ధం చేయడమే కాక ఈ హోమంతో ప్రాంతాలు సుభిక్షంగా ఉంటాయని పాడి పంటలు వర్ధిల్లుతాయని అన్నారు ఈ కార్యక్రమంలో బ్రహ్మశ్రీ గుడి రాధాకృష్ణమూర్తి తాటిపాముల దుర్గాప్రసాద్, కౌశిక్ శర్మ, నాని మరియు శ్రీ మహాలక్ష్మి గణపతి సేవా ట్రస్టు బాధ్యులతోపాటు సుమారు 500 మంది భక్తులు పాల్గొని తన్మయత్నం చెందారు.

# రైతు భరోసాను వెంటనే అమలు చేయాలి!




హసన్పర్తి, అక్టోబర్ 20, మేజర్ న్యూస్ (సూర్య): హసన్పర్తి మండల కేంద్రంలో జాతీయ రహదారిపై ఆదివారం భారత రాష్ట్ర సమితి రాష్ట్ర వర్కింగ్ ప్రెసిడెంట్ కల్వకుంట్ల తారకరామారావు పిలుపుమేరకు కాంగ్రెస్ ప్రభుత్వం రైతులకు ఇవ్వవలసిన వర్షాకాలపు రైతు భరోసా 15000 ఇవ్వకుండా ఎగగొట్టిన తీరును నిరసిస్తూ భారత రాష్ట్ర సమితి శ్రేణులు రాస్తారోకో చేపట్టడం జరిగింది. ఈ సందర్భంగా భారత రాష్ట్ర సమితి హసన్పర్తి మండల అధ్యక్షులు బండి రజని కుమార్ మాట్లాడుతూ.. కాంగ్రెస్ ప్రభుత్వం ఎన్నికల హామీలో భాగంగా ప్రభుత్వం అధికారంలోకి రాగానే రైతులకు అన్ని విధాలుగా అండగా ఉంటామని ప్రగల్భాలు పలికి, రైతు ఓట్లతో గద్దెనెక్కి, తీరా రైతులను విస్మరించడం విడ్డూరమన్నారు. ఈ ప్రభుత్వం రైతు భరోసా కింద 15 వేల రూపాయలు ఇస్తానని హామీ ఇచ్చిందో వెంటనే ఈ వర్షాకాలపు రైతు భరోసా క్రింద ఇవ్వవలసిన 15 వేల రూపాయలు వెంటనే అమలు చేయాలన్నారు. లేనిచో భారత రాష్ట్ర సమితి ఆధ్వర్యంలో రైతులందరినీ కూడగట్టి రానున్న రోజుల్లో పెద్ద ఎత్తున ఆందోళన కార్యక్రమాలు చేపట్టి, ప్రభుత్వానికి తగిన గుణపాఠం చెబుదామని హెచ్చరించారు. రాస్తారోకోతో ట్రాఫిక్కు తీవ్ర అంతరాయం కలిగింది. ఈ కార్యక్రమంలో భారత రాష్ట్ర సమితి 66 డివిజన్ అధ్యక్షుడు పావుశెట్టి శ్రీధర్, ఆత్మ మాజీ చైర్మన్ కందుకూరి చంద్రమోహన్, బీఆర్ఎస్ నాయకులు చాతల్ల వేణుగోపాల్, నద్దునూరి, నాగరాజు, దికొండ బిక్షపతి, సీతంపేట ఎం పి టి సి బండారి రజిత చేరాలు, జనగాం శరత్, బోడ యుగంధర్, రాకేష్, ప్రశాంత్ రెడ్డి, జన్ను కిషన్, నలిగేటి సాంబయ్య, వెలుసోజు రవి, ఇమ్మడి ఎల్ల స్వామి, బిల్లా రఘు రైతులు, నాయకులు కార్యకర్తలు పాల్గొన్నారు.

# పద్మశాలీలు రాజకీయంగా ఎదగాలి

## జిల్లా పద్మశాలి జర్నలిస్టులకు సన్మానం

## ఐక్యమత్యంతో పద్మశాలీలు ఎదగాలి

## సెకండ్ క్లాస్ మెజిస్ట్రేట్ గుర్రపు వీరస్వామి

హనుమకొండ ప్రతినిధి అక్టోబర్ 20 సూర్య న్యూస్ : పద్మశాలీలు ఐక్యమత్యంగా ఉండి రాజకీయంగా ఎదగాలని వరంగల్ కోర్ట్ సెకండ్ క్లాస్ మెజిస్ట్రేట్ గుర్రపు వీరస్వామి పిలుపునిచ్చారు. ఆదివారం కోడం రవి ప్రకాష్ అధ్యక్షతన పద్మశాలీల ఉద్యోగుల అభినందన సభ జరిగింది. పద్మశాలి ఉద్యోగుల సంఘం వరంగల్ జిల్లా శాఖ ఆధ్వర్యంలో అత్యంత వైభవోపేతంగా నిర్వహించారు. ఈ సభలో పదోన్నతులు పొందిన, పదవీ విరమణ పొందిన పద్మశాలి ఉద్యోగులను సన్మానించారు. అందులో భాగంగా పద్మశాలి వర్కింగ్ జర్నలిస్టుల సహకార పరపతి సంఘం సభ్యులకు శ్రీ మార్కండేయ చిత్రపటం అందజేసి పట్టు కండువాలతో సత్కరించారు. ఈ కార్యక్రమానికి పద్మశాలి ఉద్యోగుల సంఘం వరంగల్ జిల్లా అధ్యక్షులు కొడేం రవిప్రకాష్ అధ్యక్షత వహించిగా పద్మశాలి ఉద్యోగుల సంఘం రాష్ట్ర అధ్యక్షులు ఈగ వెంకటేశ్వర్లు, తెలంగాణ ప్రాంత పద్మశాలి సేవా సంఘం రాష్ట్ర ఉపాధ్యక్షులు గుండు ప్రభాకర్, వరంగల్ జిల్లా రెండవ అదనపు సివిల్ కోర్టు జడ్జి గుర్రపు వీరస్వామి, హన్మకొండ జిల్లా కలెక్టర్ కార్యాలయం అడ్మినిస్ట్రేటివ్ ఆఫీసర్ కుసుమ సత్యనారాయణ, గ్రేటర్ వరంగల్ ప్రెస్ క్లబ్ అధ్యక్షులు వేముల నాగరాజు, ఢింబాయ్ టీవీ సీఈవోతెలంగాణ ఆన్ లైన్ మీడియా వర్కింగ్





జర్నలిస్టుల అసోసియేషన్ రాష్ట్ర కోశాధికారి వేముల సదానందం నేత, టీయూడబ్ల్యూజే (ఐజేయూ)రాష్ట్ర ఉపాధ్యక్షుడు వల్లాల వెంకటరమణ, పద్మశాలి ఉద్యోగుల సంఘం రాష్ట్ర ఉపాధ్యక్షురాలు పిట్ట ఉమాదేవి సాక్షి జాతీయ దినపత్రిక సబ్ ఎడిటర్ రాచర్ల ఓంకార్, సీనియర్ జర్నలిస్టులు అలువాల సదాశివుడు, వడిచర్ల శ్రీనివాస్, చెరుకు వేణుప్రసాద్, బండారి ప్రమోద్, ఆడెపు రాజన్ బాబు, నామని శ్రీకిషన్, తౌటు కావేశ్వర్, దాసరి ధనుంజయ, బత్తుల సత్యం తదితరులు పాల్గొన్నారు. ఈ సందర్భంగా వక్తలు మాట్లాడుతూ తెలంగాణ ప్రాంత పద్మశాలి సేవా సంఘానికి అనుబంధంగా మూడు దశాబ్దాల క్రితం పద్మశాలి అఫిషియల్స్ మరియు ప్రొఫెషనల్స్ అసోసియేషన్ (పోపా) శాఖ ఉండేదని, అయితే ఆయా రంగాలలో సభ్యుల సంఖ్య గణనీయంగా పెరుగడంతో పోపా కు అనుబంధంగా సంఘాలు ఏర్పడ్డాయని అన్నారు.పద్మశాలి ప్రభుత్వ ఉద్యోగులు,పద్మశాలి న్యాయవాదులు, పద్మశాలి జర్నలిస్టులు, పద్మశాలి సహకార పరపతి సంఘాలు, పద్మశాలి విశ్రాంత ఉద్యోగుల సంఘాలు ఏర్పాటు చేసుకొని పరస్పర సహకారంతో సేవా కార్యక్రమాలు నిర్వహించుకోవడం అభినందనీయమని కొనియాడారు. అన్ని రంగాల్లో ప్రాతినిధ్యం వహిస్తున్న పద్మశాలి సామాజిక వర్గం రాజకీయాలలో వెనకబడి ఉండటం ఒకింత బాధాకరమని, త్వరలో జరుగబోయే స్థానిక సంస్థల ఎన్నికలలో ఇతర బీసీ వర్గాల సహకారం తీసుకుని పద్మశాలీలు తమ సత్తా చాటాలని వక్తలు పిలుపునిచ్చారు, అట్టడుగున ఉన్న పద్మశాలి సామాజిక వర్గాలకు చేదోడు వాదోడుగా ఆర్థికంగా ఎదిగినా వారు ఆదుకోవాల్సిన అవసరం ఉందని వక్తలు అన్నారు.



## పేకాట రాయుళ్ళ అరెస్ట్

## దొరికిన వారిలో భాజపా, భారాస నాయకులు



నర్సంపేట అక్టోబర్ 20 మేజర్ న్యూస్ (సూర్య):పట్టణంలోని సర్వాపురంలో పేకాట ఆడుతున్నారనే విశ్వసనీయ సమాచారం మేరకు స్థానిక మున్సిపల్ వైస్ చైర్మన్ మునిగాల వెంకటరెడ్డి ఇంట్లో ఆదివారం పోలీసులు దాడి చేసి 10 మంది ని అరెస్ట్ చేసినట్లు పోలీసులు తెలిపారు. అరెస్ట్ వారిలో స్థానిక మున్సిపల్ వైస్ చైర్మన్ మునిగాల వెంకటరెడ్డి,పట్టణ బిజేపి అధ్యక్షుడు ,కౌన్సిలర్ శీలం రాంబాబు,ముత్తోజీ పేట మాజీ సర్పంచ్ గోలి శ్రీనివాస్ ,నర్సంపేట మాజీ జడ్పీటీసీ కోమండ్ల జయమ్మ భర్త కోమండ్ల గోపాల్ రెడ్డి,సాగర్ రెడ్డి,చిలువేరు శ్రీనివాస్ ,కోమండ్ల కర్ణాకర్ రెడ్డి,పేరాలసమ్మారావు ,వేణుముద్దల దేవేందర్,నంద్యాల సురేష్ రెడ్డి లను అరెస్ట్ చేసి వారి వద్ద రూ.33360 లను,9 మొబైల్ ఫోన్ల ను,కార్డులను స్వాధీనం. చేసుకున్నట్లు ఎస్ ఐ లు గూడ అరుణ్ కుమార్,రవికుమార్ లు తెలిపారు.ఈ కార్యక్రమంలో పోలీస్ సిబ్బంది పాల్గొన్నారు.

## నమ్మి వెంట నడిచిన కాంగ్రెస్ పార్టీ కార్యకర్తలపై విషం చిమ్ముతున్న వర్ధన్నపేట ఎమ్మెల్యే కె ఆర్ నాగరాజు

### టీపీసీసీ గీత సెల్ సెక్రటరీ రావుల వెంకట రమేష్ గౌడ్



వర్ధన్నపేట అక్టోబర్ 20(మేజర్ న్యూస్ సూర్య): వర్ధన్నపేట ని యోజకవ ర్గంలో ఎమ్మెల్యే కె ఆర్ నాగ రాజు గెలుపు కోసం అహర్నిశలు కష్టపడ్డ కాంగ్రెస్ పార్టీ కార్య కర్తలపై వర్ధన్నపేట ఎమ్మెల్యే కేఆర్ నాగ రాజు విషం చిమ్ముతు న్నారని టీపీసీసీ గీత సెల్ సెక్రటరీ రావుల వెంకట రమేష్ గౌడ్ ఆరోపించారు. కనీసం తనను నమ్ముకుని వెంట నడిచిన కాంగ్రెస్ పార్టీ కార్యకర్తలను నాయకులను అనుచరులను పట్టించుకోవడం లేదని ఎమ్మెల్యే కార్యాలయానికి వెళ్లి సమస్యలు చెప్పుకుంటే సీనియర్ కాంగ్రెస్ పార్టీ నాయకులను ఎవరు మీరు అని ఎమ్మెల్యే కే ఆర్ నాగరాజు ప్రశ్నించడం ఎంతవరకు సబబు ఎమ్మెల్యే జవాబు చెప్పాలన్నారు. కష్టాల్లో ఉన్న కార్యకర్తలు ఫోన్ చేస్తే కనీసం ఫోన్ లో కూడా అందుబాటులో ఉండకపోవడంతో కాంగ్రెస్ పార్టీ కార్యకర్తలు నిరుత్సాహానికి గురవుతున్నారు అన్నారు వర్ధన్నపేట ఎమ్మెల్యే కేఆర్ నాగరాజు పీ ఏ అనిల్ షాడో ఎమ్మెల్యే లాగా ప్రవర్తిస్తు సీనియర్ కాంగ్రెస్ పార్టీ కార్యకర్తలకు సమాచారం ఇవ్వకుండా ప్రోటోకాల్ పాటించకుండా కాంగ్రెస్ పార్టీ కార్యకర్తలను నాయకులను అనుచరులను భయభ్రాంతులకు గురి చేస్తున్నారన్నారు పార్టీ కార్యక్రమాలకు మరియు ఇందిరమ్మ కమిటీలకు ఎలాంటి సమాచారం ఇవ్వకుండా సీనియర్ కాంగ్రెస్ పార్టీ నాయకుల మనోధైర్యం దెబ్బతీసే విధంగా వర్ధన్నపేట ఎమ్మెల్యే కేఆర్ నాగరాజు ప్రవర్తిస్తున్నారని ఆరోపించారు ఇట్టి విషయమై త్వరలో పిసిసి అధ్యక్షులు మహేష్ కుమార్ గౌడ్ కి సీఎం రేవంత్ రెడ్డిని కలిసి అవిశ్రాంతంగా కాంగ్రెస్ పార్టీని అధికారంలోకి తీసుకురావడం కోసం కష్టపడ్డ కాంగ్రెస్ పార్టీ కార్యకర్తల నాయకుల ఇబ్బందులను తెలియజేస్తానని వెంకట రమేష్ గౌడ్ తెలిపారు.

# రైతుల జీవితాలతో ఆడుకుంటున్న
# కాంగ్రెస్ ప్రభుత్వం



## రైతులకు ఇచ్చిన హామీలను వెంటనే నెరవేర్చాలి

## కాంగ్రెస్ రైతు భరోసా ఎగవేత పై

## బీఆర్ఎస్ పార్టీ ఆధ్వర్యంలో రాస్తారోకో

పరకాల, అక్టోబర్ 20, మేజర్ న్యూస్: తెలంగాణ రైతులకు ఖరీఫ్ పంటకు సంబంధించిన రైతు భరోసా పైసలు ఇవ్వకుండా కాంగ్రెస్ ప్రభుత్వం మోసం చేసిం దని కాంగ్రెస్ రైతు భరోసా ఎగవేత ను నిరసిస్తూ ఆదివారం పరకాల బస్టాండ్ కూడలి వద్ద బీఆర్ఎస్ పట్టణ, మండల పార్టీ ఆధ్వర్యంలో రాస్తారోకో నిర్వహిం చారు. ఈ సందర్భంగా బీఆర్ఎస్ నేతలు మాట్లాడుతూ రైతు భరోసా పై కాంగ్రెస్ ప్రభుత్వం చేసిన మోసానికి బీఆర్ఎస్ పార్టీ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్ పిలుపు మేరకు పరకాలలో రైతుల పక్షాన నిరసన కార్యక్రమం నిర్వ హించినట్లు తెలిపారు. వ్యవసాయానికి పెట్టుబడి సాయం కింద రైతు బంధు ఇవ్వలేదని, రాష్ట్రంలో సీఎం రేవంత్ రెడ్డి ప్రజా వ్యతిరేక పాలన కొనసా గిస్తున్నా రని తెలిపారు. కార్యక్రమంలో మాజీ ఏఎంసి చైర్మన్ బండి సారంగ పాణి, మండల పార్టీ అధ్యక్షులు చింతిరెడ్డి మధుసూదన్ రెడ్డి , వైస్ చైర్మన్ రేగూరి విజ యపాల్ రెడ్డి, పట్టణ మహిళా అధ్యక్షురాలు గంట కళావతి, బీఆర్ఎస్ పార్టీ ప్రజా ప్రతినిధులు, నాయకులు, మహిళలు, యూత్ నాయకులు తదితరులు పాల్గొన్నారు.



## పైపు లైన్ లీకేజీతో

# మంచినీరు వృధా

వరంగల్ ప్రతినిధి అక్టోబర్20 మేజర్ న్యూస్(సూర్య): వరంగల్ నగరంలో సాకరాసికుంట మెయిన్ రోడ్డు వద్ద మంచి నీటి సరఫరాకు సంబంధించిన ప్రధాన పైపు లైన్ లీకేజీ కావడం తో రోడ్డుపై నీరు వృధా పోవడం జరిగింది.నాణ్యత లోపం వలన మంచినీటి పైపు లీకేజీ తో గ్రేటర్ వరంగల్ 34వ డివిజన్ లోని సాకరాసికుంట మెయిన్ రోడ్డు నుండి శివనగర్ ప్రాంతానికి పోయే మోరి వరకు అధివారం తెల్లవారు జామున రోడ్డంత జలమయం అయింది.దీనితో గ్రేటర్ వరంగల్ ప్రాంతంలో ఉన్న ముఖ్య మైన ప్రాంతాలకు వెళ్లే మంచి నీటి సరఫర పైపు లైన్ ప్రధాన మైనది కావడం తో శివనగర్, రంగశాయిపేట,ఉర్స్ కరీమాబాద్,మిల్స్ కాలనీ,చింతల్ ఏరియా,తిమ్మాపూర్, మామునూర్ ప్రాంతాలకు మంచినీటి సరఫర కు అంతరాయం ఏర్పాడే అవకాశం ఉంది.

### నేడు నీటి సరఫరా బంద్

గ్రేటర్ వరంగల్ సాకరాసికుంట ప్రాంతంలో ప్రధాన పైప్ లైన్ కు ఏర్పడ్డ లీకేజ్ కు మరమ్మతుల పనులు కొనసాగుతున్నందున అట్టి పరిధిలోని ప్రాంతాలైన శివనగర్ ఆర్ఎస్ నగర్,ఎంఎస్ నగర్ చింతల్,మిల్స్ కాలనీ, సాకరాసికుంట,ఎన్ ఎస్ నగర్ ప్రాంతాలలో నేడు (సోమవారం) నీటి సరఫరా ఉండదని,కావున ఆ ప్రాంత వాసులు గమనించి సహకరించాలని బల్దియా ఈ ఈ శ్రీరామోజు శ్రీనివాస్ నేడొక ప్రకటనలో తెలిపారు.

# రైతుల సంక్షేమమే కాంగ్రెస్ ప్రభుత్వ ధ్యేయం

## ధనిక రాష్ట్రాన్ని కమిషన్ల కోసం
## అప్పుల రాష్ట్రంగా మార్చిన ఘనత బీఆర్ఎస్ ది

## 18 వేల కోట్ల నిధులతో ఏకకాలంలో రెండు లక్షల
## రుణమాఫీ చేసిన ఘనత కాంగ్రెస్ ప్రభుత్వానిది

## కిరాయి మనుషులను తీసుకవచ్చి ధర్నాలు చేస్తున్నారు

## 10 సంవత్సర కాలంలో అన్ని వర్గాలను మోసం చేసిన
## బీఆర్ఎస్ ప్రభుత్వం

## టిఆర్ఎస్ పార్టీ భూస్థాపితం కావడం ఖాయం
## మాజీ ఎమ్మెల్యే మొలుగూరి బిక్షపతి



పరకాల ,అక్టోబర్ 20, మేజర్ న్యూస్ (సూర్య): రైతుల సంక్షేమమే ధ్యేయంగా పనిచేస్తున్న కాంగ్రెస్ ప్రజా ప్రభుత్వం రైతు భరోసాను కచ్చితంగా అమలు చేస్తుందని మాజీ ఎమ్మెల్యే మొలుగూరి బిక్షపతి తెలిపారు.ఆదివారం పరకాల పట్టణంలోని ఎమ్మెల్యే క్యాంప్ కార్యాలయంలో కాంగ్రెస్ పార్టీ ఆధ్వర్యంలో జరిగిన మీడియా సమావేశంలో పరకాల పట్టణ అధ్యక్షుడు కొయ్యడ శ్రీనివాస్ , మండల పార్టీ అధ్యక్షుడు కట్కూరి దేవేందర్ రెడ్డిలతో కలిసి ప్రెస్ మీట్ నిర్వహించారు. ఈ సందర్భంగా మాజీ ఎమ్మెల్యే మొలుగూరి మాట్లాడుతూ బిఆర్ఎస్ నాయకులు రైతుల పేరు చెప్పి ఎన్నికల్లో లబ్ధి పొందడం కోసం పాకులాడుతున్నారని విమర్శించారు. గత ప్రభుత్వం సాగు చేయని భూములకు, గుట్టలకు ,రియల్ ఎస్టేట్ వ్యాపారులకు రైతుబంధు నిధులను రాష్ట్ర ఖజానా నుంచి దోచిపెట్టిందని తెలిపారు. ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి నాయకత్వంలోని కాంగ్రెస్ ప్రజా ప్రభుత్వం నిజమైన రైతులకు లబ్ధి చేకురాలని ఉద్దేశంతో కమిటీ నియమించిందని, ఆ నివేదిక రాగానే కచ్చితంగా రైతు భరోసా నిధులను రైతులకు ప్రభుత్వం అందజేస్తుందని తెలిపారు. రైతులకు ఏకకాలంలో ప్రభుత్వం రుణమాఫీ చేసినందున దీన్ని ఓర్వలేని బిఆర్ఎస్ నాయకులు ఆరోపణలు చేస్తున్నారని తెలిపారు. గత పది సంవత్సరాల లో ఏనాడు రైతుల గురించి గత బిఆర్ఎస్ ప్రభుత్వం ఆలోచించిన పాపాన పోలేదని రుణమాఫీ పేరు చెప్పి రెండవసారి



అధికారంలోకి వచ్చిౌదని, కానీ నేడు కాంగ్రెస్ ప్రభుత్వం ఏకకాలంలో రెండు లక్షల రూపాయల రైతుల రుణాలను మాఫీ చేసిందని చెప్పారు. ఈ సీజన్ నుండే సన్న వడ్లకు 500 రూపాయలు బోనస్ ప్రకటించిందని పేర్కొన్నారు. దేశంలో రైతుల గురించి ఆలోచించే పార్టీ ఒక కాంగ్రెస్ పార్టీ మాత్రమేనని, రైతులు కాంగ్రెస్ ప్రభుత్వం పట్ల విశ్వాసంతో ఉన్నారని తెలిపారు. రైతుల కోసం పంటల బీమా పథకంలో ప్రీమియం రైతుల తరపున ప్రభుత్వమే చెల్లించి పంట బీమా చేసి నష్టపోయిన రైతులకు పంట బీమా వచ్చేలా చర్యలు చేపడుతుందని తెలిపారు. ఈ కార్యక్రమంలో పరకాల మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు కటుక్కూరి దేవేందర్ రెడ్డి, నడికూడ మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు బుర్ర దేవేందర్ గౌడ్, కౌన్సిలర్లు పంచగిరి జయ్యమ్మ, మడికొండ సంపత్,మాజీ ఎంపీపీ ఒంటెరు రాంమూర్తి, మరియు సీనియర్ కాంగ్రెస్ సభ్యులు చిన్నల గౌనాద్, కొలుగురి రాజేశ్వరరావు, గోల్కొండ సదానందం, చందుపట్ల రాఘవరెడ్డి, శ్రీశైలం, జాఫర్ రిజివి, ఇర్ల చిన్ని, మంద నాగరాజు, గుట్ట రమేష్,మరియు నాయకులు కార్యకర్తలు పాల్గొన్నారు.

## జిటిఏ ఎమ్మెల్సీ అభ్యర్థిగా డాక్టర్ దుర్గం రవి



వరంగల్ అక్టోబర్ 20 మేజర్ న్యూస్ (సూర్య): తెలంగాణ శాసన మండలి ఉపాధ్యాయ ఎమ్మెల్సీ జిటిఏ అభ్యర్థి గా ప్రభుత్వ ఉపాధ్యాయ సంఘం నుండి వరంగల్ ఖమ్మం నల్గొండ నియోజక వర్గం నుండి డా.దుర్గం రవి ని ఏకగ్రీ వంగా ఎన్నుకున్నట్లు ఉపా ధ్యాయ సంఘం రాష్ట్ర కౌన్సిల్ సమావేశం,రాష్ట్ర నాయకత్వం తిర్మణించినట్లు రాష్ట్ర అధ్యక్షులు కాసం ప్రభాకర్ తెలిపారు. డా .దుర్గం రవికి ప్రభుత్వ ఉపాధ్యాయులు అందరు సంఘీభావం తెలుపి గెలిపించాలని పిలుపునిచ్చారు.వరంగల్ హనుమ కొండ జిల్లాలు సంపూర్ణ మద్దతు ప్రకటించినట్లు ఆయన పేర్కొన్నారు. అనంతం ఎమ్మెల్సీ అభ్యర్థి డాక్టర్ దుర్గం రవి మాట్లాడుతూ ప్రభుత్వ ఉపాధ్యాయ ప్రతినిధిగా శాసన మండలిలో ఉపాద్యాయ సమస్యల పై పోరాడుతానని, వారికి అండగా ఉంటానని అన్నారు.ఈ సమావేశం లో ఉమ్మడి జిల్లా బాధ్యులు ,రాష్ట్ర అధ్యక్షులు కాసం ప్రభాకర్,ప్రధాన కార్యదర్శి మేరోజు బ్రహ్మా చారి,వరంగల్ హన్మకొండ జిల్లా అధ్యక్షులు తాళ్లపెల్లి ప్రకాష్ గౌడ్ ,గుజ్జ వెంకటేశం,రాష్ట్ర నాయకులు పాల్గొన్నారు.

## చల్లా కానుకలు అందజేసిన కార్పొరేటర్



గీసుగొండ అక్టోబర్ 20 మేజర్ న్యూస్ (సూర్య): వరంగల్ మహానగర పాలక సంస్థ 16వ డివిజన్ పరిధిలోని పలు శుభకార్యాలకు స్థానిక కార్పొరేటర్ సుంకరి మనీషా శివకుమార్ హాజరై వారి కుటుంబ సభ్యులకు శుభాకాంక్షలు తెలిపి చల్లా కానుకలు అందజేశారు. కార్యక్రమంలో బి.ఆర్.యస్ నాయకులు పాల్గొన్నారు.

# సంఘ సేవలకులు ధర్మం వైపు నడవాలి

ఏటూరునాగారం. అక్టోబర్ 20. మేజర్ న్యూస్ సూర్య: రాష్ట్రీయ స్వయం సేవక్ సంఘ నాయకులు (ఆర్ఎస్ఎస్) ధర్మం వైపు నడవాలని ఉమ్మడి వరంగల్ జిల్లా ఆర్ఎస్ఎస్ కార్యవాహక్ ప్రొఫెసర్ గద్దె రమేష్ అన్నారు. ఆర్ఎస్ఎస్ శతాబ్ది సంవత్సరంలో అడుగుపెట్టిన సందర్భంగా మండలశాఖ ఆధ్వర్యంల ఆదివారం ఓడవాడ నుంచి బస్టాండ్ వరకు కర్రసేవకుల ర్యాలీ నిర్వహించారు.





అనంతరం రామాలయం ఆవరణలో ఏర్పాటు చేసిన సమావేశంలో రమేష్ మాట్లాడారు. సంఘం యొక్క నియమాలను పాటిస్తూ దేశాన్ని ముందుకు తీసుకపోవాలన్నారు. దేశ రక్షణ కోసం పాటుపడాలన్నారు. కార్యక్రమంలో జిల్లా, మండలాల కరసేవకులు, గ్రామస్తులు, యువత పాల్గొన్నారు.

# పేద కుటుంభంలో వికసించిన సౌజన్య

బచ్చన్నపేట అక్టోబర్ 20 (మేజర్ న్యూస్ సూర్య): పేద కుటుంభం లో వికసించిన కుసుమం తేలుకంటి సౌజన్య ఆని గ్రామ పంచాయతీ ఉద్యోగుల జేఏసీ జిల్లా నాయకులు కొమురెల్లి శ్రీనివాస్ అన్నారు. ఆదివారం మండలం లోని అలింపూర్ గ్రామ తోటి ఉద్యోగి కారోబార్ మురళి చిన్న కుమార్తె 2024 ఢీఛి లో నెల రోజులు ఇంట్లోనే చదివి ప్రభుత్వ ఉపాధ్యాయురాలిగా జాబ్ సాధించినందుకు గాను ఆమెను మరియు ఆమె తండ్రి మురళి ని ఘనంగా శాలువా తో సన్మానం చేసారు ఈ సందర్భంగా మాట్లాడుతూ కారోబార్ గా తక్కువ వేతనమ్ తో కుటుంబాన్ని వెళ్ళదీస్తూ ముగ్గురు కుమార్తెలు ఒక కుమారుడిని చదివించి పలువురికి ఆదర్శౌగా నిలిచారాని అన్నారు .స్పెషల్ ఏడ్యూకేషన్ లో ఎస్ జి టి ఉద్యోగం పొందిన సౌజన్య గవర్నమెంట్ స్కూల్ పిల్లలకు నాణ్యమైన విద్య అందించాలని కోరారు. జనగామ జిల్లాలోనే 4 వ ర్యాంకు సాధించి అటు ఉరుకు. ఇటు తల్లి తండ్రులకు మంచి పేరు తెచ్చిందాన్నారు. చదువుకు. ఉద్యోగానికి పేదరికం అడ్డురాదని నిరూపించిందన్నారు.. కార్యక్రమం లో కారోబార్లు కొండ లలిత. గొల్లపల్లి బాబూగౌడ్. ముక్క నాగయ్య. గుజ్జుక శ్రీనివాస్. వనం చంద్ర శేఖర్. కాళ్ళ ప్రభాకర్. టేకులపల్లి రాజు. శ్రీనివాస్. సురేష్ పాల్గొన్నారు.



# తాడిచెట్టును కూల్చిన కందుల దామోదర్ రెడ్డిని అరెస్టు చేయాలి

### తాడిచెట్టు కూల్చిన జెసిపి పై కేసు నమోదు చేయాలి

### కల్లుగీత కార్మిక సంఘం

### రాష్ట్ర సహాయక కార్యదర్శి గుణగంటి మోహన్

నర్సింహుల పేట అక్టోబర్ 20 సూర్య మేజర్ న్యూస్: తాడి చెట్టును కోల్చిన కందుల దామోదర్ రెడ్డిని అరెస్టు చేయాలి, తాడిచెట్టు కూల్చిన జెసిపి పై కేసు నమోదు చేయాలి, కల్లుగీత కార్మిక సంఘం సహాయ కార్యదర్శి గుణగంటి మోహన్. ఆదివారం మండలంలోని బొజ్జన్నపేట గౌడ సంఘం సభ్యులము తమకు తెలియజేయు విషయం ఏమనగా మాకు మా గ్రామంలో కందుల దామోదర్ రెడ్డి తండ్రి వీరయ్య వయసు 50సంవత్సరములు గ్రామం బొజ్జన్నపేట మండలం నర్సింహులపేట, జిల్లా మహబూబాబాద్, కందుల దామోదర్ రెడ్డి ఖాళీ స్థలంలో తాడిచెట్టు ఉన్నది మేము గత 30 సంవత్సరం నుండి మా గౌడ సంఘ సభ్యులము ఆ చెట్టు నుండి కల్లు తీస్తున్నాము ఆ చెట్టు మా గౌడ సంఘానికిసంబంధించినది గత 15 రోజుల క్రితం కందుల దామోదర్రెడ్డి సాయంత్రం 6 గంటల సమయంలో మా గౌడ సంఘానికి మరియు అధ్యక్షునికి ఎలాంటి సమాచారం ఇవ్వకుండా ఖీఖ262764 నెంబర్ గల జెసిబి తో తాడిచెట్టును పీకించినాడు ఈవిషయం మరుసటి రోజు మాకు తెలిసి అడుగగా వారు ఆరోజున మాకు ఎలాంటిసమాధానం చెప్పలేదు మాకు ఎలాంటి సమాధానం చెప్పకపోవడంతో ఈ విషయం మాగ్రామ గౌడ సంఘం పెద్ద మనుషులకు ఫిర్యాదు చేసినాము ఈరోజు 8/10/2024 ఉదయం 9 గంటలసమయంలో మా గ్రామ పెద్దమనుషులు కందుల దామోదర్ రెడ్డి మరియు జెసిబి ఓనర్ నలమాస రాజు తండ్రి సమ్మయ్య వయసు 32 సంవత్సరములు గ్రామం బొజ్జన్నపేట వారినిపిలిపించి అడగగా వారు పెద్దమనుషుల సమక్షంలో మీరు ఏం చేసుకుంటారో చేసుకోండి అని అన్నారు కావున దయచేసి వారిద్దరిపై చట్టరీత్యా చర్య తీసుకొని మాకు న్యాయం చేయగలరని మనవి ఈ కార్యక్రమంలో గౌడ సంఘం నాయకులు మెరుగుకృష్ణ. పెద్ద వెంకన్న, బత్తిని ఏకాంబరం, రాంపెల్లి రమేష్, గాడి పెళ్లి శ్రీను, మార్క రమేష్,గాడి పెళ్లి వీరన్న, మెరుగు రవి, మెరుగుశ్రీను, మెరుగు వెంకన్న, నాల మాస మల్లయ్య, మీరు వెంకన్న, మెరుగు నాగేష్ తో పాటు ఈ కార్యక్రమంలో గౌడ సంఘం సభ్యులు నాయకులు పాల్గొన్నారు.



# జీవో 29ను రద్దు చేయాలి

### కేంద్ర ప్రభుత్వ ఉద్యోగాల భర్తీ పై బీజేపీ స్పందించాలి

### సిపిఎం జిల్లా కార్యదర్శి బందు సాయిలు



భూపాలపల్లి రూరల్ అక్టోబర్ 20 మేజర్ న్యూస్ సూర్య: గ్రూప్-1 మెయిన్స్ పరీక్షలను 55 జీవో ప్రకారం నిర్వహించాలని కోరుతూ ఆందోళన చేస్తున్న అభ్యర్థులపై లాఠీచార్జీ చేయడం హేయమైన చర్య ని సీపీఐ (ఐ )భూపాలపల్లి జిల్లా కార్యదర్శి బందు సాయిలు అన్నారు. ఆదివారం జిల్లా కేంద్రం లోని సీపీఎం కార్యాలయం ఏర్పాటు చేసిన జిల్లా కమిటీ సమావేశంలో ఆయన పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ప్రస్తుతం రాష్ట్ర ప్రభుత్వం అవలంబిస్తున్న 29 జీవో ప్రకారం జనరల్ కోటాలో ఎంపికైనరిజర్వ్ అభ్యర్థిని జనరల్ కోటాలో పరిగణించకుండా రిజర్వ్ కోటాలోపరిగణించడం వల్ల ఇతర రిజర్వ్డ్ అభ్యర్థులు నష్టపోయే ప్రమాదముందని తెలిపారు. కావున 29 జీవోను రద్దు చేసి గ్రూప్-1 మెయిన్స్ పరీక్షలునిర్వహించాలని ఆయన డిమాండ్ చేశారు. అదేవిధంగా యూపీఎస్సీతరహాలోనే ప్రిలిమ్స్ హాల్ టికెట్ నెంబర్లను ఆన్సర్ బుక్లెట్లపై ముద్రించి అభ్యర్థులకు మెయిన్స్ పరీక్షలను నిర్వహించాలని కోరారు. ఈ సమస్యల పరిష్కారానికి పోరాటం చేస్తున్న అభ్యర్థులపై లాఠీచార్జీ చేయడం సరైంది కాదని తెలిపారు. రాష్ట్ర ప్రభుత్వం తక్షణమే అభ్యర్థులతో చర్చలు జరిపి సమస్యను పరిష్కరించాలని రాష్ట్ర ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు.

## గంజాయి తరలిస్తున్న వ్యక్తి అరెస్ట్

గీసుగొండ అక్టోబర్ 20 మేజర్ న్యూస్ (సూర్య): గొర్రెకుంట క్రాస్ రోడ్ వద్ద గీసుగొండ ఎస్.ఐ కే.కుమార్ పోలీస్ సిబ్బందితో కలసి వాహనాలు తనిఖీ చేస్తుండగా ఒక వ్యక్తి తెల్లని ప్లాస్టిక్ బ్యాగ్ తో అనుమానాస్పదంగా కనిపించడంతో పోలీసులు ఆవ్యక్తిని తనిఖీ చేయగా అతని వద్ద నాలుగు కిలోల గంజాయి లభ్యమైనట్లు సీఐ ఏ.మహేందర్ తెలిపారు.దాని విలువ సుమారు లక్ష రూపాయలు ఉంటుందని,గంజాయి నీ సీజ్ చేసి, నిందితుడి పై కేసు నమోదు చేసినట్లు సీఐ తెలిపారు.నిందితుడు నాగుల విజయ్ కీర్తినగర్ కాలనీ గొర్రెకుంటకు చెందిన వ్యక్తిగా పోలీసులు ధ్రువీకరించారు.

## చట్టాలపై అవగాహన కల్పించేందుకే 'కమ్యూనిటీ కాంటాక్ట్ ప్రోగ్రాం'

### ఎస్ఐ దాసరి సుధాకర్



భూపాలపల్లి రూరల్ అక్టోబర్ 20 మేజర్ న్యూస్ సూర్య: చట్టాలపై అవగాహన కల్పించేందుకే 'కమ్యూనిటీ కాంటాక్ట్ ప్రోగ్రాం'నిర్వహించడం జరుగుతుందని భూపాలపల్లి పట్టణ సబ్ ఇన్స్పెక్టర్ ఆఫ్ పోలీస్ దాసరి సుధాకర్ అన్నారు. ఆదివారం దూదేకులపల్లి గ్రామ శివారులో గల గోత్తి కోయగూడెంలో ఎస్సై దాసరి సుధాకర్ , సివిల్ అండ్ స్పెషల్ పార్టీ బృందాలు కమ్యూనిటీ కాంటాక్ట్ ప్రోగ్రాం నిర్వహించి గుత్తి కోయ ప్రజల సాధక ,బాధకాలను తెలుసుకున్నారు. గ్రామంలో ఎవరైనా కొత్తగా వచ్చారో లేదో అడిగి తెలుసుకున్నారు.గుత్తి కోయ ప్రజల పూర్తి వివరాలు సేకరించారు. ఎవరైనా అనుమహదాస్పదంగా గుర్తు తెలియని వ్యక్తులు కొత్తగా కనిపించినట్లయితే వారి సమాచారం పోలీసులకు తెలియజేయాలని కోరారు. మావోయిస్టులకు మావోయిస్టు భావజాలానికి కాలం చెల్లిందని వారికి ఎవరైనా సహకరిస్తే వారిపై చట్టరీత్యా చర్యలు తీసుకుంటామని హెచ్చరించారు.

# గ్రామీణ ప్రాంతాల అభివృద్ధే ప్రభుత్వ లక్ష్యం



### మౌలిక వసతుల కల్పనకు ప్రత్యేక కృషి

### భూపాలపల్లి ఎమ్మెల్యే గండ్ర సత్యనారాయణ రావు

### పలు అభివృద్ధి పనులకు శంకుస్థాపన



గణపురం అక్టోబర్ 20 మేజర్ న్యూస్ సూర్య: గ్రామీణ ప్రాంతాల అభివృద్ధే ప్రభుత్వ లక్ష్యమని మౌలిక వసతుల కల్పనకు ప్రత్యేక కృషి చేస్తామని భూపాలపల్లి ఎమ్మెల్యే గండ్ర సత్యనారాయణ రావు అన్నారు. ఆదివారం మండలంలోని ధర్మ రావు పేట నుండి నగరంపల్లి మీదుగా అప్పయ్య పల్లె వరకు రూ. 4 కోట్లతో రోడ్డు నిర్మాణానికి లక్ష్మారెడ్డి పల్లి గ్రామంలోరూ 25 లక్షలతో గ్రామపంచాయతీ భవన నిర్మాణానికి శంకుస్థాపన చేశారు అనంతరం ఆయన మాట్లాడుతూ అన్ని గ్రామాలను అభివృద్ధి చేస్తామని అంతర్గత రోడ్ల నిర్మాణానికి కృషి చేస్తామని ఎమ్మెల్యే అన్నారు. ఈ సందర్భంగా ఇటీవల ఇరిగేషన్ శాఖలో ఏఈఈ గా ఉద్యోగం పొందిన కాంతాల రాజశేఖర్ రెడ్డి,డీఎస్సీ లో టీచరుగా ఉద్యోగం పొందిన పెంచాల మౌనిక రమేష్ లను ఘనంగా సన్మానించారు.ఈ కార్యక్రమంలో మాజీ సర్పంచ్ ఒద్దుల విజయ అశోక్ రెడ్డి,కాంగ్రెస్ పార్టీ గ్రామ కమిటీ అధ్యక్షులు వీరమల్ల సంపత్ రెడ్డి,మాజీ ఉపసర్పంచ్ మొలుగూరి రాజు,కాంతాల జైపాల్ రెడ్డి,బీసీ సెల్ అధ్యక్షులు మేడిపల్లి రాజు,ఒద్దుల సంజీవరెడ్డి ఒద్దుల వాసుదేవరెడ్డి,రాంరెడ్డి, లక్ష్మారెడ్డి, రేపూరి ఆదిరెడ్డి, గుడిపాటి చెంద్రారెడ్డి,ఎక్కటి శ్యామలాదేవి,మొగిలి శంకర్ ,గాదె వీరయ్య,రమేష్, సన్యాసి,మల్లయ్య గ్రామస్థులు పాల్గొన్నారు.

# రైతాంగాన్ని నట్టేట ముంచిన కాంగ్రెస్ ప్రభుత్వం

### ఇచ్చిన మాట ప్రకారం వానాకాలం రైతుబంధు విడుదల చేయాలి

### టిఆర్ఎస్ మండల పార్టీ అధ్యక్షులు మోతె కర్ణాకర్ రెడ్డి

గణపురం అక్టోబర్ 20 మేజర్ న్యూస్ సూర్య: కాంగ్రెస్ ప్రభుత్వం రైతాంగాన్ని నట్టేట ముంచిందని వానాకాలం రైతు బంధు నిధులు విడుదల చేయడంలో జాప్యం చేస్తూ,నిన్న వ్యవసాయ శాఖ మంత్రి తుమ్మల నాగేశ్వర రావు ప్రకటన వల్ల రైతులకు నష్టం జరుగుతుందని ఆదివారం గణపురం మండల కేంద్రంలో ప్రభుత్వ వైఖరికి నిరసనగా టిఆర్ఎస్ మండల శాఖ ఆధ్వర్యంలో నిరసన వ్యక్తం చేశారు., రాష్ట్ర బి ఆర్ఎస్ పార్టీ కార్యనిర్వహక అధ్యక్షులు కల్వకుంట్ల తారక రామారావు పిలుపు మేరకు భూపాలపల్లి మాజీ ఎమ్మెల్యే గండ్ర వెంకటరమణారెడ్డి,జిల్లా అధ్యక్షులు గండ్ర జ్యోతి ఆదేశాలతో గణపురం మండల కేంద్రంలో బిఆర్ఎస్ పార్టీ అధ్యక్షులు మోతే కర్ణాకర్ రెడ్డి ఆధ్వర్యంలో భారీ ధర్నా నిర్వహించారు.ఈ సందర్భంగా మాజీ మార్కెట్ కమిటీ చైర్మన్ లక్ష్మీనరసింహ రావు మాట్లాడుతూ ప్రభుత్వం రాష్ట్ర రైతులకు శాపంగా మారిందని, రైతులకు రుణాలు మాఫీ చేయడంలో ప్రభుత్వం పూర్తిగా విఫలమైందని, తాజాగా రైతు బంధు విషయంలో మంత్రి తుమ్మల నాగేశ్వరరావు వాక్యాలు రైతులను నట్టేట ముంచే విధంగా ఉన్నాయని అన్నారు.ఇప్పటికైనా ప్రభుత్వం రైతులకు వానాకాలం పంట రైతు బంధు నిధులు విడుదల చేయాలని, రైతులకు ఋణమాఫీ 100 శాతం పూర్తి చేయాలని, లేని పక్షంలో రైతుల పక్షాన నిలిచి పెద్ద ఎత్తున పోరటం ఉదృతం చేస్తామని, గ్రామాల్లో ఎమ్మెల్యే లని తిరుగనివ్వమని, త్వరలో ఎమ్మెల్యే ల క్యాంప్ కార్యాలయం ముట్టడి చేస్తామని అన్నారు.ఈ కార్యక్రమంలో మాజీ సొసైటీ అధ్యక్షులు పోరెడ్డి పూర్ణచంద్రారెడ్డి, మాజీ సర్పంచ్ లు నడిపెల్లి మధుసూదన్ రావు,తోట మానస శ్రీనివాస్,పోతుల అగమ్మ, చెరుకు కుమారస్వామి,రామంచ భద్రయ్య,మాజీ ఎంపీటీసీ మంద అశోక్ రెడ్డి, మహిళ అధ్యక్షురాలు మేకల రజిత, గ్రామ శాఖ అధ్యక్షులు వైనాల వెంకటేష్,ఎలబోయిన భద్రయ్య, చౌదరి రాజయ్య, అల్లూరి శ్రీనివాస్,దేవిశెట్టి రామనరసింహ రావు, గాదె శేఖర్, సీనియర్ నాయకులు బైరగాని కుమారస్వామి, డా.జన్నయ్య, లింగయ్య, పిన్నింటి శ్రీనివాస్ రావు, శ్రీను, బోట్ల స్వామి,అమ్మరాజు తిరుపతి,కోడారి ఓదెలు, పోతుల విజేందర్,బొబ్బాల సాంబయ్య,గండు శ్రీధర్, వీరస్వామి,ఇర్ల సారయ్య ,మార్త సుధాకర్, చేల్పూర్ మాజీ ఉప సర్పంచ్ రజియా యూత్ నాయకులు, కేటీఆర్ సేన నాయకులు వీసం భరత్ రెడ్డి,పినింటి మనిదీప్ రావు,కర్ర ప్రవీణ్,విష్ణు, పాలకుర్తి సుభాష్,విజయ్ భాస్కర్, వాజిద్,అభి,యాకు, తదితరులు పాల్గొన్నారు.



## మృతురాలి కుటుంబానికి అండగా ఉంటాం..

### ఎంపీ పోరిక బలరాం నాయక్

### ఉప్పరపల్లి గ్రామంలో మృతుల కుటుంబాలకు పరామర్శ





కేసముద్రం,అక్టోబర్ 20, మేజర్ న్యూస్ (సూర్య): మృతురాలి కుటుంబానికి అండగా ఉంటాం అని మహబూబాబాద్ పార్లమెంటు సభ్యులు పోరిక బలరాం నాయక్ అన్నారు.కేసముద్రం మండలం కోరుకొండపల్లి గ్రామ శివారు మేఘ్యు తండాకు చెందిన లకావత్ మౌనిక (23) శనివారం మధ్యాహ్నం పిడుగుపాటుకు గురై అక్కడికక్కడే మృతి చెందిన విషయం పాఠకులకు విధితమే. విషయం తెలుసుకున్న ఎంపీ బలరాం నాయక్ ఆదివారం మృతురాలి కుటుంబాన్ని పరామర్శించి, చిత్రపటానికి పూలమాల వేసి నివాళులర్పించారు. ఈ సందర్భంగా ఎంపీ బలరాం నాయక్ మృతురాలి కుటుంబానికి ఆర్థిక సహాయం చేసి అండగా ఉంటామని హామీ ఇచ్చారు. అనంతరం ఎంపీ సంబంధిత అధికారులతో ఫోన్ ద్వారా మాట్లాడి ప్రభుత్వం తరఫున తక్షణ సహాయం అందించాలని ఆదేశించారు.

**మృతుల కుటుంబాలకు పరామర్శ**

ఉప్పరపల్లి గ్రామంలో బోనగిరి ఎల్లమ్మ మృతి చెందగా ఎంపీ బలరాం నాయక్ మృతదేహాన్ని సందర్శించి, పూలమాలవేసి నివాళులర్పించి కుటుంబ సభ్యులను ఓదార్చారు. అదే గ్రామానికి చెందిన కోమటిరెడ్డి ముత్తిరెడ్డి ఇటీవల మృతి చెందగా ఎంపీ బలరాం నాయక్ మృతుని కుటుంబ సభ్యులను పరామర్శించి ప్రగాఢ సంతాపాన్ని, సానుభూతిని వ్యక్తం చేశారు. ఆయా కార్యక్రమాలలో పాల్గొన్న వారిలో ఎంపీ బలరాం నాయక్ వెంట కేసముద్రం వ్యవసాయ మార్కెట్ కమిటీ చైర్మన్ గంట సంజీవరెడ్డి, కాంగ్రెస్ పార్టీ కేసముద్రం మండల అధ్యక్షులు అల్లం నాగేశ్వర్ రావు,కేసముద్రం పట్టణ అధ్యక్షులు రావుల మురళి,టీపీసీసీ సభ్యులు గుగులోత్ దస్రూ నాయక్, సీనియర్ నాయకులు బండారు దయాకర్, మార్కెట్ డైరెక్టర్ చిదురాల వసంత రావు, పోలెపాక నాగరాజు,వేముల శ్రీనివాస్ రెడ్డి, కొరుకొండపల్లి గ్రామ పార్టీ అధ్యక్షులు సట్ల శ్రీనివాస్, ఉప్పరపల్లి గ్రామ పార్టీ అధ్యక్షులు నూకల వెంకటేశ్వర్లు,మూల భూలోక్ రెడ్డి,ఉపేందర్ రెడ్డి,బానోత్ వెంకన్న, తరాల సుధాకర్,బోడ విక్కి,ఎండి.తాజొద్దీన్,అరిగె విజేందర్,పరిపూర్ణ చారి,సందీప్,మెట్టు రవీందర్ రెడ్డి,పల్స రాకేష్,బైరి రాజు,ఉపేందర్ తో పాటు పలువురు కాంగ్రెస్ పార్టీ నాయకులు ఉన్నారు.

## హామీలను విస్మరిస్తే పోరాటాలు తప్పవు

### - ఇందిరమ్మ కమిటీలలో అన్ని పార్టీలకు అవకాశం ఇవ్వాలి

### - సిపిఐ (ఎం) జిల్లా కార్యదర్శి వర్గ సభ్యులు అలవాల వీరయ్య



మరిపెడ,అక్టోబర్ 20,మేజర్ న్యూస్(సూర్య):ప్రజలకు అనేక వాగ్దానం చేసి అధికారంలోకి వచ్చిన కాంగ్రెస్ పార్టీ బిఆర్ఎస్, బిజెపి పార్టీల విధానాలని అనుసరిస్తుందని,ఇచ్చిన హామీలను అమలు చేయకుండా ఊరిస్తుందని, హామీలను విస్మరిస్తే ప్రజా పోరాటాలు తప్పవని సిపిఐ (ఎం) జిల్లా కార్యదర్శి వర్గ సభ్యులు అలవాల వీరయ్య అన్నారు.ఆదివారం మండలంలోని అబ్బాయి పాలెంలో గ్రామ శాఖ మహాసభ జిన్నా లచ్చయ్య అధ్యక్షతన జరిగింది. ఈ మహాసభలో పాల్గొన్న వీరయ్య మాట్లాడుతూ డిసెంబర్ 8 నాటికి కాంగ్రెస్ గెలిచి సంవత్సరం పూర్తవుతుందని,నెల రోజుల్లోనే పేదలందరికీ ఇల్లు ఇందిరమ్మ ఇండ్లుఇస్తామన్నారు.ఇండ్లు ఇవ్వకుండా ఈవొచ్చే అగొచ్చే అంటూ కాలం గడుపుతున్నారంటూ వీరయ్య ఆవేదన వ్యక్తం చేశారు.మహిళలకు ఆర్టీసీలో ఉచిత ప్రయాణం ఇచ్చినప్పటికీ ఎన్ని ఊర్లకు ఆర్టీసీ బస్సులు ఉన్నాయో ప్రభుత్వం చెప్పాలని ప్రశ్నించారు.ఉన్న బస్సులను తగ్గించి కోత విధించారాన్నారు. అంతేగాక ప్రతి మహిళకు నెలకు 2500 చెల్లిస్తామని ప్రకటించారు.కానీ నేటికీ ఆచరణకు నోచుకోలేదని ఆరోపించారు.వ్యవసాయ కూలీల పని దినాలు రోజురోజుకు పడిపోతున్న పరిస్థితి ఉందని,వారందరికీ సంవత్సరానికి 12,000 అకౌంట్లో చెల్లిస్తామన్నారు .కానీ అమలు చేయలేదన్నారు. రైతు రుణమాఫీ పూర్తి స్థాయిలో వేయలేదని,కౌలు రైతుల గురించి ప్రభుత్వం మాట్లాడటం లేదని నేడు వ్యవసాయ రంగమంతా కౌలు రైతుల మీదనే ఆధారపడి సాగుతుందని గుర్తు చేశారు.గ్రామ అభివృద్ధి కోసం తెలంగాణ ప్రభుత్వం ఇందిరమ్మ కమిటీల కు అధికారులను నియమించిందని,ఆ కమిటీలలో అన్ని రాజకీయ పార్టీలకు ప్రాధాన్యత కల్పించాలని ఈ సందర్భంగా ఆయన డిమాండ్ చేశారు. ప్రజలకు ఇచ్చిన హామీలు అమలు చేయకపోతే రాబోయే కాలంలో ప్రజా పోరాటాలతోనేప్రభుత్వ మెడలు ఓంచుతామని హెచ్చరించారు.ఈ మహాసభలో మండల కార్యదర్శి దుండి వీరన్న, నాయకులు నందిపాటి వెంకన్న,బాణాల రాజయ్య, మరిపెడ పట్టణ కార్యదర్శి దొంతు సోమన్న,మండల నాయకులు తాటికొండ అనంత చారి,కొండ ఉప్పలయ్య,జిన్న మాధవి, నందిపాటి ఉప్పలమ్మ,ఎర్ర వెంకన్న, కెవిపిఎస్ నాయకులు బాణాల ఎల్లయ్య,గంగుల వెంకటేష్, పాల్గొన్నారు.

## గ్రామీణ వైద్యులను గుర్తించండి





### మానసికంగా శిక్షించవద్దు

### ప్రభుత్వానికి విజ్ఞప్తి

### జిల్లా అధ్యక్షులు రవీంద్ర చారి

కేసముద్రం,అక్టోబర్ 20, మేజర్ న్యూస్ (సూర్య): గ్రామీణ వైద్యులను గుర్తించి,వారి జీవనానికి ఎలాంటి ఇబ్బందులు కలగకుండా చూడాలని సంఘం జిల్లా అధ్యక్షుడు గౌరోజు రవీంద్ర చారి ప్రభుత్వానికి విజ్ఞప్తి చేశారు. ఆదివారం గ్రామీణ వైద్యుల కేసముద్రం మండల కమిటీ అధ్యక్షులు పిల్లి శ్రీనివాస్ అధ్యక్షతన మండల కేంద్రంలోని రెడ్డి ఫంక్షన్ హాల్ నందు గ్రామీణ వైద్యుల సమావేశం నిర్వహించారు. ఈ సమావేశానికి ముఖ్య అతిథులుగా జిల్లా కమిటీ అధ్యక్షులు గౌరోజు రవీంద్ర చారి హాజరై మాట్లాడుతూ..గ్రామీణ వైద్యులు తమ ప్రాథమిక స్థాయి దాటకుండా ప్రజలకు మెరుగైన వైద్య సేవలు అందించాలని కోరారు.ప్రభుత్వ ఆరోగ్య పథకాలకు కార్యక్రమాలకు గ్రామీణ వైద్యుల నుండి పూర్తి సహకారం అందించి కార్యక్రమాలు విజయవంతం చేయాలని అన్నారు.దాడుల పేరిట గ్రామీణ వైద్యులను మానసికంగా శిక్షించవద్దని ఆయన ప్రభుత్వానికి విజ్ఞప్తి చేశారు. భవిష్యత్తులో మన సంఘం ప్రభుత్వాన్ని మెప్పించి తప్పనిసరి గ్రామీణ వైద్యులను ప్రభుత్వం గుర్తించే వరకు పోరాటం చేస్తుందని అన్నారు.అనంతరం సమావేశానికి హాజరైన గ్రామీణ వైద్యులు అందరూ సీనియర్ వైద్యులు అర్వపల్లి ఉపేందర్ దశ దినకర్మకు హాజరై ఆయన చిత్రపటానికి పూలమాల వేసి,నివాళులు అర్పించారు.సంఘం తరపున మృతుని కుటుంబానికి రూ.5 వేలు అందజేశారు.ఈ కార్యక్రమంలో గ్రామీణ వైద్యుల సంఘం మండల అధ్యక్షులు పిల్లి శ్రీనివాస్, జిల్లా వర్కింగ్ ప్రెసిడెంట్ మహమ్మద్ నజీర్ అహ్మద్, రాష్ట్ర కమిటీ ఈసీ మెంబర్ చాగంటి భీముడు,జిల్లా కార్యదర్శి ఉప్పల ఏకాంతం,డివిజన్ ఉపాధ్యక్షులు రావుల మల్లేశం,కార్యదర్శి భాస్కర్ తో పాటు మండలంలోని వివిధ గ్రామాలకు చెందిన గ్రామీణ వైద్యులు పాల్గొన్నారు.

## మాదిగ,మాదిగ ఉప కులాలను మోసం చేస్తున్న రాష్ట్ర ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి

**తొర్రూర్ మండల ఇంచార్జ్ మంద యాకమల్లు**



తొర్రూర్ అక్టోబర్ 20 మేజర్ న్యూస్ (సూర్య ) తొర్రూరు పట్టణ కేంద్రంలో ముఖ్య కార్యకర్తల సమావేశం లో ఎమ్మార్పీఎస్ తోరూర్ మండల ఇన్చార్జ్ మంద యాక మల్లు మాదిగ అధ్యక్షతన జరిగిన సమావేశానికి ముఖ్య అతిథులుగా జాతీయ నాయకులు, మహబూబాబాద్ జిల్లా ఇన్చార్జ్ గుగ్గిళ్ళ పిరయ్య మాదిగ మాట్లాడుతూ గత 30 సంవత్సరాల నుండి జరిగిన నష్టానికి ఆగస్టు ఒకటో తారీకు రోజున సుప్రీంకోర్టు తీర్పు ప్రకారం తక్షణమే తెలంగాణ రాష్ట్ర ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి నిండు అసెంబ్లీలో భారత దేశంలో ఏ రాష్ట్రం చేయకున్నా తెలంగాణ రాష్ట్రంలో మాదిగ మాదిగ ఉపకులాలకు న్యాయం జరిగేలా ముందు వరుసలో ఏబిసిడి వర్గీకరణ చేస్తానని హామీ ఇచ్చినాడు, కానీ వర్గీకరణ చేసిన తర్వాత ఉద్యోగుల నోటిఫికేషన్ విడుదల చేస్తానని హామీ ఇచ్చిన రేవంత్ రెడ్డి మాటను తుంగలో తొక్కి మాట తప్పిన రేవంత్ రెడ్డి, మాదిగ,మాదిగ ఉపకులాలు విద్య వైద్య పరంగా రిజర్వేషన్లలో అన్యాయం జరిగిందని మందకృష్ణ మాదిగ ఈ విషయాలపై సుదీర్ఘంగా ఆమరణ నిరాహార దీక్ష చేయడం జరిగిందని.అనేక పాలక ప్రభుత్వాలు వేదికలపై వచ్చి ఇచ్చిన హామీలను మరిచిపోయిన సంగతి అందరికీ తెలిసిన విషయమని తెలుపుతూ మాదిగలకు జరిగిన అన్యాయంపై మందకృష్ణ మాదిగ తలపెట్టి ధర్మ యుద్ధ మహాసభకు ప్రధానమంత్రి నరేంద్ర మోడీ, బిజెపి అగ్రనాయకులు విచ్చేసి మాదిగలకు జరిగిన అన్యాయాలపై కేంద్ర కార్యదర్శి వర్గంతోటి ప్రత్యేకమైన కమిటీని ఏర్పాటుచేసి తక్షణమే సుప్రీంకోర్టు ఈ సమస్యను పరిష్కరించాలని వారు ఆదేశించడం జరిగిందని, భారతదేశంలో ఉన్న ఎక్కడైతే ఆర్థిక అసమానతలు, రాజకీయాలలో వైద్య రంగాలలో ఏ కులానికి అయితే అన్యాయం జరుగుతుందో అలాంటి కులాలకు తప్పకుండా న్యాయం జరగాలనే ఉద్దేశంతో సుప్రీంకోర్టు తీర్పునిస్తే ఆ తీర్పును వెలువరించక ముందే భారతదేశంలో ఏ ముఖ్యమంత్రి స్పందించని విధంగా తెలంగాణ రాష్ట్ర ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి స్పందించి నిండు శాసనసభలో మాట్లాడుతూ భారతదేశంలో ఏ రాష్ట్రం వర్గీకరణ విషయంలో నిర్ణయం తీసుకోక ముందే తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం నుండి వర్గీకరణ విషయంలో శ్రద్ధ చూపుతానని తెలిపి ముఖ్యమంత్రి రిజర్వేషన్ల ప్రక్రియ పూర్తి కాకముందే ఉద్యోగ నోటిఫికేషన్లను విడుదల చేస్తూ ఉద్యోగ నియమకాలు చేపట్టడం ఎంతవరకు సమంజసమని పేర్కొంటూ ఇప్పటికైనా రాష్ట్ర ముఖ్యమంత్రి ఎస్సీ వర్గీకరణ విషయంలో ఇచ్చిన హామీలను నెరవేర్చాలని అన్నారు.ఈ కార్యక్రమంలో మహబూబాబాద్ జిల్లా యం ఎస్ పి నాయకులు ఎండి రజియా, బిక్షపతి, సైదులు, తొర్రూర్ ఎమ్మార్పీఎస్ మండల నాయకులు భాస్కర్ ప్రవీణ్ రవి కిరణ్ వంశీ మరియు బంధు వెంకన్న కొమురయ్య తదితరులు పాల్గొన్నారు.

# రేవంత్ రెడ్డి ప్రభుత్వానికి నిరసన సెగలు



**-రైతు భరోసా కోసం ప్లకార్డులతో బీఆర్ఎస్ కార్యకర్తల ఆందోళన**

**-రైతు భరోసా నిధులను వెంటనే విడుదల చేయాలని రోడ్డుపై బైఠాయింపు**

**-రేవంత్ రెడ్డి దిష్టిబొమ్మకు నిప్పంటించిన బీఆర్ఎస్ నాయకులు.**

ఇనుగుర్తి, అక్టోబర్ 20, మేజర్ న్యూస్ (సూర్య):తెలంగాణ రాష్ట్ర వ్యాప్తంగా రైతులందరికీ రైతు భరోసా నిధులు విడుదల కాకపోవడంతో మాజీ మంత్రి కేటీఆర్ పిలుపు మేరకు బీఆర్ఎస్ నాయకులు,కార్యకర్తలు ఇనుగుర్తి మండల కేంద్రంలోని పెద్ద బస్టాండ్ వద్ద ప్రధాన రహదారిపై పెద్ద ఎత్తున బైఠాయించి ప్ల కార్డులతో నిరసనలు తెలిపి ధర్నా కార్యక్రమాన్ని చేపట్టారు.ఈ కార్యక్రమంలో భాగంగా ఉమ్మడి కేసముద్రం మండల బీఆర్ఎస్ పార్టీ వర్కింగ్ ప్రెసిడెంట్ బొబ్బిలి మహేందర్ రెడ్డి మాట్లాడుతూ రైతు భరోసా నిధులను ఇవ్వం దాని కోసం మళ్లీ కమిటీని వేసి వచ్చే వేసవికాలంలో ఇస్తామని వ్యవసాయ శాఖ మంత్రి తుమ్మల నాగేశ్వరరావు ఇటీవలే మీడియా సమావేశంలో చెప్పి రైతులను భయాందోళనలకు గురిచేసి మోసపూరిత ప్రకటన చేయడం సరికాదని అన్నారు.గత పది సంవత్సరాల క్రితం తెలంగాణ ఏర్పడినప్పటి నుండి రైతులందరూ సుఖ సంతోషాలతో ఉన్నారని,వ్యవసాయం మొదలుపెట్టగానే అప్పటి ప్రభుత్వం పెట్టుబడి సాయం కింద పదివేల రూపాయల రైతు బందును ప్రతి యేటా సమయానికి రైతుల ఖాతాలో జమ చేసేదని అన్నారు.కాంగ్రెస్ ప్రభుత్వం రాగానే రైతులకు పెట్టుబడి సహాయంగా 15వేల రూపాయలను ఇస్తామని మోసపూరిత వాగ్దానం చేసి అధికారంలోకి వచ్చాక రైతులకు మొండి చేయి



చూపించిన కాంగ్రెస్ ప్రభుత్వం గద్దె దిగిపోవాలని కోరుకుంటున్నాం అని అన్నారు.అదేవిధంగా ఎన్నికల మేనిఫెస్టోలో పొందుపరిచిన ఏ ఒక్క హామీని నెరవేర్చలేదని కాంగ్రెస్ ప్రభుత్వం వెంటనే మేనిఫెస్టోలో ఇచ్చిన విధంగా ప్రతి రైతుకు రుణమాఫీ,రైతు భరోసా,ఆరు హామీలను నెరవేర్చాలని లేని యెడల పెద్ద ఎత్తున ధర్నాలు,రాస్తారోకోలు చేస్తామని ఈ సందర్భంగా హెచ్చరించారు.అనంతరం తెలంగాణ రాష్ట్ర ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి దిష్టిబొమ్మను దహనం చేశారు.ఈ కార్యక్రమంలో బీఆర్ఎస్ గ్రామ పార్టీ అధ్యక్షులు బేతమల్ల చంద్రయ్య,పిఎసిఎస్ చైర్మన్ దీకొండ వెంకన్న,పలు గ్రామాల మాజీ సర్పంచులు జాటోత్ అరుణ-హరిచంద్,బానోతు రామన్న,మామిడి శోభన్,నరేష్,లాలు తండా మాజీ ఉపసర్పంచ్ నరేందర్,పింగిలి శ్రీనివాస్,గండు నాగన్న మరియు బీఆర్ఎస్ నాయకులు కార్యకర్తలు పాల్గొన్నారు.

# కార్మికుల సంక్షేమం పట్ల ప్రభుత్వానికి పట్టింపు లేదు

**-ఏఐసీటీయు జిల్లా అధ్యక్షులు కంచ వెంకన్న**

కేసముద్రం, అక్టోబర్ 20, మేజర్ న్యూస్ (సూర్య): కార్మికుల సంక్షేమ పట్ల ప్రభుత్వానికి పట్టింపు లేదని ఏఐసిటియు జిల్లా అధ్యక్షులు కంచ వెంకన్న అన్నారు. ఆదివారం స్థానిక వ్యవసాయ మార్కెట్ ఆవరణలో కార్మిక సంఘం ఆధ్వర్యంలో ముఖ్యుల సమావేశం నిర్వహించారు. ఈ సమావేశానికి ఏఐసీటీయు జిల్లా అధ్యక్షులు కంచ వెంకన్న ముఖ్యఅతిథిగా హాజరై మాట్లాడుతూ.. గత 50 రోజుల నుండి రాష్ట్ర వ్యాప్తంగా భవన,ఇతర నిర్మాణ కార్మికుల సంక్షేమ బోర్డు సర్వర్ పని చేయడం లేదని ఫలితంగా కార్మికుల నమోదు ఆగిపోయిందని అన్నారు. అదేవిధంగా కార్మికులకు క్లైమ్ లు చేసుకునే పరిస్థితి ఆగిపోయిందని అనేక మంది రెన్యువల్స్ చేసుకునే పరిస్థితి కూడా దాటిపోయిందని,రాష్ట్ర ప్రభుత్వం ఏమాత్రం పట్టింపు లేకుండా చోద్యం చూస్తున్నదని ఆరోపించారు. వ్యవహరిస్తున్నది. ప్రభుత్వం వెంటనే స్పందించి పునరుద్ధరణ అయ్యేవిధంగా చర్యలు తీసుకోవాలని ఆయన కోరారు.లేని



ఎడల దీని సాధన కొరకై దశలవారి పోరాటాలు చేపడతామని ఆయన తెలిపారు.ఈ కార్యక్రమంలో ధరావత్ రమేష్,శంకర్,పట్ల వెంకటయ్య, తాళ్లపల్లి రవి తదితరులు పాల్గొన్నారు.

# రైతులను మోసం చేసిన కాంగ్రెస్ ప్రభుత్వం కెసిఆర్ మాత్రమే రైతన్న పక్షపాతి





## డోర్నకల్ మాజీ ఎమ్మెల్యే రెడ్యానాయక్

డోర్నకల్ అక్టోబర్ 20: మేజర్ న్యూస్ (సూర్య)వానాకాలం రైతు భరోసాను ఎగగొట్టటం రాష్ట్ర రైతాంగాన్ని మోసం చేయటమేనని డోర్నకల్ మాజీ ఎమ్మెల్యే రెడ్యానాయక్ అన్నారు. తెలంగాణ లో ఆరు గ్యారెంటీలు పేరుతో అధికారంలోకి వచ్చిన కాంగ్రెస్ ప్రభుత్వం రైతులను మోసం చేసింది. రైతుభరోసా క్రింద ఎకరాకు రెండు పంటలకు 15000 ఇస్తానని హామీ ఇచ్చి ఇప్పటివరకు ఆరుసార్లు ప్రకటన చేసి దసరాకు కూడా రైతు భరోసా ఇస్తామని చెప్పి.నేడు వ్యవసాయ శాఖ మంత్రి తుమ్మల నాగేశ్వరరావు గారు ఈ ఖరీఫ్ కు రైతు భరోసా ఇవ్వలేం అని చెప్పడం తెలంగాణ రైతులను మోసం చేయడమేనని డోర్నకల్ మండల కేంద్రంలో జరిగిన సమావేశంలో ఆయన మాట్లాడుతూ గతంలో %దీ=ూ% ప్రభుత్వం గౌరవ మాజీ ముఖ్యమంత్రి కేసీఆర్ గారు 14సార్లు రైతులకు రైతుబంధు డబ్బులను ఖాతాలో జమ చేయడం జరిగింది. పంటకాలం ప్రారంభంలోనే రైతులకు పెట్టుబడి సహాయం కింద ప్రతి సంవత్సరం రైతుబంధుతో కెసిఆర్ రైతులను ఆదుకున్నారని కానీ నేడు గెలిచిన కాంగ్రెస్ ప్రభుత్వం రైతు భరోసా ఇవ్వడం లేదు రైతులకు పూర్తిగా రుణమాఫీ చేయడం లేదు.ఆరు గ్యారంటీల పేరుతో,అబద్దాల హామీలతో రైతులను మోసం చేసి అధికారంలోకి వచ్చిందని వానాకాలం పంట సీజన్ కు రైతుబంధును పూర్తిగా ఎగ్గొట్టేసింది.లక్షలాది మంది రైతుల నోట్లో మట్టి కొట్టింది. రేపు,మాపు అంటూ నెట్టుకొస్తున్నప్పుడే ఈ ప్రభుత్వం మీద అనుమానం కలిగిందని.ఎద్దు ఏడ్చినా ఏవుసం,రైతు ఏడ్చినా రాజ్యం బాగుపడదంటారు. అధికారంలోకి వచ్చిన తర్వాత అన్ని విధాలుగా రైతును ఏడిపిస్తున్న కాంగ్రెస్ కు ఉసురు తప్పదు.పేదల కడుపు కొట్టి రూ.లక్షా 50 వేల కోట్లతో మూసీ సుందరీకరణకు డబ్బులుంటాయా అని ప్రశ్నించారు.మీరుచెప్పినట్లు రైతులకు ఎకరానికి రూ. 7500 ఇచ్చేందుకు పైసలు లేవా?పచ్చి అబద్దాలు, మోసాలతో రైతులను దగా చేశావ్. నీ దగాకోరు మాటలు నమ్మి గెలిపించిన రైతులను అరిగోస పెడుతున్నావ్.రైతులతో చెలగాటమాడితే మాడి మసి అవక తప్పదు. రుణమాఫీ మోసం చాలదన్నట్లు...ఇప్పుడు రైతు భరోసాలోనూ దగానే.ఎట్టి పరిస్థితుల్లో రైతులకు పెట్టుబడి సాయం ఇవ్వాల్సిందే.
లేదంటే ఎక్కడికక్కడ మీ ప్రజాప్రతినిధులను ముట్టడిస్తాం.రైతులకు బీఆర్ఎస్ అండగా ఉంటుంది.
రుణమాఫీ, రైతు భరోసా ఇచ్చే వరకు కాంగ్రెస్ వదిలేది లేదని తెలిపారు.ఈ కార్యక్రమంలో పార్టీ నాయకులు విద్యాసాగర్, భిక్షంరెడ్డి, ఎంపిపి బాలునానాయక్,బోసు.వెంకన్న,వైస్ ఎంపిపి పాండు.వెంకన్న, తుమ్మ.వెంకట్ రెడ్డి మరియు వార్డు కౌన్సిలర్లు తదితరులు పాల్గొన్నారు

# గురుస్వామి యాకుబ్ రెడ్డి కి శ్రీ గురు పురస్కారం ప్రధానం..



కేసముద్రం,అక్టోబర్ 20, మేజర్ న్యూస్ (సూర్య): మహాశాస్త్రా సేవా సంఘం (ట్రస్ట్) ఉప్పల్ ఆధ్వర్యంలో హైదరాబాదులోని మణి కంఠ ఫంక్షన్ హాల్ లో ఆదివారం నిర్వహించిన శ్రీ గురు పురస్కారం ప్రధానోత్సవ కార్యక్రమంలో కేసముద్రం మండల కేంద్రానికి చెందిన గురుస్వామి పోలెపల్లి యాకుబ్ రెడ్డి కి శ్రీ గురు పురస్కారం ప్రధానం చేశారు.ట్రస్ట్ చైర్మన్ డాక్టర్ సుదగాని రాజు గురుస్వామి ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన శ్రీ గురు పురస్కారం ప్రధానోత్సవానికి విశిష్ట అతిథిగా కేరళ తాంత్రి విష్ణు నారాయణ పొట్టి పాల్గొని ఆయన చేతుల మీదుగా మండల గురుస్వామి పోలేపల్లి యాకుబ్ రెడ్డి తో పాటు పలువురు గురు స్వాములకు శ్రీ గురు పురస్కారం అందజేశారు. పోలెపల్లి యాకూబ్ రెడ్డి తో పాటు కేసముద్రం శ్రీధర్మశాస్త్ర దేవాలయ కమిటీ బాధ్యులు ఓలం చంద్రశేఖర్, బోగోజు నాగేశ్వర చారి,గురు స్వాములు తరాల సంపత్, వేముల వెంకటేశ్వర్ రెడ్డి,గాంతి వెంకట్ రెడ్డి, కొత్తపల్లి శేఖర్,చింతా నాగేశ్వర్ రావు,ఆగపాటి అజయ్, గంగారపు బాలరాజు లు సైతం శ్రీ గురు పురస్కారాన్ని అందుకున్నారు.ఈ సందర్భంగా శ్రీ గురు పురస్కారం గ్రహీతలు మాట్లాడుతూ.. మహాశాస్త్ర సేవా సంఘం(ట్రస్ట్) ఉప్పల్ వారు నిర్వహించిన శ్రీ గురు పురస్కారం ప్రధానోత్సవ కార్యక్రమంలో తమకు శ్రీ గురు పురస్కారం ప్రధానం చేయడం చాలా సంతోషకరమని, మరింత సేవను అయ్యప్ప భక్తులందరికీ అందజేస్తామని పేర్కొన్నారు. కాగా పలువురు గురుస్వాములు శ్రీ గురు పురస్కారం అందుకోవడం పట్ల మండలంలోని పలువురు గురుస్వాములు, అయ్యప్ప మాలధారులు హర్షం వ్యక్తం చేయడంతో పాటు శుభాకాంక్షలు తెలిపి, అభినందించారు.

# అధికారుల నిర్లక్ష్యంతోనే వరద బాధితులకు అందని నష్టపరిహారం.

### సిపిఎం పార్టీ కురవి గ్రామ కార్యదర్శి కట్ల కృష్ణయ్య.



కురవి , అక్టోబర్ 20, మేజర్ న్యూస్ (సూర్య):అధికారుల నిర్లక్ష్యంతోనే క్షేత్ర స్థాయిలో వరద బాధితులకు ప్రభుత్వం అందించే నష్టపరిహారం అందలేదని సిపిఎం కురవి గ్రామ కార్యదర్శి కట్ల కృష్ణయ్య ఒక ప్రకటనలో తెలిపారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ గత కొన్ని రోజుల క్రితం కురిసిన భారీ వర్షాలకు మహబూబాబాద్ జిల్లా కురవి మండలం లో తీవ్రంగా నష్టపోయిన బాదితుల ఇల్లు మొత్తం మునిగిపోయి నిత్యవసర సరుకు తడిచిపోయి తీవ్ర ఇబ్బందులకు గురికాగా ప్రత్యక్షంగా తెలంగాణ రాష్ట్ర ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి మహబూబాబాద్ జిల్లాను సందర్శించి నెల రోజులు గడుస్తున్నాఅధికారులు నిర్లక్ష్యంతో ఇటీవల కురిసిన భారీ వర్షాలకు నష్టపోయిన రైతులు, వ్యాపారులు, ప్రజలను క్షేత్రస్థాయిలో పరిశీలించకుండా పేర్లు నమోదు చేయకుండా నిర్లక్ష్యం వహించారని ఆయన అన్నారు.తక్షణమే జిల్లా కలెక్టర్ స్పందించి వివిధ గ్రామాలలో క్షేత్రస్థాయిలో సందర్శించి వరద బాధితులకు నష్ట పరిహారం చెల్లించాలని ,లేనియెడల సిపిఎం పార్టీ ఆధ్వర్యంలో కలెక్టరేట్ ముట్టడిస్తామని ఆయన హెచ్చరించారు.

# 42 సంవత్సరాల తర్వాత పదవ తరగతి పూర్వ విద్యార్థుల అపూర్వ కలయిక





ఇనుగుర్తి, అక్టోబర్ 20, మేజర్ న్యూస్ (సూర్య):ఇనుగుర్తి మండల కేంద్రంలో 1981-1982 విద్యా సంవత్సరానికి చెందిన పదవ తరగతి విద్యార్థులు 42 సంవత్సరాల తర్వాత ఆదివారం స్థానిక ప్రభుత్వ పాఠశాలలో ఆత్మీయ సమ్మేళన కార్యక్రమాన్ని నిర్వహించారు.ఈ కార్యక్రమానికి అతిథిగా గ్రానైట్ వ్యాపారవేత్త వద్దిరాజు దేవేందర్ హాజరయ్యారు.పూర్వ విద్యార్థులు ఒకరిని ఒకరు కలుసుకొని పాత జ్ఞాపకాలను నెమరు వేసుకుంటూ వారి వారి కుటుంబాల యోగక్షేమాలను అడిగి తెలుసుకున్నారు.ఈ కార్యక్రమంలో విద్య నేర్పిన గురువులకు అదేవిధంగా పూర్వ విద్యార్థులలో మరణించిన వారి కుటుంబ సభ్యులను పూలమాలతో,శాలువాలతో ఘనంగా సన్మానించారు.ఈ కార్యక్రమంలో ఉపాధ్యాయులు రామచంద్రారెడ్డి,ఉపేందర్ రెడ్డి,లక్ష్మణాచారి,సోమ నరసయ్య,సత్తయ్య,కొమ్ము రాజేందర్ లు మరియు పూర్వ విద్యార్థులు వద్దిరాజు మోహన్ రావు,దార్ల రామూర్తి,గంజి తిరుపతిరెడ్డి,రామగిరి వెంకటేశ్వర్లు,ఉమ్మగాని సారయ్య, వెన్ననగండ్ల అప్పారావు,నాగేల్లి సాయిలు,దేవులపల్లి అమృతమ్మ,గంజి సరళ,కొడకండ్ల అహల్య,వద్దిరాజు మంజుల, వేములపల్లి శోభారాణి, వద్దిరాజు శ్రీరాములు,వేములపల్లి వెంకటేశ్వర్లు,కొండా వెంకట నరసయ్య,వెంకట్ రెడ్డి, అనుమాండ్ల పాపిరెడ్డి,బత్తిని రాములు,నాగేల్లి రాములు,సామల ఐలయ్య,గాడి పెల్లి ఐలయ్య,గడ్డం బాలకృష్ణ,సారంగం,కడెం వెంకటయ్య,పోతుల మల్లారెడ్డి వేదమల్ల ఉప్పలయ్య,బొబ్బల వేముల రెడ్డి,తాళ్లపల్లి సాంబయ్య,సంఘ శ్రీరంగం,ఆరెందుల వెంకటేశ్వర్లు,వెంకటరమణ,కోతి శ్రీనివాస్ మరియు తదితరులు పాల్గొన్నారు.

## కాంగ్రెస్ రైతు భరోసా ఎగవేతపై బీఆర్ఎస్ నిరసన



దుగ్గొండి అక్టోబర్ 20 (మేజర్ న్యూస్ ):రైతులకు ఇవ్వాల్సిన వర్షాకాల రైతుభరోసాఎగ్గొట్టిన కాంగ్రెస్ ప్రభుత్వ తీరుకి నిరసనగా మండలంలోని గిర్నిబావి –నర్సంపేట ప్రధాన రహదారిపై ఆదివారం మండల బిఆర్ఎస్ పార్టీ ఆధ్వర్యంలో రాస్తారోకో నిర్వహించి నిరసన తెలిపారు. కాంగ్రెస్ ప్రభుత్వ పనితీరుకు వ్యతిరేకంగా నినాదాలు చేశారు. ఈ సందర్భంగా జిల్లా పరిషత్ మాజీ వైస్ చైర్మన్ ఆకుల శ్రీనివాస్ మాట్లాడుతూ.. ఎకరానికి రూ. 15వేలు రైతు భరోసా ఇస్తామని చెప్పి రైతులను మోసం చేసిన కాంగ్రెస్ తీరునుప్రజల్లోకి తీసుకెళ్లాలని అన్నారు.రానున్న రోజుల్లో ప్రభుత్వానికి రైతులు తగిన గుణపాఠం చెప్పే రోజులు ముందున్నాయన్నారు.ఈ కార్యక్రమంలో మాజీ మార్కెట్ చైర్మన్ పొన్నం మొగిలి, నాయకులు కంచరకుంట్ల శ్రీనివాస్ రెడ్డి, గుండెకారి రంగారావు,శెంకేసి కమలాకర్, మెరుగు రాంబాబు, మహేందర్ కార్యకర్తలు పాల్గొన్నారు.

## నేడు మండలంలో మంత్రి సీతక్క పర్యటన

**పలు అభివృద్ధి పనులకు శంకుస్థాపనలు**

**కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షుడు**

**బొల్లు దేవేందర్ ముదిరాజ్**



తాడ్వాయి అక్టోబర్ 20మేజర్ న్యూస్ సూర్య మండలంలో నేడు పలు అభివృద్ధి పనులకు పంచాయతీరాజ్ గ్రామీణ స్త్రీ,శిశు సంక్షేమ శాఖ మంత్రి సీతక్క శంకుస్థాపనలు చేయనున్నట్లు మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు బొల్లు దేవేందర్ ముదిరాజ్ అన్నారు. ఆదివారం ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో మాట్లాడుతూ గత ప్రభుత్వంలో పేదల కోసం ఎలాంటి సంక్షేమ పథకాలు ప్రవేశపెట్టలేదని మంత్రులు ఏజెన్సీ గ్రామాలలో ప్తిరిగిన దాఖలాలు లేవని కాంగ్రెస్ ప్రభుత్వం తోనే గ్రామాలు అభివృద్ధి చెందుతాయని ఆయన అన్నారు.ఈ కార్యక్రమానికి మండలంలోని ఎంపీటీసీలు, జడ్పీటీసీలు,సీనియర్, నాయకులు హాజరు కావాలని ఒక్క ప్రకటలో కోరారు.

# విద్యుత్ కార్మికుల సమస్యల పరిష్కారానికి కృషి





**టీ ఎస్ ఈఈ- 327 రాష్ట్ర ప్రధాన కార్యదర్శి శ్రీధర్**

తొర్రూరు అక్టోబర్ 20 మేజర్ న్యూస్ (సూర్య )విద్యుత్ కార్మికుల సమస్యల పరిష్కారానికి చిత్తశుద్ధితో కృషి చేస్తామని ఐఎన్ టియుసి టిఎస్ ఈఈ –327 రాష్ట్ర ప్రధాన కార్యదర్శి ఇనుగాల శ్రీధర్ అన్నారు. ఆదివారం డివిజన్ కేంద్రంలోని రేగురి నర్సయ్య ఫంక్షన్ హాల్లో ఐఎన్టియుసి టిఎస్ ఈఈ – 327 యూనియన్ తొర్రూర్ డివిజన్ సర్వసభ్య సమావేశం ఘనంగా నిర్వహించారు. ఆ సంఘం డివిజన్ అధ్యక్షుడు ఎస్కే పాషా అధ్యక్షతన నిర్వహించిన సమావేశంలో ముఖ్య అతిథిగా శ్రీధర్ పాల్గొని మాట్లాడుతూ విద్యుత్ కార్మికులకు అండగా ఐఎన్టియుసి ఉంటుందని అన్నారు. ఎన్పీడీసీఎల్ పరిధిలో అన్ మ్యాన్డ్ వర్కర్లకు జరిగిన అన్యాయాన్ని సిఎండి దృష్టికి తీసుకెళ్తానని హామీ ఇచ్చారు. వారికి నైపుణ్యం ఆధారంగా వేతనాలు మంజూరు చేయించడంలో సంఘం పాత్ర ఎనలేనిదన్నారు. ఆర్టిజన్ కార్మికుల సమస్యల పరిష్కారానికై సంస్థ ఉన్నత అధికారులతో మాట్లాడి పరిష్కరిస్తామన్నారు. సంఘ కార్యక్రమాలకు ఆకర్షితులై అనేక సంఘాల నాయకులు ఐఎన్టీయూసీలో చేరుతున్నారని తెలిపారు. విద్యుత్ కార్మికుల సంక్షేమమే ఎజెండాగా పనిచేస్తుందన్నారు. అనంతరం టిఆర్ వికెఎస్ యూనియన్ కు చెందిన 40 మంది రాష్ట్ర ప్రధాన కార్యదర్శి శ్రీధర్ సమక్షంలో ఐఎన్టియుసి యూనియన్ లో చేరారు. ఈ సందర్భంగా కొత్తగా చేరిన వారికి సభ్యత్వాలు అందజేశారు.అనంతరం పాలకేంద్రం నుండి అంబేద్కర్ విగ్రహం వరకు భారీ ర్యాలీ నిర్వహించారు.ఈ కార్యక్రమంలో రాష్ట్ర వర్కింగ్ కమిటీ అధ్యక్షుడు నీలం ఐలేస్,సంఘం రాష్ట్ర డిప్యూటీ జనరల్ సెక్రటరీ ధరావత్ సికిందర్,కంపెనీ అధ్యక్షుడు మహేందర్ రెడ్డి, కంపెనీ వర్కింగ్ ప్రెసిడెంట్ తులసి, వరంగల్ జిల్లా కార్యదర్శి బుచ్చయ్య గౌడ్, మహబూబాబాద్ జిల్లా అధ్యక్ష కార్యదర్శులు పడాల శ్రీనివాస్, పాము వెంకటేశ్వర్లు, తొర్రూరు డివిజన్ కార్యదర్శి వీరసోములు. నాయకులు ఆవుల శ్రీనివాస్,రవి శేఖర్, గోవింద్, ఎండి యాకూబ్, బోజాలు, సలుగు నరసయ్య తదితరులు పాల్గొన్నారు.

# అధిక దిగుబడి వరి వంగడం జ్యోతి





**- ఇండన్ వ్యాలీ సీడ్స్ ప్రైవేట్ లిమిటెడ్**

**-కంపెనీకి చెందిన జ్యోతి వరి వగడం**

**సుమారు 45బస్తాలు**

**-తెగుళ్లను దోమ కాటును తట్టుకునే రకం**

**-కంపెనీ ప్రతినిధి అల్లంనేని వాసు**

**-ఇండస్ వ్యాలీ సీడ్స్ ప్రైవేట్ లిమిటెడ్ వారి**

**-కంపెనీ హైబ్రిడ్ వరి రకం జ్యోతి**




కొత్తగూడ అక్టోబర్ 20 (మేజర్ న్యూస్ (సూర్య) కొత్తగూడ మండలం లక్ష్మీపురం గ్రామంలో ఇండస్ వ్యాలీ సీడ్స్ ప్రైవేట్ లిమిటెడ్ వారి హైబ్రిడ్ వరి రకం జ్యోతి రైతు క్షేత్ర ప్రదర్శన నిర్వహించగా పలు గ్రామాలైన దుర్గారాం . లక్మి పురం . గుండ్రపల్లి లడాయి గడ్డ. మైలారం.గ్రామాల నుండి దాదాపు 450 మందికి పైగా రైతులు జ్యోతి వరి వంగడం. ప్రదర్శనలో పాల్గొని వీక్షించడం జరిగింది. జ్యోతి వరి రకం సాగు చేసిన రైతు,మట్ట పల్లి రాజు మాట్లాడుతూ ఇండన్ వ్యాలీ సీడ్స్ ప్రైవేట్ లిమిటెడ్ వరి రకం జ్యోతి సీడ్స్ ప్రస్తుత వాతావరణ పరిస్థితులను తట్టుకొని మంచిగా ఏపుగా పెరిగి వైరస్ లను తట్టుకొని గొలుసు భారీ వస్తుంది వర్ష ప్రభాహానికి పడిపోకుండా ఉంటుంది. ముఖ్యంగా అన్ని రకాల తెగులను తట్టుకొని దిగుబడినిస్తుందని రైతు తెలిపారు. సుమారు ఎకరానికి 45 బస్తాలు దిగుబడి వస్తుందని తెలిపారు. జ్యోతి వరి రకం ను చూసిన రైతులు రైతులు చాలా సంతోషం వ్యక్తం చేశారు. ఈ కార్యక్రమంలో ఇండస్ వ్యాలీ సీడ్స్ ప్రైవేట్ లిమిటెడ్ కంపెనీ ప్రతినిధి అల్లంనేని వాసు, ఓం శ్రీ ముసలమ్మ ఫర్టిలైజర్ పెస్టిసైడ్స్ .సీడ్స్ డిస్ట్రిబ్యూటర్ జంగాల వినయ్ కుమార్ రైతులు పాల్గొన్నారు.

# అవెన్యూ ప్లాంటేషన్ కోసం మంచినీళ్ల పైపులు ధ్వంసం





- సమయంగానీ సమయంలో మొక్కలు నాటుతుండడం....?
- మూడు రోజులుగా మిషన్ భగీరథ నీళ్లు బంద్
- అధికారులు స్పందించి మిషన్ భగీరథ నీళ్లు అందించాలి
- నీటి కోసం అవస్థలు పడుతున్న గ్రామస్తులు

మరిపెడ అక్టోబర్ 20,మేజర్ న్యూస్(సూర్య):మరిపెడ మండలం వీరారం గ్రామానికి మూడు రోజులుగా మిషన్ భగీరథ నీళ్లు సరఫరా కాకపోవడంతో గ్రామస్తులు అవస్థలు పడుతున్నారు. అవెన్యూ ప్లాంటేషన్ కోసం ఫారెస్ట్ అధికారులు గ్రామ ప్రధాన రహదారికి ఇరువైపులా గుంతలతో తొవ్విస్తున్నారు.జెసిబి ద్వారా ఇష్టానుసారంగా గుంతలు తీస్తుండడంతో మిషన్ భగీరథ పైపులైను ధ్వంసం అవుతుంది.దీంతో నీటి సరఫరాకు అంతరాయం ఏర్పడి ప్రజలు ఇబ్బందులు పడుతున్నారు.జూన్,జూలై నెలల్లో నాటవలసిన మొక్కలను సమయంగానీ సమయం అక్టోబర్ నెలలో మొక్కలు నాటుతుండడం ఏమిటని పలువురు ప్రశ్నిస్తున్నారు.మిషన్ భగీరథ అధికారుల సమక్షంలో పైప్ లైన్ గుర్తించి జాగ్రత్తగా గుంతలతోవాల్సింది.కానీ ఇష్టానుసారంగా జెసిబి ద్వారా గుంతలు తవ్వుతుండడంతో పైపు లైన్ ధ్వంసమై వీరారం,తుమ్మల చెరువు తండా తదితర గ్రామాలకు నీటి సరఫరా కావడంలేదని ఆయా గ్రామాల ప్రజలు ఆరోపిస్తున్నారు.ఇప్పటికైనా అధికారులు స్పందించి మిషన్ భగీరథ నీటి సరఫరా అంతరాయం లేకుండా అయ్యేలా చర్యలు తీసుకోవాలని ప్రజలు కోరుతున్నారు.

## ఎస్ జి ఎఫ్ ఐ గేమ్స్ లో ఆర్యభట్ట ప్రథమ స్థానం



తొర్రూర్ అక్టోబర్ 20 మేజర్ న్యూస్ (సూర్య )ఆదివారం వరంగల్ పట్టణంలోజరిగిన తెలంగాణ రాష్ట్ర స్థాయిస్కూల్ గేమ్స్ లలో తొర్రూరు మండలానికి చెందిన ఆర్యభట్ట హై స్కూల్ విద్యార్థులు ప్రథమ బహుమతి పొందారు విజయం సాధించిన విద్యార్థులను పాఠశాల కరస్పాండెంట్ మధుకర్ రెడ్డి అభినందించారు ఈ సందర్భంగా మధుకర్ రెడ్డి మాట్లాడుతూ విద్యార్థులు క్రీడల్లో రాణించినట్లయితే సమాజం పట్ల అవగాహన పెంచుకోవడం జరుగుతుందని క్రీడల వలన మానసిక ఉల్లాసం శారీరక దాడితో పాటు స్నేహభావం పెరుగుతుందని విద్యార్థులకు క్రీడల సర్టిఫికెట్ రిజర్వేషన్ వర్తిస్తుందని కాబట్టి విద్యార్థులు చదువుతోపాటు క్రీడల్లో రాణించి మంచి భవిష్యత్తు ఎంచుకోవాలని పాఠశాల కరస్పాండెంట్ మధుకర్ రెడ్డి విద్యార్థులను కోరారు ఈ సందర్భంగా పాఠశాల విద్యార్థులను అభినందించారు

## మొగుళ్ల పల్లి జెడ్ పి హెచ్ ఎస్ లో ఘనంగా పూర్వ విద్యార్థుల ఆత్మీయ సమ్మేళనం



సమ్మేళనంలో పాల్గొన్న పూర్వ విద్యార్థులు

మొగుళ్లపల్లి అక్టోబర్ 20 మేజర్ న్యూస్ (సూర్య) మొగుళ్లపల్లి మండల కేంద్రంలోని జెడ్పీహెచ్ఎస్ పాఠశాలలో 1992%-%93 బ్యాచ్ పదో తరగతి విద్యార్థులు ఆదివారం పూర్వ విద్యార్థుల ఆత్మీయ సమ్మేళనం నిర్వహించారు.వివిధ రంగాల్లో స్థిరపడిన పూర్వ విద్యార్థులందరు ఒకచోట కలుసుకొని ఆనాటి జ్ఞాపకాలను గుర్తు చేసుకున్నారు. గురువు లేనిదే తమ భవిష్యత్తుకు నాంది లేదని గో గుల నాగరాజు అన్నారు . వారి మాట వినడం వల్ల మేము మాకున్న వివిధ సోర్సెస్ లో స్థిరపడడం జరిగిందన్నారు.అనంతరం నాటి గురువులను మెమెంటో టో,శాలువాలతో ఘనంగా సన్మానించారు.పాఠశాలకు 30 వేల విలువైన సౌండ్సిస్టంను అందజేశారు.ఈ కార్యక్రమంలో ఉపా ధ్యాయులు అయిత రాజయ్య, సుదర్శన్, వెంకటరామనర్సయ్య, సంపెల్లి మో హన్‌రావు, వెంకటేశ్వర్లు, సాంబయ్య, నాగరాజు, ఇక్బాల్, హరినారాయణ, పాఠశాల ప్రస్తుత ప్రధానోపాధ్యాయులు పింగిళి విజయపాల్‌రెడ్డి, పూర్వ విద్యార్థులు పాల్గొన్నారు.



## మొగుళ్ళపల్లి పీహెచ్సీలో నార్మల్ డెలివరీ( ప్రసూతి) చేసిన వైద్యాధికారిని డాక్టర్ నాగరాణి

మొగుళ్ల పల్లి అక్టోబర్ 20 మేజర్ న్యూస్ (సూర్య ) మొగుళ్ళపల్లి ప్రాథమిక ఆరోగ్య కేంద్రంలో వైద్య అధికారిని డాక్టర్ నాగరాణి ఆధ్వర్యంలో ప్రాథమిక ఆరోగ్య కేంద్రంలో రంగాపూర్ గ్రామానికి చెందిన ఇంజపెల్లి మౌనిక 30 సంవత్సరాలు నార్మల్ డెలివరీ 11.06 చేయడం జరిగినది అని తెలిపారు ఆ ఈ పాప 2.8%న్గ్ర% బరువు గా జన్మించడ%ం% చాలా సంతోషకరమన్నారు.తల్లి బిడ్డలు క్షేమంగా ఉన్నారని . మొట్టమొదటిసారిగా మొగుళ్ల పల్లి ఆరోగ్య కేంద్రంలో నార్మల్ డెలివరీ చేయడం మొగుళ్ళపల్లి వైద్య సిబ్బంది చాలా సంతోషపడుతున్నారు. ఇదేవిధంగా ఇకముందు డెలివరీ చేస్తామని ప్రజలకు తెలియజేసారు .ఈ కార్యక్రమంలో డాక్టర్ విద్యాసాగర్ ,స్టాఫ్ నర్స్ కల్పన, ఆశ క్రిష్ణవేణి పాల్గొన్నారు.నార్మల్ డెలివరీ చేయడం పట్ల ఆరోగ్య సిబ్బంది డాక్టర్ నాగరాణి కి శుభాకాంక్షలు తెలియజేసారు

# రేణుక ఎల్లమ్మ తల్లి గుడి నిర్మాణానికి రూ లక్ష విరాళం



కమలాపూర్ అక్టోబర్ 20 మేజర్ న్యూస్ సూర్య :- హనుమకొండ జిల్లా కమలాపూర్ మండలంలోని పెల్లి గ్రామంలో గౌడ కులస్తుల ఇలవేల్పు ఎల్లమ్మ తల్లి గుడి నిర్మాణానికి జమ్మికుంట మండలంలోని మడిపల్లి గ్రామానికి చెందిన ఎన్నారై నేరెళ్ల డాక్టర్ దామోదర్ రూ ఒక లక్ష విరాళం అందజేశారు. భీంపెల్లి గ్రామానికి చెందిన పలువురు గౌడ సంఘం నాయకులు గౌడ కులస్తులు ఎన్నారై అమెరికా డాక్టర్ నేరెళ్ల దామోదర్ ఎండి నీ హైదరాబాదులో తన నివాసంలో కలిసి బీ%శీ%పెల్లి గ్రామంలో రేణుక ఎల్లమ్మ తల్లి దేవాలయం నిర్మిస్తున్నామని దేవాలయం నిర్మాణానికి తమ వంతు సహాయం చేయాలని కోరగా ఆయన వెంటనే స్పందించి దివంగత తమ తల్లిదండ్రుల స్మారకార్థం ఒక లక్ష రూపాయలు విరాళంగా అందజేశారు. ఈ కార్యక్రమంలో గ్రామ గౌడ కుల సంఘం నాయకులు గౌడ కులస్తులు తదితరులు పాల్గొన్నారు.

## రైతు భరోసా కై బి ఆర్ ఎస్ ధర్నా.



కురవి అక్టోబర్ 20 మేజర్ న్యూస్ (సూర్య):బి ఆర్ ఎస్ పార్టీ వర్కింగ్ ప్రెసిడెంట్ కెటిఆర్, జిల్లా పార్టీ అధ్యక్షురాలు మాలోత్ కవిత,మాజీ ఎమ్మెల్యే రెడ్యానాయక్ ల పిలుపు మేరకు బి ఆర్ ఎస్ పార్టీ ఉమ్మడి కురవి మండల కమిటీ ఆధ్వర్యంలో సోమవారం మండల కేంద్రము లో ధర్నా నిర్వహించనున్నట్లు బి ఆర్ ఎస్ పార్టీ కురవి మండల అధ్యక్షులు తోట లాలయ్య తెలిపారు.

## రహదారి ఆక్రమణ దారులకు నోటీసులు జారీ

### అతిక్రమిస్తే కఠిన చర్యలు

### కురవి ఎస్ ఐ గండ్రాతి సతీష్



అక్టోబర్ 20 మేజర్ న్యూస్ (సూర్య):కురవి వీరభద్ర స్వామి గుడి సెంటర్ లో రహదారి ని ఆక్రమించి వ్యాపారం నిర్వహిస్తున్న చికెన్ సెంటర్లు, టిఫిన్ హోటల్స్, బొమ్మల షాప్ కొబ్బరికాయల దుకాణాలతో పాటు పలు వ్యాపార సముదాయాల యాజమాన్యాలకు రోడ్డు ప్రమాదాలు, ఇతర నేరాలు జరగకుండా ఉండుటకు చర్యలలో భాగంగా ముందస్తుగా కురవి ఎస్ ఐ గండ్రాతి సతీష్ ఆదివారం నోటీసులు జారీ జేశారు.ఈ సందర్భంగా ఎస్ ఐ సతీష్ మాట్లాడుతూ నోటీసులని అతిక్రమించిన వారిపై చట్ట పర చర్యలు తీసుకొని జైలు కి పంపడం జరుగుతుందని హెచ్చరించారు.

## గంగమ్మ తల్లి విగ్రహ ప్రతిష్టానమహోత్సవానికి ఎంపికి ఆహ్వానం



కురవి , అక్టోబర్ 20 మేజర్ న్యూస్ (సూర్య): కురవి మండలం అయ్యగారిపల్లి గ్రామంలో ఈనెల 22నహా యాదవుల ఆధ్వర్యంలో నిర్వహిస్తున్న గంగమ్మ తల్లి విగ్రహ ప్రతిష్టానమహోత్సవానికి ఎంపీ బలరాంనాయక్ ను ఆ గ్రామానికి చెందిన యువత ప్రముఖ యూట్యూబర్ అనిల్ కుమార్ యాదవ్, దూదిమెట్ల కార్తీక్,నర్సింగం యాకన్న, నూకల రమేష్, బొల్లు సాయి,బుర్ర ఉదయ్ కిరణ్, బొల్లం వినోద్, బొల్లు వేణు తదితరులు ఆహ్వానించారు.

## డ్రంక్ &డ్రైవ్ వాహన తనికీలు చేసిన సి. ఐ





తొర్రూర్ అక్టోబర్ 20 మేజర్ న్యూస్ (సూర్య ) తొర్రూర్ పట్టణంలోని అన్నారం రోడ్డు బస్టాండ్ కూడలిలో తొర్రూర్ సి ఐ కే జగదీష్ ఆధ్వర్యంలో పలు వాహన తనికీలు డ్రంక్ &డ్రైవ్ చేస్తూ వాహణాలు నడిపే వారి ని తనిఖీ చేసినారు. ట్రాఫిక్ రూల్స్ పాటించని వారిపై తగు చర్యలు తీసుకొన్నారు.వాహనాల కు రిజిస్ట్రేటన్ లేని వాటిని సీజ్ చేస్తా మన్నారు. ట్రాఫిక్ రూల్స్ పాటించి పోలీస్ వారి కి సహక రించాలని అన్నారు. తనిఖీ లో సి ఐ జగదీశ్ తో పాటు ఎస్ ఐ జి. ఉపేందర్ పోలీస్ సిబ్బంది పాల్గొన్నారు.

# రైతాంగాన్ని నట్టేట ముంచిన కాంగ్రెస్ ప్రభుత్వం





### ఇచ్చిన మాట ప్రకారం వానాకాలం రైతుబంధు విడుదల చేయాలి

### కొత్త గూడ బి ఆర్ ఎస్ మండల పార్టీ అధ్యక్షులు, కొమ్మన బోయిన బోయిన వేణు యాదవ్

కొత్తగూడ, అక్టోబర్, 20 (మేజర్ న్యూస్ (సూర్య) ఎన్నికల్లో ప్రజలకు అనేక హామీలు ఇచ్చి గద్దెను ఎక్కిన కాంగ్రెస్ ప్రభుత్వం రైతులను మోసం చేసిందని ఆరోపిస్తూ మహబూబాబాద్ జిల్లా కొత్తగూడ మండల కేంద్రంలోని అంబేద్కర్, సెంటర్లో బీఆర్ఎస్ పార్టీ శ్రేణులు రోడ్డుపై బైఠాయించి ధర్నా నిర్వహించారు. సీఎం రేవంత్ రెడ్డి డౌన్ డౌన్, ఇదేమి రాజ్యం ఇదేమి రాజ్యం దొంగల రాజ్యం దోపిడి రాజ్యం, రైతులను మోసం చేసిన కాంగ్రెస్ ప్రభుత్వం డౌన్ డౌన్, అంటూ రైతు భరోసా అమలు చేయాలని వారు పెద్ద ఎత్తున నిరసన గలం వినిపించారు. దీంతో ఇరువైపులా రాకపోకలు నిలిచిపోవడంతో పోలీసులు ధర్నా చేస్తున్న బీఆర్ఎస్ పార్టీ శ్రేణులను విరమించారు .ఈ సందర్భంగా బీఆర్ఎస్ మండల పార్టీ అధ్యక్షుడు కొమ్మనబోయిన వేణు యాదవ్ మాట్లాడుతూ కాంగ్రెస్ పార్టీ ఎన్నికల్లో ప్రజలను మభ్యపెడుతూ అమలుకాని హామీలను ఇచ్చి తీర గద్దెనెక్కి హామీలు అమలుపరచకుండా అటూ ప్రజలను ఇటు రైతులను ప్రతీ వర్గాన్ని మోసం చేసిందని అన్నారు. రైతు భరోసాను ఎకరానికి రూ. 10000 నుండి రూ.15 వేల వరకు పెంచుతూ అమలు కాని హామీలు ఇచ్చి నేడు రైతులకు ఖరీఫ్ సీజన్ అయిపోతున్నా కూడా ఇంతవరకు ఒక రూపాయి కూడా అందించిన దాఖలాలు లేవని తెలిపారు. రైతు బంధు పై పలుమార్లు మాట తప్పిన ప్రభుత్వం.. రైతులు ఇప్పుడా అప్పుడ రైతు బంధు వస్తుందని ఎదురుచూస్తున్న తరుణంలో వ్యవసాయ శాఖ మంత్రి తుమ్మల నాగేశ్వరరావు రైతు భరోసా ఇప్పట్లో లేనట్లే అని చెప్పడం రైతులను నిండా మోసం చేయడమేనని అన్నారు. ఇప్పటికైనా కాంగ్రెస్ ప్రభుత్వం రైతులకు ఇచ్చిన మాట నిలబెట్టుకుని ఎకరానికి15 వేల రూపాయల రైతు భరోసా వెంటనే అందించి వారిని ఆదుకోవాలని లేనిపక్షంలో ప్రభుత్వం మెడలు వంచి రైతు భరోసాను అందించే వరకు పోరాడుతామని వారు ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు.ఈ కార్యక్రమంలో మండల అధికార ప్రతినిది నెహ్రూ నాయక్.మాజీ ఎంపీపీ దారం స్వామి.మాజీ ఎంపీటీసీ మోకాళ్ళ సంతోషరాణి వెంకటేష్. నన్నబోతుల స్వప్న లింగన్న. మాజీ సర్పంచ్ భూపతి తిరుపతి. బానోత్ వీరన్న. అజ్మీర రజిత రమేష్.పెనక సమయ్య. జాటోత్ రవి. మండల నాయకులు గజ్జి రామన్న పసుల గట్టయ్య,జిమ్మిడి శ్రీను పత్తిపాక వెంకన్న గుంజేడు ముసలమ్మట్రస్ట్ బోర్డు మాజీ చెర్మన్ వాసం వెంకన్న గ్రామ పార్టీ అధ్యక్షులు బొల్లు రవి. బానోత్ పరమేష్. కొనకటి సంపత్. మాలోత్ వీరన్న. ఉల్లెంగుల,బాలకొమురయ్య.కుంజ రాజశేఖర్. భూక్య హరి శంకర్. మాన్సింగ్.తదితరులు పాలుగోన్నారు.

# రైతులకు ఇచ్చిన హామీలను నెరవేర్చుటలో కాంగ్రెస్ ప్రభుత్వం విఫలం



### రైతులకు ఇచ్చిన హామీలను వెంటనే నెరవేర్చాలి

### బీఆర్ఎస్ ఆధ్వర్యంలో రాస్తారోకో

కేసముద్రం,అక్టోబర్ 20, మేజర్ న్యూస్ (సూర్య)రాష్ట్రంలో సార్వత్రిక ఎన్నికల సమయంలో కాంగ్రెస్ పార్టీ రైతులకు హామీలు ఇచ్చి, అధికారంలోకి వచ్చిన తర్వాత ఇచ్చిన హామీలు నెరవేర్చడంలో విఫలం అయిందని మాజీ జడ్పీటీసీ సభ్యులు రావుల శ్రీనాథ్ రెడ్డి, మాజీ మార్కెట్ చైర్మన్ నీలం సుహాసుని దుర్గేష్ అన్నారు. ఆదివారం బిఆర్ఎస్ రాష్ట్ర కమిటీ ఇచ్చిన పిలుపు మేరకు కేసముద్రం బిఆర్ఎస్ మండల కమిటీ ఆధ్వర్యంలో మండల కేంద్రంలోని అంబేద్కర్ సెంటర్ లో ఆందోళన కార్యక్రమం చేపట్టారు.ఈ సందర్భంగా జడ్పీటీసీ శ్రీనాథ్ రెడ్డి , మాజీ మార్కెట్ చైర్మన్ సుహాసిని దుర్గేష్ మాట్లాడుతూ రైతులకు సకాలంలో రుణమాఫీ చేస్తామని చెప్పి ఇప్పటికి రుణమాఫీ పూర్తి చేయలేదని విమర్శించారు. వ్యవసాయానికి పెట్టుబడి సాయం కింద రైతుబంధు ఇవ్వలేదని,రాష్ట్రంలో ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి ప్రజా వ్యతిరేక పాలన కొనసాగిస్తున్నారని అన్నారు. ప్రతిపక్ష ప్రజా ప్రతినిధులను ఇబ్బందులు పెట్టే విధంగా ముఖ్య మంత్రి వ్యవహరిస్తున్నా రని వీటిని ప్రజలు గమనిస్తున్నారన్నారు. హైడ్రా పేరుతో పేద ప్రజలను భయాందోళన గురిచేస్తున్నారని ఇలాంటి ప్రభుత్వానికి రానున్న రోజుల్లో ప్రజలు, రైతుల చేతుల్లో గుణపాఠం తప్పదని అన్నారు. ఈకార్యక్రమంలో బీఆర్ఎస్ పార్టీ మండల అధ్యక్షులు మహమ్మద్ నజీర్ అహ్మద్, ప్రధాన కార్యదర్శి కమటం శ్రీనివాస్,పట్టణ అధ్యక్షులు గుగులోత్ వీరు నాయక్, జాటోత్ హరీష్ నాయక్, కొండ్రెడ్డి రవీందర్ రెడ్డి, గణపారపు రమేష్, గంధసిరి సోమయ్య, ఎన్నమాల ప్రభాకర్ , భూక్య రాజు, మాజీ మండల బీఆర్ఎస్ అధ్యక్షులు మోడెం రవీందర్ గౌడ్,మాజీ ఎంపీటీసీ సట్ల వెంకన్న, శతకోటి నరేష్ యాదవ్, దండు శ్రీను, గుల్లేపల్లి రాజేష్, మహమ్మద్ రఫీ, సింగంశెట్టి ఏకాంతం తో పాటు పలువురు బీఆర్ఎస్ పార్టీ నాయకులు పాల్గొన్నారు.

## పి ఏ సి ఎస్ చైర్మన్ కుమార్తె వివాహ పరిచయ వేదిక



తొర్రూర్ అక్టోబర్ 20 మేజర్ న్యూస్ (సూర్య )తొర్రూర్ పి ఏ సి ఎస్ చైర్మన్ కాకిరాల హరిప్రసాద్ రావు గారి స్వగ్రామం తొర్రూర్ మండలం సోమారం గ్రామం లో కూతురి వివాహ మహోత్సవ సందర్భం గా కూతురు అల్లుడిని తొర్రూర్ మండలం లోని జర్నలిస్ట్ మిత్రులందరి ని పిలిచి పరిచయం చేసినారు. జర్నలిస్తులు అందరూ కలిసి నూతన వధూవరులను ఆశీర్వధించి నారు.తొర్రూర్ మండలం లోని జర్నలిస్ట్ లు అందరూ పాల్గొన్నారు.

## విద్యుత్ వినియోగదారుల సదస్సును జయప్రదం చేయాలి

### - మండల విద్యుత్ శాఖ ఏఈ పావని

మరిపెడ,అక్టోబర్ 20,మేజర్ న్యూస్(సూర్య):విద్యుత్ వినియోగదారుల సదస్సును జయప్రదం చేయాలని మరిపెడ మండల విద్యుత్ శాఖ ఏఈ పావని ఆదివారం ఒక ప్రకటనలో తెలిపారు.మరిపెడ, నర్సింహులపేట,చిన్నగూడూరు మూడు మండలాల వినియోగదారుల సదస్సును చిన్నగూడూరు మండల కేంద్రంలోని విద్యుత్ ఉప కేంద్ర కార్యాలయంలో సోమవారం నిర్వహిస్తున్నామని తెలిపారు.ఈ సదస్సులో విద్యుత్ నియంత్రికలు మార్చడం,ఓల్టేజ్ హెచ్చుతగ్గులు,లోపాలు, మీటర్లు మార్చుకోవడం,డిస్ట్రిబ్యూషన్ సిస్టం పెంపుదల,నూతన సర్వీసుల క్రమబద్ధీకరణ,సర్వీస్ పేరు మార్పు,మీటర్ల కేటగిరీల మార్పుపై మూడు మండలాల ప్రజలు రాతపూర్వకంగా ఫిర్యాదులు అందించవచ్చునన్నారు.ఈ సదస్సుకు టీజీ ఎన్పీడీసీఎల్ విద్యుత్తు వినియోగదారుల ఫోరం చైర్మన్ ఎన్ వి వేణుగోపాల చారి,టెక్నికల్ మెంబర్ రమేష్,ఫైనాన్స్ మెంబర్ చరణ్ దాస్,ఇండిపెండెంట్ సభ్యుడు రామారావు ఈ సదస్సులో పాల్గొననున్నట్లు ఆయన తెలిపారు.ఈ సదస్సు ఉదయం 10 గంటలకు నుంచి మధ్యాహ్నం ఒంటిగంట వరకు నిర్వహిస్తున్నట్లు ఈ అవకాశాన్ని విద్యుత్ వినియోగదారులు సద్వినియోగం చేసుకోవాలని సూచించారు

## గుర్తు తెలియని వాహనం ఢీకొని మహిళ మృతి



పరకాల రూరల్ అక్టోబర్ 20 మేజర్ న్యూస్: పరకాల మండలం కామారెడ్డి పల్లి గ్రామ శివారులో హనుమాన్ కాటన్ ఇండస్ట్రీ లో పనిచేస్తున్న మహారాష్ట్రకు చెందిన షేక్ శాసిన్ వయస్సు 48 గుర్తుతెలియని వాహనం ఢీకొని అక్కడికి అక్కడే మృతిచెందడం జరిగింది. భర్త షేక్ షాహిన్ అబ్దుల్ వివరాల ప్రకారం మా భార్య ఉదయం లేచి రోడ్డు పక్కన ఉన్న రేకుల షెడ్ వద్ద మొఖం కడుక్కుంటుండగా గూడెప్పాడు నుండి వస్తున్న కారు స్పీడ్ గా వచ్చి ఢీకొట్టడం జరిగింది. కారు ఆగకుండా పరారీ కావడం జరిగిందని వాహనంపై డ్రైవర్ పై చట్టరీత్యాచారి గారు తీసుకుని తగు న్యాయం చేయాలని పోలీస్ స్టేషన్ లో ఫిర్యాదు చేయడం జరిగిందని తెలిపారు. భర్త ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసి దర్యాప్తు చేపట్టడం జరిగిందని సిఐ క్రాంతి కుమార్ తెలిపారు.

# ఖరీఫ్ సీజన్ కు రైతు భరోసా పోయినట్లే నా... మంత్రి



### బిఆర్ఎస్ మండల పార్టీ అధ్యక్షులు బల్గురి తిరుపతిరావు ఆధ్వర్యంలో మహాధర్నా

మొగుళ్ళపల్లి, అక్టోబర్ 20, మేజర్ న్యూస్ (సూర్య )వానాకాలం రైతు భరోసా ను ఎగగొట్టటం రాష్ట్ర రైతాంగాన్ని మోసం చేయటమే కాకుండా ఖరీఫ్ సీజన్లో రైతు భరోసా పోయినట్లేనా మంత్రి అని బి ఆర్ఎస్ పార్టీ మండల అధ్యక్షుడు భల్గు రి తిరుపతిరావు అన్నారు. ఆదివారం బి ఆర్ఎస్ పార్టీ ఆధ్వర్యంలో మొగుళ్ల పల్లి మండల కేంద్రంలో మహా ధర్నా నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ కాంగ్రెస్ గెలిస్తే రైతుబంధుకు రాం రాం అని గత అసెంబ్లీ ఎన్నికలో కేసీఆర్ మాటలను రేవంత్ రెడ్డి సర్కార్ అక్షరాల నిజం చేసింది అని అన్నారు.ఈ ఖరీఫ్ సీజన్ కు రైతు భరోసా పోయినట్లేఅని వ్యవసాయ శాఖ మంత్రి తుమ్మల నాగేశ్వరరావు ఇచ్చిన ప్రకటన రైతులను నట్టేట ముంచడమే అన్నారు . అందుకు నిరసగా భూపాలపల్లి మాజీ ఎమ్మెల్యే గండ్ర వెంకటరమణారెడ్డి పిలుపుమేరకు మొగుళ్లపల్లి మండల కేంద్రంలో మహా ధర్నా చేపట్టడం జరిగిందన్నారు.

వానాకాలం పంట సీజన్ కు రైతుబంధును పూర్తిగా ఈ ప్రభుత్వం ఎగ్గొట్టేసింది అని అన్నారు.లక్షలాది మంది రైతుల నోట్లో మట్టి కొట్టింది.రేపు, మాపు అంటూ నెట్టుకొస్తున్నప్పుడే ఈ ప్రభుత్వం మీద అనుమానం కలిగింది అని అన్నారు.ఇప్పుడు స్వయంగా వ్యవసాయ శాఖ మంత్రి తుమ్మల నాగేశ్వర్ రావు చేతులేస్తున్నట్లు ప్రకటించారు. మీ చేతగానీ తనంతో రైతన్నలను మోసం చేస్తామంటే ఊరుకునేలేదు అని అన్నారు.వెంటనే రైతుల ఖాతాలో రైతు భరోసా వేయాల్సిందేనని డిమాండ్ చేశారు.ఎకరానికి 15000 రైతు భరోసా ఇచ్చేవరకు బిఆర్ఎస్ పార్టీ తరఫున పోరాటం చేస్తామని తెలిపారు. ఈ కార్యక్రమంలో చిట్యాల మాజీ వ్యవసాయ శాఖ కమిటీ చైర్మన్ కొడారి రమేష్ యాదవ్, మాజీ జెడ్పిటిసి జోరుక సదయ్య మాజీ సర్పంచ్లు, నరహరి వెంకట్ రెడ్డి, దానబోయిన రాములు, గాలి చంద్రమౌళి, ఎస్సీ సెల్ మండల అధ్యక్షులు నేర్పాటి శ్రీనివాస్, మాజీ డైరెక్టర్ ముడుపు రవీందర్ రెడ్డి, సీనియర్ నాయకులు, చెక్క శ్రీధర్, దేవుని కుమార్, బోయిని స్వామి, రహీం, బైరగోని లవన్న, సప్పిడి సంపత్, సాంబయ్య, జగ్గారావు, రవీందర్రావు,యూత్ నాయకులు జాన్నె కమలాకర్, దార్ల ఆనంద్, తూముల నరేందర్, పార్టీ నాయకులు కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

# తెలంగాణ ఉద్యమకారులకు ఉద్యమ బంధు ప్రకటించాలి

### -కాంగ్రెస్ ప్రభుత్వం ఉద్యమకారులను ఆదుకోవాలి

### -తెలంగాణ ఉద్యమకారుల

### -ఫోరమ్ జిల్లా అధ్యక్షులు రజని కాంత్

పర్వతగిరి 20అక్టోబర్ (మేజర్ న్యూస్ సూర్య) తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం తెలంగాణ ఉద్యమకారులకు ఉద్యమ బంధును ప్రకటించాలని తెలంగాణ ఉద్యమకారుల ఫోరమ్ జిల్లా అధ్యక్షుడు నందగిరి రజిని డీమాండ్ చేశారు.పర్వతగిరి మండల కేంద్రంలో ఏర్పాటు చేసిన తెలంగాణ ఉద్యమకారుల ఫోరమ్ సమావేశానికి ముఖ్య అతిథిగా తెలంగాణ ఉద్యమకారుల జిల్లా అధ్యక్షుడు రజినికాంత్ ముఖ్య అతిథిగా హాజరయ్యారు. ఈ సందర్బంగా ఉద్యమకారులు ఎదుర్కొన్న సమస్యలు అడిగి తెలుసుకొని అనంతరం మాట్లాడారు. తెలంగాణ ఉద్యమకారులను రాష్ట్ర ప్రభుత్వం ఆదుకోవాలని కోరారు. ఎన్నికల ముందు కాంగ్రెస్ పార్టీ ఎన్నికల మేనిఫెస్టోలో పొందుపరిచిన ప్రతి ఒక్క హామీని నెరవేర్చాలని ప్రభుత్వానికి విజ్ఞప్తి చేశారు.ప్రతి ఉద్యమకారుడికి 250 గజాల ఇంటి స్థలం కేటాయించి జారండ్ ప్రభుత్వం తరహాలో ప్రతి నెల ఉద్యమకారుడుకి 25 వేల రూపాయలు పెన్షన్ అందజేయాలని కోరారు.అదేవిదంగా తెలంగాణ ఉద్యమకారులను గుర్తించడానికి ప్రత్యేక కమిటీలు ఏర్పాటు చేయాలని ఉద్యమకారులకు



గుర్తింపు కార్డులు ఇచ్చి ఉచిత రైలు, బస్సు సౌకర్యాలు కల్పించాలని కోరారు. తెలంగాణ ఉద్యమకారుల ఆత్మ గౌరవం, సంక్షేమం కోసం తెలంగాణ ఉద్యమకారుల ఫోరమ్ పాటుపడుతుందని తెలిపారు.ఈ సమావేశంలో తెలంగాణ ఉద్యమకారుల ఫోరమ్ రాష్ట్ర ఉపాధ్యక్షులు ఆకుల సాంబరావు, జిల్లా అధ్యక్షులు నందగిరి రజనీకాంత్, వరంగల్ జిల్లా మహిళా విభాగం అధ్యక్షురాలు నల్ల వంటలక్క, నియోజకవర్గ కన్వీనర్ చిలువేరు రమేష్, జిల్లా ప్రధాన కార్యదర్శి కౌడగాని రజిరు,జిల్లా కార్యదర్శి అల్లి యాదగిరి, వరంగల్ జిల్లా ఉపాధ్యక్షులు మహేశ్వరం వేణు,పర్వతగిరి మండల అధ్యక్షులు చల్లా వెంకన్న కోశాధికారి గరుకు రాజు సహాయ కార్యదర్శి గోల్లపెల్లి హరికృష్ణ ఎండీ గబ్బర్ కత్తుల శ్రీనివాస్ నాగరాజు తదితరులు పాల్గొన్నారు.

# ఎమ్మెల్సీ ఏవీఎన్ రెడ్డికి వినతిపత్రం అందజేత




కేసముద్రం,అక్టోబర్ 20, మేజర్ న్యూస్ (సూర్య): హైదరాబాద్ లో జరిగిన తెలంగాణ ప్రాంత ఉపాధ్యాయ సంఘం రాష్ట్ర కార్యనిర్వాహకవర్గ సమావేశంలో పెండింగ్ లో ఉన్న 5 డీఏ లు,నూతన పీఆర్సీ అమలు,పెండింగ్ బిల్లులు, జీవో 317 బాధితులకు స్థానికత ఆధారంగా వారి సొంత జిల్లాలకు వెళ్లే విధంగా చూడాలని,మోడల్ స్కూల్ అన్ని రకాల సమస్యలను పరిష్కరించాలని , కస్తూరి భా గాంధీ బాలికల విద్యాలయంలో పనిచేస్తున్న ఉపాధ్యాయినిలకు టైమ్ స్కేల్ వర్తించే విధంగా చూడాలని,వివిధ రకాల గురుకులాల సమయ పాలనలో మార్పు చేయాలని టీపీయుఎస్ ఎమ్మెల్సీ ఏవీఎన్ రెడ్డి కి ఆ సంఘం మానుకోట జిల్లా అధ్యక్ష, ప్రధాన కార్యదర్శులు జంజిరాల నాగరాజు,గుడిబోయిన గోపికృష్ణ వినతి పత్రం అందజేశారు.

# బిఆర్ఎస్ పార్టీ ఆధ్వర్యంలో నిరసన



## రైతులకు అండగా మేము ఉంటాం మండల ముఖ్య నాయకులు

ఖానాపూరం అక్టోబర్ 20,సూర్య మేజర్ న్యూస్: ఆదివారం రోజు బిఆర్ఎస్ రాష్ట్ర సీనియర్ నేత నర్సంపేట మాజీ శాసనసభ్యులు పెద్ది సుదర్శన్ రెడ్డి ఆదేశానుసారం ఖానాపూర్ మండల బిఆర్ఎస్ పార్టీ ఆధ్వర్యంలో రాస్తారోకో నిర్వహించి నిరసన వ్యక్తం చేయడం జరిగింది.ఈ సందర్భంగా మాజీ ఎంపీపీ వేములపల్లి ప్రకాష్ రావు మరియు ఏఎంసీ మాజీ చైర్మన్ బత్తిని శ్రీనివాస్ గౌడ్ మండల పార్టీ అధ్యక్షులు మహాలక్ష్మి వెంకట నర్సయ్య మాట్లాడుతూ అకాల వర్షాలతో పత్తి ,మిర్చి ,వరి పంటలు దెబ్బతిని రైతుల ఇబ్బంది పడుతున్న పరిస్థితుల లో రైతులకు అండగా నిలబడాల్సిన ప్రభుత్వం వానాకాలం రైతు భరోసాను ఎగగొట్టటం రాష్ట్ర రైతాంగాన్ని మోసం చేయటమే అని.వర్షాకాలానికి రైతు భరోసా పోయినట్లే అని తుమ్మల చేసిన ప్రకటనపై ఆగ్రహం వ్యక్తం చేశారు కాంగ్రెస్ గెలిస్తే రైతుబంధుకు రాం రాం చెబుతున్నారన్న కేసీఆర్ మాటలను రేవంత్ రెడ్డి సర్కార్ అక్షరాల నిజం చేసింది.

వానాకాలం పంట సీజన్ కు రైతుబంధును పూర్తిగా ఎగ్గొట్టేసింది.లక్షలాది మంది రైతుల నోట్లో మట్టి కొట్టింది. ఎద్దు ఏడ్చినా ఏవుసం, రైతు ఏడ్చినా రాజ్యం బాగుపడదంటారు.అధికారంలోకి వచ్చిన తర్వాత అన్ని విధాలుగా రైతును ఏడిపిస్తున్న కాంగ్రెస్ కు ఉసురు తప్పదు నీ దగాకోరు మాటలు నమ్మి గెలిపించిన రైతులను అరిగోస పెడుతున్నారు. రైతులతో చెలగాటమాడితే మాడి మసి అవక తప్పదు రుణమాఫీ మోసం చాలదన్నట్లు.ఇప్పుడు రైతు భరోసాలోనూ దగానే.ఎట్టి పరిస్థితుల్లో రైతులకు పెట్టుబడి సాయం ఇవ్వాల్సిందే.రైతులకు బీఆర్ఎస్ అండగా ఉంటుంది. రుణమాఫీ, రైతు భరోసా ఇచ్చే వరకు కాంగ్రెసును వదిలేది లేదు. తెలంగాణలో ఆరు గ్యారెంటీలు పేరుతో అధికారంలోకి వచ్చిన కాంగ్రెస్ ప్రభుత్వం రైతులను మోసం చేసింది. రైతుభరోసా క్రిందా ఎకరాకు రెండు పంటలకు 15000 ఇస్తానని హామీ ఇచ్చి ఇప్పటివరకు ఆరుసార్లు ప్రకటన చేసి దసరాకు కూడా రైతు భరోసా ఇస్తామని చెప్పింది . వ్యవసాయ శాఖ మంత్రి తుమ్మల నాగేశ్వరరావు ఈ ఖరీఫ్ కు రైతు భరోసా ఇవ్వలేం అని చెప్పడం తెలంగాణ రైతులను మోసం చేయడమే. రైతులకు అండగా ఉండాల్సిన ప్రభుత్వం అనేక ఆంక్షలు విధించి రుణమాఫీ చేయకుండా తప్పించుకుని నేడు రైతు భరోసాను ఎగ్గొట్టి ఈ వానాకాలం ధాన్యం కొనుగోళ్లలో వరి ధాన్యం క్వింటాల్ కు 500 రూపాయలు బోనస్ ఇస్తామని ప్రకటించి ఆ బోనస్ కూడా ఎగ్గొట్టడానికి అనేక కొర్రీలు పెట్టే ప్రయత్నం చేస్తుండడం అత్యంత దారుణమైన పరిస్థితి అని ఈ కాంగ్రెస్ ప్రభుత్వ రైతు వ్యతిరేక వైఖరి నీ ఖండిస్తున్నామని వారిచ్చిన హామీలు నెరవేర్చేంతవరకు ఈ కాంగ్రెస్ ప్రభుత్వాన్ని వదిలే ప్రసక్తే లేదని బిఆర్ఎస్ పార్టీ ఆధ్వర్యంలో ప్రజల తరపున పోరాటాలు నిర్వహిస్తామని తెలిపారు.ఈ కార్యక్రమంలో మాజీ సర్పంచులు కాస ప్రవీణ్ కుమార్, భూసబోయిన రమా అశోక్, పద్మావతి వెంకన్న ,గుగ్లోత్ సుమన్, జాటోత్ అశోక్ మాజీ ఎంపీటీసీలు షేక్ సుభాన్ బి మౌలానా, బోడ పూలు నాయక్ ,మర్రి రామస్వామి కవిత ,షేక్ మస్తాన్ పిఏసిఎస్ వైస్ చైర్మన్ దేవినేని వేణు కృష్ణ గ్రామ పార్టీ అధ్యక్షులు మచ్చిక అశోక్ గౌడ్, ఎస్ కే యాకుబ్ పాషా,మేకల కుమారస్వామి ఫైండ్ల యాదగిరి బంధారపు శ్రీను ,సొసైటీ డైరెక్టర్లు వార్డ్ నెంబర్లు క్లస్టర్ ఇంచార్జిలు రైతు సంఘాల అధ్యక్షులు పొప్పడి పూర్ణచందర్, లాగినేని ఎల్లయ్య ఉప్పు రాజు ,ఎస్.కె అజార్, దెబ్బట ఉపేందర్ ఎస్కె నాగులు మీరా, ఆబోతు అశోక్ ,ఎస్కె అల్లావుద్దీన్ నేలమారి నాగరాజు పసునూరి వెంకన్న ,జలగం బాబు, జాటోద్ బాలు అన్ని గ్రామాల ముఖ్య కార్యకర్తలు రైతులు పాల్గొనడం జరిగింది.

# ప్రభుత్వం స్వర్ణకారుల సంక్షేమ బోర్డు ఏర్పాటు చేయాలి




## స్వర్ణకారుల సంఘం రాష్ట్ర అధ్యక్షులు వింజయామూరి రాఘవాచారి

భూపాలపల్లి టౌన్ అక్టోబర్ 20 మేజర్ న్యూస్ సూర్య: స్వర్ణకారుల సంక్షేమం కోసం ప్రభుత్వం వెంటనే స్పందించి సంక్షేమ బోర్డును ఏర్పాటు చేయాలనిస్వర్ణకారుల సంఘం రాష్ట్ర అధ్యక్షులు వింజ యామూరి రాఘవాచారి అన్నారు.ఆదివారం జిల్లా కేంద్రంలోని సింగరేణి ఫ్యాంక్షన్ హాల్లోజయ శంకర్ భూపాలపల్లి జిల్లా స్వర ్ణకారుల సంఘం నూతన కార్యవర్గం ప్రమాణస్వీకార కార్యక్రమంలో స్వర్ణకార సంఘం రాష్ట్ర అధ్యక్షులు వింజయామూరి రాఘవాచారి ముఖ్య అతిథిగా హాజరై స్వరణకార సంఘ జెండా ఆవిష్కరించి జ్యోతి ప్రజ్వలన చేసి కార్యక్రమాన్ని ప్రారంభించారు.అనంతరం జిల్లా అధ్యక్షుడు రామగిరి సదానంద చారి, ప్రధాన కార్యదర్శిగా కట్ట శంకర మూర్తి లను ప్రమాణ స్వీకారం చేయించారు.అనంతరం జిల్లా అధ్యక్షులు రామగిరి సదానందా చారి ఉపాధ్యక్షులు,కార్యవర్గ సభ్యులచే ప్రమాణ స్వీకారం చేయించారు.ఈ సందర్భంగా రాష్ట్ర అధ్యక్షులు మాట్లాడుతూ₹ సమాజంలో స్వర్ణకారులు పాత్ర ఎంతో కీలకంగా ఉంటుందని ప్రతి గ్రామంలో పూర్వం నుండి స్వర్ణకారులు ప్రతి శుభకార్యాలలో అభరణాలు తయారుచేసి అందించడం ఆనవాయితీగా వస్తుందనిప్రస్తుత పరిస్థితుల్లో స్వర్ణకారులు తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొంటున్నారని,గ్రామాల్లో పనీ చేస్తున్న స్వర్ణకారులు ఎదుర్కొంటున్న ఇబ్బందులను ప్రభుత్వం గుర్తించాలని స్వర్ణకారుల వెల్ఫేర్ బోర్డు ఏర్పాటు చేయాలని స్వర్ణకారులు ఆత్మహత్య ల నుండి కాపాడాలనితగిన న్యాయం చేయాలని ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు.జిల్లా అధ్యక్షులు రామగిరి సదానంద చారి మాట్లాడుతూతనపై నమ్మకం ఉంచి మొట్ట మొదటి సారిగా కార్యవర్గంలో ఏకగ్రీవంగా అధ్యక్షునిగా ఎన్నుకున్నందుకు జిల్లా లోని స్వర్ణకార సభ్యులకు కృతజ్ఞతలు తెలిపారు.జిల్లాలోని స్వర్ణకారులు సమస్యలపై పోరాడుతానని ప్రతి నిత్యం స్వర్ణకారులకు అండగా నిలుస్తామని స్వర్ణకారులు న్యాయమైన డిమాండ్ లను రాష్ట్ర కమిటి దృష్టికి,ప్రభుత్వం దృష్టికి తీసుకెళ్తామని తెలిపారు. ఈ కార్యక్రమంలో రాష్ట్ర ప్రధానకార్యదర్శి చేపూరి వెంకట స్వామి, కోశాధికారి గొట్టి ముక్కుల చంద్ర శేఖర్,ఉమ్మడి వరంగల్ జిల్లా అధ్యక్షులు కట్ట ఈశ్వర చారి, జిల్లా స్వర్ణకార సంఘం కోశాది కారి కొండపాక రాజేష్ ,పట్టణ సంఘం నాయకులు,కార్యవర్గ సభ్యులు పాల్గొన్నారు.



# ముదిరాజ్ మహాసభ యువత విభాగం ఉపాధ్యక్షుడిగా జోడు ప్రదీప్



గణపురం అక్టోబర్ 20 మేజర్ న్యూస్ సూర్య: తెలంగాణ ముదిరాజ్ మహాసభ జయశంకర్ జిల్లా భూపాలపల్లి యూత్ ఉపాధ్యక్షుడిగా జోడు ప్రదీప్ ముదిరాజ్ ను నియమిస్తూ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి ముదిరాజ్,రాష్ట్ర ముదిరాజ్ మహాసభ యువత విభాగం అధ్యక్షులు పండుగ బాలు ముదిరాజ్ ఆదివారం నియామక పత్రం అందజేశారు. జిల్లా ముదిరాజ్ మహాసభ అధ్యక్షుడు జోరుక సదయ్య ముదిరాజ్ అధ్యక్షతన జరిగిన సమావేశంలో రాష్ట్ర ప్రధాన కార్యదర్శి పల్లెబోయిన అశోక్ ముదిరాజ్ హాజరయ్యారు. ముదిరాజ్ మహాసభ జిల్లా ఉపాధ్యక్షుడిగా జోడు ప్రదీప్ ముదిరాజ్ ను నియమించినట్లు ఆయన తెలిపారు. ప్రదీప్ ముదిరాజ్ మాట్లాడుతూ తనమీద నమ్మకంతో జిల్లా ఉపాధ్యక్షుడిగా నియమించిన తెలంగాణ ముదిరాజ్ మహాసభ అధ్యక్షులు డాక్టర్ బండా ప్రకాష్ ముదిరాజ్ కు ప్రత్యేక కృతజ్ఞతలు తెలిపారు. తనపై నమ్మకం ఉంది అప్పజెప్పిన ఈ బాధ్యతలను పూర్తిగా న్యాయం చేస్తానని అన్నారు. ప్రతి ఒక్కరికి రుణపడి ఉంటానని చెప్పారు. ఈ కార్యక్రమంలో ముదిరాజ్ మహాసభ జిల్లా అధ్యక్షులు జోరుక సదయ్య ముదిరాజ్, జిల్లా ఉపాధ్యక్షుడు చాడ కిష్ట స్వామి ముదిరాజ్ మత్స్య శాఖ జిల్లా చీఫ్ ప్రమోటర్ చేలుకల పాణి ముదిరాజ్ మహాసభ జిల్లా ప్రధాన కార్యదర్శి వేముల రాజమౌళి ఉపాధ్యక్షులు జోడు శ్రీను,సాద మల్లయ్య గణపురం మండల అధ్యక్షులు బోయిని సాంబయ్య ముదిరాజ్ జిల్లా యూత్ వర్కింగ్ ప్రెసిడెంట్ దార్ల ఆనంద్ జిల్లా యూత్ అధ్యక్షులు మారబోయిన ధనుంజయ్ ప్రధాన కార్యదర్శి పిట్టల కేశవులు తదితరులు పాల్గొన్నారు.

## పదవీ విరమణ పొందిన ఉద్యోగుల బెనిఫిట్స్ అమలు చేయాలి

పర్వతగిరి (అక్టోబర్ 20)న్యూస్ సూర్యా న్యూస్: ఈ వార్షిక సంవత్సరం లో ఏప్రిల్ నుండి నేటి వరకు రిటైర్డ్ అయిన ఉద్యోగస్తుల సంబంధించిన బెనిఫిట్స్ ఇప్పటివరకు రాలేదు అని ఆవేదనను రిటైర్డ్ ఎంప్లాయిస్ అసోసియేషన్ సభ్యులు జూకంటి సత్యనారాయణ పత్రికా ముఖంగా ఆదివారం వ్యక్తం చేశారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ రిటైర్మెంట్ తర్వాత ఇల్లు కట్టుకోవడం కోసం ఇంట్లో వివాహ శుభకార్యాల కోసం ఇతర వ్యవహారాల కోసం కుటుంబ నిత్య అవసరాల కోసం రిటైర్మెంట్ తదుపరి వచ్చే బెనిఫిట్స్ కోసం ప్రతి ఇంట్లో ఎదురు చూస్తుంటాం. కానీ ప్రస్తుత ప్రభుత్వం మా పట్ల అవిశ్రాంత ఉద్యోగుల పట్ల వివక్షతను చూపిస్తున్నారు. తమ సమస్యల ను గుర్తించి ప్రభుత్వం ద్వారా తమకు రావలసిన గ్రాటిట్యూడ్ ఫండ్ మరియు ప్రావిడెంట్ ఫండ్ అదే విధంగా ఇతర బెనిఫిట్స్ తక్షణమే ఇవ్వాల్సిందిగా కోరినారు. ప్రభుత్వం అర్థం చేసుకొని తమకు న్యాయం చేయాలని వాపోయారు.